HISTORY
MODERN INDIA
T/M
UPSC CSE MAINS

VOLUME-I

NOTES OF
PALLAVI AKURATHI, IAS
AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX
PROP: M.CHENCHI REDDY
ASHOKNAGAR X ROADS, HYD-20.
9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్‌**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

MODERN INDIA

1. Grover & Grover***
2. Bipin Chandra NBT "స్వాతంత్ర్య సమరం"
3. Bipin Chandra & Others Penguin Publications
4. Sarkar***
5. Bipin Chandra
   ఆధునిక భారతదేశ చరిత్ర for Economic History
6. Datta & Sundaram for Economic History
7. తెలుగు అకాడమి వైదేహి, అల్లాడి
8. తెలుగు అకాడమి ఆధునిక భారత ఆర్థిక చరిత్ర
9. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ***
10. NCERT ***
11. IGNOU ***
12. Brilliant Material
13. Spectrum History
14. కృష్ణారెడ్డి బుక్స్
15. తెలుగు అకాడమి "రాజనీత తత్త్వవిచారము"
16. Hanumantha Rao

భారతదేశంలో బ్రిటీషువారి ఆధిపత్యానికి గల కారణాలు : (G&G) (భారత పాలకుల పై)

భారతదేశంలో బ్రిటీషువారి సామ్రాజ్య విస్తరణ కోసం జరిపిన అనేక ఆక్రమణలు దండయాత్రలు 2 శతాబ్దాలలో విస్తరించాయి. ఆంగ్లేయులు పలు దేశీయ పాలకులను, ఫ్రెంచ్ ఓటములనూ చవి చూసినప్పటికీ అంతిమంగా వారు విజయాన్ని కైవసం చేసుకున్నారు. అయితే వారి విజయాన్ని పలు కారణాలు ప్రభావితం చేసాయి.

(1) ఆంగ్లేయుల ఆయుధ ఆధిక్యత: ప్రధానంగా ఆంగ్లేయుల ఆయుధాలు, ఫ్రెంచ్ పద్ధతులు, పోరాటాలు ఉన్నతమైనవి, భారతీయులకు ఆయుధాల్లో లేకపోవడం కారణంగా చెప్పవచ్చు. 18 వ శతాబ్దం వరకు భారతదేశ సైనికులు వాడుతున్న ఆయుధాలు నైపుణ్యంగా పాతవి, లేదా తుప్పు పట్టినవి. తుపాకులు పాత ఆంగ్లేయుల ఫిరంగులు, మరాఠా పాలకులు కలిగి ఉండరు ఇవి ఎంతో విలువ

వేసినవి. నిజాం, మైసూరు పాలకులు, మరాఠా
పాలకులతో సహా పలు భారతీయరాజులు
విదేశాల ఆయుధాలను దిగుమతి చేసుకోవడం,
విదేశా అధికారులను వారి దళాలను
శిక్షణ ఇవ్వడానికి నియమించుకోవడం
చేశారు. అయితే, మరొక్క పూర్వకాలపు
భారతీయ సైన్యాధికారులు - సాధారణ
సైనికులు అనుకర్తలుగానే మిగిలిపోయారు
గాని అధికారుల - సైనికుల స్థాయి
పెట్టుకోలేకపోయారు.

(2) కంపెనీ's నిర్మాణంలో అధికారుల
సామర్థ్యం అధికారులకే క్రమశిక్షణ
పెట్టని కోట వంటిది. కంపెనీ, సైనికులకు
జీతాన్ని క్రమశిక్షణ, క్రమం తప్పకుండా జీతాలు
ఇవ్వడం ద్వారా వారి విధేయతను
సంపాదించింది. భారతీయ పాలకులు
మాత్రం అలా చెయ్యలేకపోయారు ~~పోషించారు~~
పోషించారు

తోవడానికి సరైన శిక్షణ వనరులు లేక గ్రామా

అవస్థలు పడేవారు. మరాఠా రాజ్యాలైతే

సైన్యాల చేతనే ఆదాయము (రెవెన్యూ revenue)

వసూలు చేయించిన తావులు కూడా ఉన్నాయి.

పైగా భారతీయపాలకులు తమ వ్యక్తిగత

సహాయకులను, కేవలం డబ్బు కోసం పనిచేసే వారిని

మరి వారిని సైన్యంలో నియమించేవారు. సైనిక

నియామకం శక్తి సామర్థ్యాల మీద కాక కులాల

మీద, వారసత్వం మీద ఆధారపడి జరిగేది కూడా

భారతీయ పాలకుల వైఫల్యానికి కారణమయ్యింది.

విధేయత లేని ఇట్టి సైన్యం తమ రాజుకు

విజయం కష్టమైనప్పుడు శత్రువు తో లాలూచీ

పడటానికి కూడా వెనుకాడే వారు కాదు. ఉన్నతోద్యోగ

వారి క్రమశిక్షణా రాహిత్యం వారి తమ రాజు

మీద తిరుగుబాటు చేయడానికి కూడా దారితీసేది.

(3) కంపెనీ ఉద్యోగుల యొక్క క్రమశిక్షణ:

కంపెనీ సైన్యాన్ని పర్యవేక్షించే అధికారులు ఏవో

వారసత్వ సంబంధాల ద్వారా కాకుండా తమ

శక్తి సామర్థ్యాల ద్వారా పదవిని పొందినవారు.

విస్తృత దేశాలు - కఠిన క్రమశిక్షణ గల అధికారులు చేతులలో ఉంచాలనే వైఖరి ఉండేది. ఇట్టి అధికారులు ఆధారపడతగినవారు, యుద్ధ నిపుణులు, విస్తృత అధికారాలు గలిగినవారు. దీనికి పూర్తి వ్యతిరేకంగా భారతీయ సైన్యాధికారులు కులము, వ్యక్తిగత సంబంధాలు మొ॥ వాని ద్వారా అధికారంలోకి వచ్చినవారు. వీరు తమ స్వార్థాన్ని అనుసరించి రాజద్రోహానికైనా వెనుదీయనివారు. ఉదా: ఆంగ్లో-సిక్కు యుద్ధాలలో లాల్‌సింగ్, తేజసింగ్, గులాబ్ సింగ్

(4) **ఆంగ్లేయులకున్న నాయకత్వ సంపద:** ఆంగ్లేయులకు క్లైవ్, వారన్ హేస్టింగ్స్, ఎల్ఫిన్‌స్టన్, మన్రో, వెల్లస్లీ, లార్డ్ హేస్టింగ్స్, డల్హౌసీ వంటి అద్భుత నాయకులున్నారు. వీరికి తోడుగా పెక్కు మంది ద్వితీయశ్రేణి నాయకులైన ఐర్‌కూట్, లార్డ్ లేక్, ఆర్థర్ వెల్లస్లీ మొ॥ వారుండటం వారి ఆంగ్లేయుల అదృష్టం. వారు తమ నాయకుని కోసం గాక తమ దేశం కోసం తమ దేశ కీర్తిప్రతిష్ఠల కోసం పోరాడేవారు.

భారతీయుల్లో సైతం హైదర్, టిప్పు, చిన్ కిలిచ్ ఖాన్, మాధవరావ్ సింధియా, జస్వంత్‌రావ్ హోల్కర్, నానా ఫడ్నవీస్, రంజిత్ సింగ్ మొ॥

గొప్ప నాయకులు ఉన్నప్పటికీ మనకు బ్రిటీషువారి వలె (5)
బలమైన వ్యవస్థీకృత నాయకులు లేకపోవడం లోపాలు.
బ్రిటిష్ వారు అవలంబించిన విధానం ఏమిటంటే
భారతీయ పాలకులు బ్రిటీషువారితో ఎంతో పోరాడి
ఓడిపోయిన తర్వాత ఉపాయాలు సైతం ~~[illegible]~~
కనిపెట్టలేకపోయారు. వారి సొంత సంస్థానాలు సైతం
స్వామిభక్తి కలిగిన కుటుంబాలు మార్చుకొని
మొండిగా వుండేవారు. ఆనాటి భారతీయ పాలకులు
తమ వ్యక్తిగత కారణాల, గౌరవమో, వంశ ప్రతిష్ఠ
కోసమో పోరాడేవారే తప్ప ఉన్నత ఆశయమైన
దేశం కోసం పోరాడినవారు వ్యక్తిగతం తప్ప ఒకరినైనా
కనిపించరు. పెర్సివల్ స్పియర్ అన్నట్లు
"భారత పాలకుల విజయం అంటే వ్యక్తిగత విజయం;
బ్రిటిష్ అధికారి విజయం ఇంగ్లండు (కంపెనీ) విజయం."

(5) బ్రిటిష్‌వారి ఆర్థిక వనరుల సంపన్నత / సమృద్ధి:
ఈస్టిండియా కంపెనీ ఎప్పుడూ తన వర్తక వాణిజ్యాలను
నిర్లక్ష్యం చేయలేదు. 18వ శతాబ్దంలో కంపెనీ
వార్షిక వర్తకం 10 కోట్ల డాలర్లని దాటింది. (with
favourable balance of trade figure of
$ 7.5 crore per annum]

క్రీ.శ. 20. శం. ఆదివాసులు దాటి వీరమహోద్యమాలు

ఓవిడంద్లు చెప్పుటానికి, భారతదేశంలో వారి

హైనికి ఆక్రమణలు పెచ్చుమీరుతున్నాయి సరిహద్దుల

తర్వాత కాలంలో వారు రాజకీయాధికారాన్ని

మళ్ళీ ఆదివాసులు సంపాదించుకున్నారు వారసత్వం

(భారత్ లో చోట్ల ప్రపంచంలో) తర్వాత

ప్రపంచంలో వారి ప్రాబల్యం కూడా వారికి

విశేష ఆదివాసుల కొంపెద్ది. ~~ఈ~~ విస్తృతమైన

కాలనీయు వనరులు ధన, వస్త్ర, పైర్ల రూపంలో

బ్రిటిషువారి భారతదేశంలో ఎప్పుడూ సమర్థమైన

అప్పుడు ~~ఉద్యమాలు~~ వా ఉండేవి. అవి

వారి సమస్య ప్రాతినిధ్యం కోసం పోరాడారు:

(6) ఆదివాసుల అద్భుత శక్తి సామర్థ్యాలు: ఆదివాసీలు

మిన్నగా ఆదివాసీ వ్యవసాయానికి దోహదం చేసినది

వారు సాధించిన భౌతిక నాగరికత. సమర్థమైన

ఆదివాసులు ప్రపంచ భౌతిక నాగరికత కు

పునాదులు వేసిన మార్గదర్శకులు. దేశ

కీర్తి ప్రతిష్టలు కూడా పెంపొందించారు

సమీక్షా కలిగిన వారు ఇంకా మధ్యయుగాల
నాటి విశ్వాసాలలో కొట్టుమిట్టాడుతూ ఆధునిక
జాతీయతా భావాలకి ఆమడ దూరంలో ఉన్న
భారతీయులలోని తలపడి ఆహారం సంపాదించడంలో
ఆసక్తి లేదు. భౌతిక నాగరికతవైపు పరుగు
పెడుతున్న ప్రపంచంలో భారతదేశం పరాపా ?
చాలా వెనకపడి చివరకు తన రాజకీయ
స్వాతంత్ర్యాన్ని కోల్పోవాల్సి వచ్చింది.

(Material Civilization) భౌతిక నాగరికత

(*) భారతదేశం లాంటి సామాన్య ప్రజలకి స్వజాతి విలువలు
విదేశీ పాలకుల్ని భావన బలం గా లేకపోవడం...

* మధ్యయుగాల్లో భారత్ పై దండెత్తిన విదేశీ ముస్లిం పాలకుల
వంటి వారిగానే ఆంగ్లేయుల్ని తలచడం... ఆంగ్లేయుల వలసవాద
ప్రణాళికల్ని భారతీయులు అంచనా వేయలేకపోవడం...

* అసలు భారతదేశమన్న భావనే లేకపోవడం, ప్రతి రాజు
తన స్వీయ ప్రయోజనాల కోసం విదేశీ శత్రువు ని
గుర్తించలేక తన స్వదేశీ శత్రువుని అంతమొందించేందుకు
విదేశీ ఆంగ్లేయులతో చేతులు కలపడం... ఫలితం గా
ఒకరి తర్వాత ఒకరు గా అందరూ ఆంగ్లేయులకి దాసోహమనాల్సి
రావడం జరిగింది.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

G&G కర్ణాటక యుద్ధాలలో ఫ్రెంచి వారి వైఫల్యానికి గల కారణాలు : add this to the guide

(1) ఫ్రాన్సు ఐరోపా యుద్ధాలలో మునిగియుండుట :

ఫ్రాన్సు ఒకేసారి అటు ఐరోపాలో తన సామ్రాజ్య విస్తరణను, ఇటు వలస సామ్రాజ్య విస్తరణను పూనుకొన్నది. దీనివలన ఫ్రాన్సు వనరులు విభజింపబడి ~~రెండు~~ రెండు శత్రువులను ఎదుర్కోవడం లో సమర్థవంతంగా కాలేకపోయింది. ఫ్రాన్సు ఐరోపాలో కొద్దిపాటి భూమి కొరకు పోరాడుతుండగా ~~ఉత్తర అమెరికా~~, భారతదేశాన్ని వంటి విశాల భూభాగాలకు ఇవ్వలేదు. ~~అయితే~~ ఇంగ్లండు మాత్రం ఐరోపాలో అంగుళం భూమి కూడా ~~ఆశించక~~ కేవలం వలసల విస్తరణ మీద దృష్టిని కేంద్రీకరించి విజయం సాధించింది.

(2) "బుస్సీ గానీ డూప్లే గానీ ఒంటరిగా గాని కలిసి గాని సముద్రాధిపత్యం, గానీ లేదా వనరుల మీద ఆధిపత్యం కలిగిన ఆంగ్లేయులను ఓడించే అవకాశం లేదు. ఫ్రెంచి వైఫల్యాన్ని వివరించటానికి డూప్లే లాంటి వ్యక్తుల్ని తప్పు పట్టటం నిరర్ధకం.

వేసుడైన అలెగ్జాండర్ గాని, నెపోలియన్ గాని పాండిచ్చేరి నుండి మొదలిడి బెంగాల్ ని చేజిక్కించుకొని సముద్రాధిపత్యం సంపాదించిన ఇంగ్లీషువారిలో తలపడి విజయం సాధించలేరు."

— వి. ఎ. స్మిత్

③ డూప్లే బాధ్యత: డూప్లే ఫ్రెంచి కంపెనీ యొక్క వర్తక, ఆర్థిక సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపాడు. పైగా ఒక నాయకునికి ఉండవలసిన భవిష్యద్దర్శనం (imagination) దూరదృష్టి అతనికి లేవు. కృష్ణానది కి దక్షిణాన గల మొగల్ భూభాగాలన్నిటికి తనను సుబేదారు గా వర్ణించటం ఇంగ్లీషువారిలో విద్వేషాగ్నులు రగుల్కొల్పుతుందని గ్రహించలేకపోయాడు. పైగా డూప్లే మితిమీరిన ఆత్మవిశ్వాసం కలిగి భారత్ లోని ఫ్రెంచి వైఫల్యాలను తన మాతృదేశం లోని అధికారులకి తెలియపర్చలేదు. సమయానికి డూప్లే కి ఫ్రెంచి దేశం నిధులు అందించలేదు అందుకే అతడే బాధ్యుడు, అని గ్రోవర్ మరియు గ్రోవర్ ల అభిప్రాయము.

(4) ఫ్రెంచి ప్రభుత్వ బాధ్యత: [illegible] నాటి ఫ్రెంచి ప్రభుత్వం

ప్రతిష్ట పట్టిపోయిన కోసం ఫ్రెంచి అధికార్లు ఇండియాలో చేసిన సేవలకి గుర్తింపు ఉండేది కాదు. ఇది ప్రోత్సాహం మాత్రం చేసేవాడు. లాంటి ఉదారవాదులు బడగా డూప్లే అవమానానికి గురి కాబడ్డాడు. డూప్లే చివరకు నిరుపేదగా మరణించాడు. అయితే ఆంగ్లేయులు మాత్రం తమ అధికారులకు లాభాలు ఉన్నప్పటికీ వారిని పొగడటం, ప్రోత్సహించటం చేసింది. ఉదాహరణకు క్లైవ్ మీద విమర్శలు తలెత్తినా చివరకు క్లైవ్ ("భారత దేశంలో ఆంగ్ల సామ్రాజ్య స్థాపకుడు"గా) కీర్తిస్తూ తీర్మానం చేశారు. ఆ తర్వాత హేస్టింగ్స్ ను (impeach) చేసినా క్లైవ్ గౌరవంగా పదవి నుండి తొలగించడం, ఆ తర్వాత తన దేశము నుండి ప్రాణాలు [illegible] గమనించదగినవి.

"డూప్లే భారత్ లో సామ్రాజ్య విస్తరణ మార్గాన్ని మద్రాసు లో వెలికి ఘోరతప్పిదం చేశాడు. క్లైవ్ దాన్ని బెంగాల్ లో వెతికాడు, విజయం సాధించాడు"

— మారియట్ [Marriott]

(5) ఇంగ్లండులోనూ ఫ్రాన్సులోనూ ఉన్న ప్రభుత్వ విధానాలలోని వైరుధ్యాలు: ఫ్రాన్సు లో నిరంకుశ ప్రభుత్వము గలదు. అది చక్రవర్తి వ్యక్తిత్వము మీద ఆధారపడినట్టిది. 14 వ లూయీ చేసిన విపరీతమైన యుద్ధాల

వలన బ్రిటన్ ఆర్థిక వనరులు అడుగంటినవి. అలాగే మరాఠాల తర్వాత ప్రత్యేకంగా ప్రమాదకరమైనది. 15వ లూయి ఉత్పాదకశక్తులను, విలాసాలను పెంచి సంపదని తగలబెట్టాడు. ఫ్రాన్స్ ఇంగ్లండు మాత్రం వివేకవంతమైన పాలకులతో రాజ్యాంగ నిర్మాణం వైపు అడుగులేస్తూ ఒక విధమైన రాజకీయ స్వాతంత్ర్య వ్యవస్థని వృద్ధి చేస్తున్నది. ఇంగ్లండు వ్యవస్థ ఆర్థిక సామర్థ్యంతో దినదిన ప్రవర్ధమానమౌతున్నది.

(2) ఫ్రెంచి - ఇంగ్లండు కంపెనీ నిర్మాణాలలో భేదం :

ఫ్రెంచి కంపెనీ ప్రభుత్వ శాఖ (dept of state) గా ఉండేది. (ఫ్రాన్సు) చక్రవర్తి దాని డైరెక్టర్లుగా షేర్ హోల్డర్ల నుండి కొందరిని నియమించేవాడు. వారు ప్రభుత్వం నియమించిన పెద్దలు మెజారిటీ నిర్ణయాలతో పనులు చేసేవారు. అయితే ప్రభుత్వమే ఈ డైరెక్టర్లకు డివిడెండ్లను గ్యారంటీగా ఇవ్వడం చేత వారు కంపెనీ అభివృద్ధి పట్ల (అంతగా శ్రద్ధ) ఆసక్తి కనబర్చలేదు. పైగా కంపెనీ కేవలం పొగాకు, లాటరీల్లో జూదం లాంటి గుత్తాధిపత్యం మీదనే ఎక్కువగా ఆధారపడి ఉండేది. దాంతో కంపెనీ ఆర్థిక పరిస్థితి రాను రాను దిగజారిపోయింది.

ఇంగ్లీషు కంపెనీ మాత్రం స్వతంత్రమైన వర్తక కార్పొరేషనుగా ఉండేది. ఇంగ్లండు ప్రభుత్వ జోక్యం చాలా తక్కువగా ఉండేది. ప్రభుత్వం లో ఎవరున్నా [illegible] అందరూ కంపెనీ అభివృద్ధి కోసం ఆసక్తి చూపేవారు.

ఫ్రెంచి కంపెనీతో పోలిస్తే ఆంగ్లేయుల ఈ.ఇం.కం.
ఆర్థికంగా మంచి స్థితిలో ఉంది. దాని వర్తకం కూడా
ఫ్రెంచి కంపెనీ కంటే చాలా విస్తారంగా ఉండేది.
అది అవలంబించిన వ్యాపార పద్ధతులు కూడా
ఫ్రెం.కం. కంటే ఉన్నతమైనవి. ఆంగ్లేయుల కంపెనీకి
ముందు వ్యాపారం/వర్తకం ఆ తర్వాతే
రాజకీయాలు. వారి ఈ విధానం ద్వారా మొఘల్
ఆర్థిక సామ్రాజ్యం పెంపొందించుకొని తమ మాతృదేశ
ప్రభుత్వానికి 'కామధేనువు' లా నిలువగలిగారు.
కానీ ఫ్రెంచి వారు ఆ ప్రత్యేక వ్యాపారాన్ని నిర్లక్ష్యం
చేయడమే గాక మరో ప్రక్క రాజకీయాల్లో తలదూర్చి
యుద్ధవిజయాల ద్వారా వ్యాపారసమస్యలని తీర్చాలని
ప్రయత్నించడంతో వారి ఓటమికి వారే బాటలు
వేసుకున్నట్లయింది.

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ప్లాసీ యుద్ధ ఫలితాలు G&G

"ధనికమైన బెంగాల్ వద్ద ప్రాంతాలు, మీర్ జాఫర్ బెంగాల్ నవాబు ను ఆంగ్లేయులకు అమ్మిన వాణిజ్యమే వ్యవహారమే ప్లాసీయుద్ధము"

— కె. ఎం. పణిక్కర్.

① ప్లాసీయుద్ధ ఫలితంగా బెంగాల్ లో బ్రిటిష్ వారి అధికారం నెలకొల్పబడింది. బెంగాల్ నవాబు మీర్ జాఫర్ తన పదవి కోసం, విదేశీ దాడుల నుండి రక్షణ కోసం ఆంగ్లేయుల మీద ఆధారపడ్డాడు. క్రమక్రమంగా వాస్తవ అధికారం ఆంగ్లేయులపరం [illegible].

② సిరిసంపదలలో తులతూగిన బెంగాల్ పై అధికారం వలన దాని వనరుల మీద అధికారం సంపాదించుకు ఆంగ్లేయులకు బెంగాల్ కామధేనువు లా లభించింది. బెంగాల్ సంపదలతో వారు అక్కడ భారతదేశ ఆక్రమణలకు కావలసిన ధనాన్ని సమకూర్చుకున్నారు.

③ ప్లాసీయుద్ధ ఫలితంగా భారతదేశంలో ఆంగ్ల సామ్రాజ్యంలో గొప్ప మార్పు వచ్చింది. క్రమక్రమంగా కంపెనీ కేవలం వర్తక సంస్థగానే మిగిలిపోకుండా

ఒక సైనిక కంపెనీగా ఎదిగింది. కంపెనీ భూములు సంపదనీ సంపాదించింది. వాటిని ఆయుధాల ద్వారా మాత్రమే కాపాడుకోగలదు. అప్పటి రాజకీయ వాతావరణం దృష్ట్యా ఆయుధ అధికారం అంటే రాజకీయ అధికారం గానే చూసేవారు. అందువలన కంపెనీ ఒక వర్తక, సైనిక, రాజకీయ వ్యవస్థగా పరిణమించాల్సి వచ్చింది/ ఎదిగింది.

(4) ప్లాసీయుద్ధం తర్వాత బెంగాల్ లో వర్తక వాణిజ్యాలపై ఆంగ్లేయులు గుత్తాధిపత్యాన్ని సాధించారు. క్రమంగా వారు లాభదాయకమైన స్థితిని మరింతగా లాభం పొందాలనే ఆశపడ్డారు. వర్తక వాణిజ్యాలలోని వాణిజ్యాధిపత్యం గుత్తసామ్రాజ్య బ్రిటీషు వారికి రాజకీయాధికారం లో గుత్తాధికారాన్ని పొందేందుకు పురికొల్పింది.

(5) "ఒక పెద్ద మొత్తంలో స్వేచ్ఛగా లాభాన్ని ఆర్జించడంలో ప్లాసీయుద్ధము ఆంగ్లేయులు రచించాలని బాట వేసినది"

— పెర్సీ స్పియర్

ప్లాసీయుద్ధము భారతదేశంలో బ్రిటీషు వారి అధికారాన్ని, సామ్రాజ్యవాద సంబంధాన్ని స్థాపనా

మలచింది.

(6) భారతదేశంలోని బెంగాలు నవాబు ఓటమి, ఆ తరువాత మొదలు నాటబెట్టిన ఆంగ్లేయుల కంపెనీ తన గౌరవ ప్రతిష్ఠలను, బలాన్ని పెంచుకున్నది. భారతదేశంలో కంపెనీ ప్రాబల్యం బలపడటానికి ప్లాసీయుద్ధం దోహదం చేసింది.

(7) బెంగాల్‌లోని దారుణ రాజకీయ అవినీతిని ప్లాసీయుద్ధం బట్టబయలు చేసింది.

(8) బెంగాల్‌లోని హిందువులు తమ ముస్లిం పాలకుల పాలనలో విసిగివేసారి పోయి ఉన్నారు. ముస్లిం పాలనను అంతం చేసేందుకు వారు ఎట్టివారినైనా చేయటానికైనా/[illegible] సిద్ధంగా ఉన్నారని ప్లాసీయుద్ధం ద్వారా వెల్లడైనది

(9) వి.డి. సావర్కర్ గారు అభిప్రాయపడ్డారు. మీర్జాఫర్ ముస్లిం గదా!

ఏదేమయినా ప్లాసీయుద్ధం ద్వారానే భారత్‌లో ఆంగ్లేయుల పాలన స్థిరపడిపోయిందని, బలంగా నాటుకుపోయిందని చెప్పలేము. వారా స్థితిని చేరుకొనడానికి మరో 50 సం॥ పాటు పోరాడాల్సి వచ్చింది.

బక్సారు యుద్ధ ఫలితాలు : G&G

" బక్సారు యుద్ధం మీదనే భారత భవితవ్యం ఆధారపడి ఉంది" — బ్రూమ్ చరిత్రకారుడు.

సర జేమ్స్ స్టీఫెన్ ప్రకారం బక్సారు యుద్ధం ప్లాసీ కంటే మిక్కిలి ప్రాధాన్యం కలిగినట్టిది. ప్లాసీ కంటే భారత్ లో బ్రిటిషు వారి అధికారానికి పునాదులు బక్సారు యుద్ధంలోనే పడినవి. ఈ యుద్ధంలో బెంగాలు నవాబుతోపాటు (1) భారత చక్రవర్తి అంతటి ప్రధానులు ఓడింపబడ్డారు. ప్లాసీ బ్రిటిషు వారికి బెంగాల్ సింహాసనం పై తమ తోలుబొమ్మను నిలిపేందుకు ఉపయోగపడగా బక్సారు అంతకంటే మేలు చేసింది. అది వారికి వాయువ్య సరిహద్దు (2) సుబా పై తమ అధికారాన్ని నిలిపేందుకు అంతేగాక అవకాశాన్ని కల్పించింది.

రాంసే మ్యూర్ ప్రకారం " బక్సారు యుద్ధం అంతిమంగా (3) బెంగాల్ లో బ్రిటిషువారి అధికారం దృఢంగా స్థిరపడేలా చేసింది."

(1) ప్లాసీ యుద్ధ ఫలితాన్ని బక్సారుయుద్ధం నిర్ధారించింది. ఈ యుద్ధం తర్వాత ఉత్తర భారతంలో ఆంగ్లేయుల అధికారానికి ఎదురులేకుండా పోయింది. బెంగాలు కొత్త నవాబు ఆంగ్లేయుల చేతిలో తోలుబొమ్మయ్యాడు.

అయోధ్య నవాబు వారికి లోబడి ఉండే సామంతుడు. ఇక మొగలు చక్రవర్తి వారి నుండి పింఛను పుచ్చుకొనే స్థితికి దిగజారాడు.

(2) అలహాబాదు సంధి ఫలితంగా హిందూస్తానమంతా ఆంగ్లేయుల పాదాక్రాంతమయ్యింది, ఇది ఢిల్లీ ద్వారాలు తెరిచి/బెంగాలు మార్గం సుగమం చేసింది.

(3) బక్సారు యుద్ధం తర్వాత ఇంకెన్నడూ బెంగాలు, అయోధ్య నవాబులు ఆంగ్ల సార్వభౌమత్వాన్ని ఎదిరించ యత్నించలేదు.

(4) ప్లాసీ యుద్ధం ఆంగ్లేయుల్ని బెంగాలు రాజకీయాల్లో బలవంతుల్ని చేయగా బక్సారు యుద్ధం లో ఉత్తర భారతదేశానికి బలవంతుల్ని చేసింది. అంతేకాదు వారిని యావద్భారత సార్వభౌమత్వానికై పోటీపడే శక్తిగా తీర్చిదిద్దింది.

ప్లాసీ యుద్ధం ద్వారా బెంగాలు లో ఆంగ్ల అధికారానికి పునాదులు పడగా బక్సారు యుద్ధం ద్వారా ఆ అధికారం విస్తృతంగా వేళ్ళూనినది.

⑤ మెస్నర్ కేవలం ఆక్సిజనుల లేని విజయం ㉑
ద్వారా బహుశ వారి సైన్స్ ఆధిక్యతని
తిరుగులేని రీతిగా నిరూపించింది.

మరాఠాల పతనానికి గల కారణాలు G & G + VDM

వెలుగులు సామ్రాజ్య శిథిలాల మీద అవతరించిన పలు ముస్లిం పాలకుల పై తమ ఆధిక్యతను (ప్రదర్శించిన మరాఠాలు ఆంగ్లేయుల ముందు మాత్రం భౌతిక వనరులు, సైనిక వ్యవస్థ దౌత్యనీతి, నాయకత్వాలలో సమఉజ్జీలు కాలేక పోయారు. స్ఫూర్తి నిండిన మధ్యయుగపు యుద్ధ సాంకేతిక సామర్థ్యంతో, ఉత్సాహంతో, పునరుజ్జీవిత జాతీయతా శక్తితో నవీన ఆయుధ సంపత్తితో, మెరుగయిన రాజకీయ తంత్రంతో దూసుకువస్తున్న ఆంగ్లశక్తి ముందు తలవంచడం ఆశ్చర్యం అనిపించదు. మరాఠాల ఈ ఓటమికి పలు కారణాలు గలవు.

(1) అసమర్థ నాయకత్వం : మరాఠా పాలన నిరంకుశపాలన కావున అది రాజు వ్యక్తిత్వం మీద ఆధారపడినట్టిది. స్థిర రాజ్యాంగం ఏదీ లేని కారణంగా అసమర్థులు, స్వార్థపరులైన వారు రాజులైనప్పుడు రాజ్యం తీవ్ర పీడనకు గురయ్యేది. రెండవ బాజీరావు, దౌలత్ రావ్ సింధియాలు కూడా మ తమ అధీనంలో ఉంచుకున్నప్పుడు వారి తప్పుడు చర్యల వలన రాజ్య పతనానికి కారణమయ్యారు. బాజీరావు II సైన్యసహకార పద్ధతిలో చేరి మరాఠాల సార్వభౌమత్వాన్ని తన స్వార్థానికి బలి చేశాడు.

సర్దేశాయి ఉద్దేశం ప్రకారం, అటాల, అనూప్/ అనుషాని కొత్తనాయకులు మరాఠాలు మరాఠా రాజ్యానికి గొడ్డలిపెట్టు. శివాజీ వ్యక్తిత్వం మొగలు చక్రవర్తిని మహారాష్ట్రకు మళ్లించింది. మొదటి బాజీరావు అకాల మృత్యువు (1740) లో నిజాం దక్షిణలో అధికారాన్ని శాశ్వతంగా స్థాపించాడు. పీష్వా మాధవరావు మృత్యువుతో అంతర్గత కలహాలు మొదలయ్యాయి. ఎల్ఫిన్‌స్టోన్ అన్నట్లు మరాఠాల విజయాలు "అవి సిద్ధంగా ఉన్నాయి. వాళ్ళకు లేనిది ఒక్క నాయకుడే. దక్షిణాన రెండవ బాజీరావు ఉత్తరాన దౌలతరావు సింధియాలు ఇద్దరూ వారి దేశానికి మోసగాళ్ళయ్యారు, అందుకే వారు ఓడిపోయారు."

② మరాఠా రాజ్యంలోని వ్యవస్థాగత లోపాలు:

జదునాథ్ సర్కార్ అభిప్రాయపడినట్లు మరాఠాల రాజ్యవ్యవస్థలోనే అంతర్గతంగా లోపాలున్నాయి. వారెన్నడూ తమ ప్రజల అభివృద్ధికి గాని, విద్యాభివృద్ధి, ప్రజలను ఏకం చేయడం కోసం వ్యవస్థీకృతంగా ఆలోచించినది లేదు. సర్కారు ప్రకారం మరాఠాల ప్రజల మధ్య ఉన్నది అంగాంగ సంబంధం గాక అసహజమైన, అనుకోకుండా ఏర్పడ్డ అదృష్ట బంధం మాత్రమే. ఇట్టి అనైక్య ప్రజాసమూహం ఏ రాజ్యానికి శక్తినివ్వలేదు.

(3) స్థిరమైన ఆర్థిక విధానం లోపించుట: మొగలులతో యుద్ధాల వల్ల మరాఠా ప్రాంతాల్లోని రైతులు సైతం సైనిక వృత్తి చేపట్టారు. అయితే మొగలులతో యుద్ధనంతరం వీరు తిరిగి వ్యవసాయ భూముల్ని చేరలేదు. ఆదాయం కోసం తమ ప్రాంతాల్లోని మొగలుల్ని కొల్లగొట్టుటయే వారి వృత్తిగా మారిపోయింది. మరాఠా రాజ్యవిస్తీర్ణం చిన్నదిగా ఉన్నంతకాలం వారు నూతనంగా ఆక్రమించిన ప్రాంతాల్ని కొల్లగొట్టి, చౌత్-సర్దేశ్‌ముఖి తదితర పన్నుల ద్వారా ఆదాయాన్ని సంపాదించేవారు. అయితే మరాఠా సామ్రాజ్య విస్తీర్ణం దాని ఉచ్ఛస్థితిని చేరుకున్నపుడు అట్టి ఆదాయమార్గాలు తరిగిపోయాయి. అట్టి స్థితి ఆర్థిక పరిస్థితిలో చివరి మరాఠా పాలకుల అంతర్గత కలహాలతో మరాఠాల ఆర్థికస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయ్యింది. ఆ పరిణామాలు, విదేశీ వర్తకం తోడు మరాఠాయువకుల యుద్ధమే జీవనవృత్తిగా మారి మరాఠా ఆర్థికస్థితిని అధోగతి పాలు చేసింది.

(4) మరాఠా రాజకీయ వ్యవస్థలోని లోపాలు:

ఛత్రపతి కేంద్రంగాని పేష్వాల కేంద్రంగాని మరాఠా రాజ్యం ఒక 'అద్భుత సమాఖ్య'. అందుకే ఏ విధంగా పేష్వా ఛత్రపతి అధికారాన్ని సొంతం చేసుకున్నాడో అదేవిధంగా అవకాశం ఉంటే సామంత

రాజులు, యుద్ధ వీరులు (subordinate war lords)
వివిధ అధికారాల్ని తమ సొంతం చేసుకున్నారు. మూడవ
పానిపట్టు యుద్ధానంతరం కూడా బలహీనపడటంతో మరింత
కూటమిలోని భూభాగాలు విడిపోయాయి. మాలెట్ (Malet)
పండితుడు వ్రాసినట్లు "మరాఠా వ్యవస్థలో అంతర్గతకలహ
బీజాలు బలంగా, లోతుగా నాటుకున్నాయి. మరాఠా వ్యవస్థలోని
పలు భాగాలు ఎప్పటికీ దగ్గరకు చేర్చలేనంతగా వ్యాపించి
మధ్య రగులుతూ తమ పాలక రాష్ట్రాల వారికి భద్రతా
భావాన్ని కలిగించాయి"

(5) మరాఠాల సైనిక వ్యవస్థలోని లోపాలు: ఆంగ్లేయులతో
పోల్చినప్పుడు మరాఠాల సైన్యం (1) వ్యవస్థీకరణలో, (2) ఆయుధసంపత్తి
లో, (3) ప్రమాణాలలో, (4) సమర్థ నాయకత్వం లో ఎంతో వెనుకబడి
ఉంది. ఆల్ఫ్రెడ్ లియాల్ తన "రైజ్ అండ్ ఎక్స్పాన్షన్
ఆఫ్ బ్రిటిష్ పవర్ ఇన్ ఇండియా" గ్రంథంలో మరాఠాలు తమ
గెరిల్లా యుద్ధ విధానాన్ని వదిలి వేయటం గొప్ప తప్పిదమని
పేర్కొన్నాడు. అయితే గెరిల్లా విధానాన్ని వదలడం లో గాక
ఆధునిక యుద్ధ పద్ధతుల్ని సంపూర్ణంగా నేర్చుకోకపోవడం,
ఆయుధాలను పెట్టుకోవడం మరాఠాల తప్పిదమని గ్రోవర్ మరియు
గ్రోవర్లు అభిప్రాయపడ్డారు. సింధియా అధికారాన్ని
నిర్లక్ష్యం చేయటం మరో పొరపాటు. మరాఠాలు ఫిరంగీదళం
యొక్క ఆధునిక విధానాలని గుర్తించడంలో కూడా
విఫలమయ్యారు.

⑥ ఉన్నత వర్గాల వైషమ్యం : ఆంగ్లేయులు ఎప్పుడైతే స్వతంత్ర చర్యలు ప్రారంభించ బోయారో ముందు పీష్వా పట్టిలి తమ వైపు త్రిప్పుకొని సింధియాని భోంస్లేని చేసి దౌత్యవిధానాన్ని అవలంబించారు. మరాఠాల్లోని ఐక్యత లోపించటానికి అది మరింత సహాయం చేసింది. మరాఠాలకి దౌత్యకళ అబ్బలేదు.

⑦ ఉన్నతమైన ఆంగ్లేయుల గూఢచారుల వ్యవస్థ : [illegible]

గతించినట్లు ఆంగ్లేయులలో చాలామంది మరాఠీభాష తెలిసినవారు. వారు మరాఠాల పూర్తి వివరాలు సంపాదించి కంపెనీని అప్రమత్తం చేసేవారు. కంపెనీ తన శత్రువుల సామర్థ్యాలు, లోపాలు పూర్తిగా తెలిసి ఉండేది. అయితే మరాఠాలు మాత్రం అట్టి గూఢచారివ్యవస్థ లేక పూర్తి అజ్ఞానంలో ఉండేవారు. కంపెనీ గురించిన వివరాలేవీ వారికి తెలియవు.

⑧ ఆంగ్లేయుల అభ్యుదయ దృక్పథం : ఇంగ్లాండ్ వారు చర్చి - రాజ్యాధికారం వంటి సంకెళ్ళ నుంచి బయటపడ్డారు. వారు తమ శక్తిని శాస్త్ర - సాంకేతిక పరిశోధనను, వెచ్చిస్తున్నారు. సుదూర సముద్ర ప్రయాణాలకూ, వలసల సంపాదనకూ. కాని భారతీయులు మాత్రం ఇంకా మూఢ విశ్వాసాల [illegible] కొట్టుమిట్టాడుతున్నారు. ఉన్నత కులాల వారు మతాచారాల నిర్వహణల్లో, హీనకులాల వారు భక్తి ఉద్యమ ప్రవాహంలో తేలుతున్నారు. జదునాథ్ సర్కార్ అన్నట్లు "సనాతనత్వం [illegible] వృద్ధి, బ్రాహ్మణ - మరాఠా విభేదాలు మరాఠా రాజ్యాన్ని ద్రోహింపచేసాయి."

(9) రాజ్వాడే ఉద్దేశం ప్రకారం మరాఠాలలో శాస్త్రీయ విద్యా వికాసం లేకపోవడం వారి వైఫల్యాలకు ముఖ్యకారణం. ఆధునిక ఆయుధాల పట్ల సరైన అవగాహన లేకపోవడం మరాఠా సైన్యాన్ని నిర్వీర్యం చేసింది.

(10) రాజ్వాడే అన్నట్లు "ఆంగ్లేయులు ప్రపంచంలోనే రాజకీయ కంటకులు". వారు ప్రదర్శించిన రాజనీతి, తెలివితేటలు మరాఠాలనే మాత్రమే కాదు కబళించవు. మరాఠా నాయకులు పూర్వపు సంస్కరణలు చేసి తమ సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు బదులు పురాతన సంప్రదాయాల పునరుద్ధరణ యత్నాలతో వైఫల్యాన్ని తెచ్చిపెట్టుకున్నారు.

(11) సర్దేశాయి పండితుని ప్రకారం మరాఠాలలో 'జాతీయ భావన' లోపించడం కూడా వారి ఓటమికి కారణమయ్యింది.

also see తె. అ. Page: 63

Gist

1. అసమర్థ నాయకత్వం — ఎల్ఫిన్ స్టోన్
2. గొప్ప నాయకుల అకాల మరణాలు — సర్దేశాయి
3. మరాఠా రాష్ట్ర వ్యవస్థాపకుల లోపాలు — జదునాథ్ సర్కార్
4. సూక్ష్మంగా కలుపబడిన భూముల్ని కొల్లగొట్టుటవల్ల -- ప్రధాన ఆర్థిక వనరు గా పన్నులు గా చౌతారం
5. అదృష్ట సమీక్ష -- అంతర్గత కలహాలు - మాంటెట్
6. సైనిక వ్యవస్థ లోపాలు
   గెరిల్లా వదిలేశారు — ఆల్ఫ్రెడ్ లయాల్
   ఆధునికం నేర్చుకోలేదు — గ్రా & డ

ఫిరంగి, అశ్వికదళం నిర్లక్ష్యం

7. ఆర్థిక ఉన్నత దెబ్బ
8. సామ్రాజ్యం లో ఆర్థిక ↑ సర్దేశాయి
9. సనాతనత్వం & బ్రాహ్మణ vs. మరాఠా జదునాథ్
10. కుశలమైన విదేశాంగ విధానం లేదు రానడే
11. రాజనీతి, తెలివి లేదు "
12. జాతీయ భావన లోపించటం ఖరే

గాంధీజీ – జన సమీకరణ విధానాలు:

Intro → స్వాతంత్ర్యోద్యమంలో అట్టడుగు వర్గాలను చేర్చిన జాతీయత.

(1) సత్యాగ్రహం → దక్షిణాఫ్రికా విజయాలు
చంపారన్, అహ్మదాబాద్, ఖేడా విజయాలు
మితవాద, అతి, ఉగ్రవాదుల వైఫల్యాలు
అహింసా సిద్ధాంత పరంగా→
భారతీయులు కాలానుగుణంగా గాన సహజంగానే అహింస పట్ల ఆకర్షితులయ్యారు.

తె.అ + The appeal of Gandhi + కృ.కె.

అంతర్గత సాంఘిక వర్గాల ఘర్షణ & మధ్యవర్తిత్వం చూపే ఏకైక సాధనం

(2) అహింస – స్త్రీ శక్తి 'పురుషులతో పాటు స్త్రీలు కూడా చేయగలిగే పని ఏదైనా ఉంది అని చెప్పారు' – శ్రీధరన్

(3) ఆ సమూహాలను ఉత్తేజపరచటం

(4) ఆర్థిక భావాలు — ఖాదీ, రాట్నం — విశ్వజనీనత, స్వదేశీ } ఆయన కార్యక్రమాలన్నింటి సాధారణ లక్షణం అవి ఆధ్యాత్మిక ప్రజాదరణకం వరకూ గుర్తింపబడడానికి అనువుగా ఉండటమే..

(5) గ్రామ పునర్నిర్మాణం — భారతదేశం గ్రామాల్లో ఉందని

(6) మతం ~~[illegible]~~ స్వదేశీ

(7) వాణిజ్య వర్గాలు - సంపన్న వర్గాల వారూ ఆకర్షితులవడం b'se of Non-violence

(8) సహాయ నిరాకరణ

(9) శాసనోల్లంఘన → 'ఉప్పు'

(10) హిందూ-ముస్లిం ఐక్యత

(11) గాంధీజీ వ్యక్తిత్వం

(12) హిందీ

→ సమ్మోహన శక్తి
→ Spectacular marches
→ పాశ్చాత్యీకరణ & ఆధునికతలపై వ్యతిరేకత
→ మిషనరీ తత్వం ... గాంధీ దేవుడిగా

Conclusion → స్వాతంత్ర్యోద్యమాన్ని నిజమైన జాతీయోద్యమంగా మలచడంలో కృతకృత్యుడయ్యాడు.

[illegible]

Conclusion → [illegible]

[illegible] Non-violence [illegible]

జాతీయతాభావం జనించుటకు కారణాలు :

Intro → అర్థం...
ఆధునిక జాతిరాజ్యం గా..

(1) 1857 తిరుగుబాటు వారసత్వం

(2) ఆంగ్ల భాష - విద్య
- కులమత భేదాలు సడలించడం
- ఐక్యమత్యంగా

(3) పాశ్చాత్య విద్య
- లౌకికత
- హేతువాదం

(4) గత చరిత్ర వైభవం

(5) సాంఘిక - మత సంస్కరణోద్యమం

(6) ఆధునిక రవాణా
- కలిసి ప్రయాణం - కుల-మత భేదాలు పోవడానికి
- సంబంధాలు -- వివిధ ప్రాంతాల వారి మధ్య

(7) జాతి దురహంకారము

(8) ఆర్థిక పీడన

(9) వార్తా పత్రికలు

(10) సాహిత్య రచనలు

(11) లిట్టన్ చర్యలు

(12) ఇల్బర్ట్ బిల్లు

(13) రాజకీయ ఐక్యత
- Police పోలీసు
- రెవెన్యూ
- న్యాయ విభాగం
- సివిల్ సర్వీసు

(14) మధ్య తరగతి

(15) భారత మేధావుల విశ్లేషణ (Drain theory)

(16) రాజకీయ సంస్థల కృషి

Conclusion → భా. కాంగ్రెస్ స్థాపన --- భారతీయులలో జాతీయత
ఆంగ్లపాలన కు పాడిన చరమగీతానికి పల్లవి.

క్విట్ ఇండియా ఉద్యమ కారణాలు : (తె. అ.)

35

1) క్వి.ఇం.ఉ. ముఖ్య కారణం రెండో ప్రపంచ సంగ్రామం అని చెప్పవచ్చు. భారతీయులను సంప్రదించకుండా భారత్ యుద్ధంలో పాల్గొంటుందని ప్రకటించడం భారతీయులకి నచ్చలేదు. ముఖ్యంగా మిగిలిన అన్ని వలస దేశాలలో వారి ప్రభుత్వాలు / ప్రతినిధుల్ని సంప్రదించి భారత్ లో మాత్రం ఇలా ప్రవర్తించడం మనవారికి అవమానకరమని పించింది.

2) యుద్ధకాలంలో అవసరమయితే భారత్ లో రాష్ట్రాలకిచ్చిన అధికారాలను కూడా వైస్రాయి రద్దు చేసి తానే దేశానికంతా పరిపాలకుడిగా ఉండవచ్చని 1935 చట్టాన్ని సవరించడం మనవారికి బ్రిటను మీద కోపం వచ్చేట్లయ్యింది.

3) మా రెండు పక్షాన ఏ ప్రజాస్వామ్యం కోసం పోరాడుతారో అటువంటి ఆ ప్రజాస్వామ్యం తమ దేశానికి నిరాకరించబడ్డం వల్ల బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి దేశం బలి అవుతోందని కాంగ్రెస్ భావించింది.

4) పలు భారతీయ రాజకీయ పక్షాల వారి తో చర్చించి లిన్లిత్గో చేసిన సూచనలు కూడా కాంగ్రెస్ కు ఆశాభంగం కలిగించింది.

5) 1940, కాంగ్రెసు ఢిల్లీ లో గాంధీగారి అభిప్రాయానికి భిన్నంగా కొన్ని తీర్మానాలు చేసి, వాటిని బ్రిటీషు వారు ఆమోదిస్తే తాము సహకారం అందిస్తామని తెల్పినారు.

దీనికి సమాధానంగా వైస్రాయ్ ఆగస్టు ప్రతిపాదన చేశాడు. అయితే అది కాంగ్రెస్ కు నిరాశ కలిగించింది.

6) రూజ్ వెల్ట్ కోసం చర్చిల్ భారత్ లో జరిపిన క్రిప్స్ రాయబారం కూడా వైఫల్యం పొందింది. గాంధీజీ ఈ ప్రతిపాదనలను ఎప్పుడో వసూలు చేయదగ్గ చెక్కు (Post dated cheque) వంటిదని చెప్పారు.

7) యుద్ధంలో జపాను భయం నాయకులకి పెరుగుతుండటం ఒకవేళ బ్రిటిష్ వారు మనల్ని ముందుగానే వదిలి వెళితే జపానువారు మనమీద దండయాత్ర చేయాల్సిన అవసరమే ఉండదు, అని మనవారు తలపోయడం.

8) తమ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని దేశ రక్షణ తమ కర్తవ్యమని రక్షణ బ్రిటిష్ వారికి సంబంధించినదన్న విశ్వాసంతో తమ బాధ్యతను విడనాడుతుండడం భయాన్ని భారత ప్రజల్లో కలిగించడమొకటి. వారి భయాన్ని పోగొట్టి దురాక్రమణదారులతో పోరాటం జరపడానికి మార్గదర్శకత్వం నిర్వహించేందుకు గాంధీజీ వచ్చారు. అందువల్ల అధికారాన్ని భారతీయులకు అప్పగించి వైదొలగ వలసిందిగా బ్రిటిష్‌వారిని కోరుతూ ఒక ఉద్యమాన్ని ప్రారంభించాలని గాంధీజీ నిర్ణయించారు.

కార్మిక వర్గం వృద్ధి – భారతదేశంలో కార్మిక సంఘాల ఉద్యమం.

"భారత కార్మిక నాయకులు కార్మిక వర్గం నుండి జనించినవారు కారు. వారు భారతదేశ అత్యున్నత వర్గాల నుంచి లేదా విదేశాల నుంచి వచ్చినవారు. వీరు సాధారణంగా ఏదో ఒక రాజకీయ పార్టీలో సంబంధాలు కలిగి వ్యక్తులతో పాటుగా తమ రాజకీయ లక్ష్యాలను కూడ సాధించేవారు"

— డి. ఎ. దార్యర్.

క్రీ.శ. 1850 - 1870 మధ్యకాలంలో భారతదేశంలో ఆధునిక పరిశ్రమలకు పునాదులు వేయబడ్డాయి. 1853 లో డల్హౌసీ రైల్వే ప్రణాళిక తో భారత రేవులలో యంత్రాలు ప్రవేశించాయి. రైలు నిర్మాణంలో నియమించబడ్డ వేలాది కూలీలు/కార్మికులు భారత కార్మిక వర్గానికి ఆరంభకులు. రైల్వేలతో ప్రత్యక్షంగాని పరోక్షంగాని సంబంధమున్న ఇతర పరిశ్రమలు త్వరలోనే వృద్ధి చెందాయి. బొగ్గు ... వేగంగా వృద్ధి చెంది వేలాది మందికి ఉపాధి కల్పించింది. బొంబాయి నుండి తొలి వస్త్ర మిల్లు, కలకత్తా నుండి తొలి జనపనార మిల్లు 1854 లోనే ప్రారంభమయ్యాయి.

తేయాకు పరిశ్రమ కూడా వృద్ధి చెందింది. బట్టల పరిశ్రమలోని కార్మికుల సంఖ్య 1886 లో 74,000 కాగా 1905 లో అది 1,95,000 కి పెరిగింది. ఇదే వృద్ధి ఇతర పరిశ్రమల్లోనూ చోటు చేసుకుంది.

నాటి భారత కార్మికులు అల్ప వేతనాలు, సుదీర్ఘ పనిగంటలు, అపరిశుభ్ర పరిసరాలు బాల కార్మికులు, ఏ విధమైన సదుపాయాలు లేకపోవడం వంటి బాధలు అనుభవించేవారు. పారిశ్రామికీకరణ తొలిదశల్లో పాశ్చాత్య కార్మికులు కూడా వీటిని అనుభవించారు. అయితే మన కార్మికులు వీటికి తోడుగా సామ్రాజ్యవాద వివక్షకి [illegible] కూడా బలయ్యేవారు.

నాటి భారత కార్మికులు అనుభవించిన కష్టాలు ద్విగుణీకృతాలు. (1) సామ్రాజ్యవాద రాజకీయ పాలన (2) విదేశీ మరియు స్వదేశీ పెట్టుబడిదారుల చేతుల్లో ఆర్థిక దోపిడీ. ఇట్టి సంక్లిష్ట పరిస్థితుల్లో భారత కార్మికోద్యమం జాతీయోద్యమం తో కలిసి రాజకీయ పోరాటం లో పాల్గొనవలసి వచ్చింది.

కార్మిక సంఘాల ఉద్యమం
(Trade Union Movement)

కార్మికులు తమకు రావల్సిన స్థితి గతులను మెరుగుపరచుకోవడం కోసం, వృద్ధి చెందుతావడం కోసం ఏర్పాటు చేసుకున్న నిరంతర సమూహాన్ని, కార్మిక సంఘం అని నిర్వచించవచ్చు. రాజకీయ ఉద్యమాలు, సిద్ధాంతాలు భారత కార్మిక సంఘ ఉద్యమాన్ని ప్రభావితం చేశాయి. అంతేగాక దాని బలం చేత ఆ తర్వాతి కాలంలో రాజకీయాలు కూడా ప్రభావితమయ్యాయి.

భారత కార్మిక సంఘ ఉద్యమానికి సంబంధించిన రెండు అంశాలు - (1) పారిశ్రామిక వేతనాల కోసం ఏర్పడ్డ కార్మిక వ్యవస్థీకరణ (2) సిద్ధాంత భావాలు వీటిని సాధించడానికి ప్రేరేపకంగా జరిగిన జాతీయోద్యమం, రాజకీయ ప్రేరణల వల్ల వృద్ధి పొందిన విరుద్ధ భావాలు గల లెఫ్టిస్టుల కార్మిక సంఘాల యొక్క విస్తృత నేపథ్యం లో పుట్టుకొచ్చింది.

<u>తొలి చరిత్ర</u>:

భారత బట్టల పరిశ్రమ తమకు పోటీ కావడమన్న భయంతో లాంకషైర్ పెట్టుబడిదారులు భారత పరిశ్రమల లో పరిస్థితుల పై విచారణ సంఘాన్ని నియమించాలని ఒత్తిడి చేశారు. ఫలితంగా

1875 లో తొలి పంచాయతీ / పరిశ్రమల
విచారణా సంఘాన్ని నియమించారు. ~~తొలి~~
తొలి కర్మాగారాల చట్టం 1881 లో వెలువడింది.
ఈ చట్టం 7 సం॥ లోపు పిల్లల్ని పనిలో నియమించ
రాదని నిర్దేశించింది. పిల్లల పనిగంటల్ని
(12 ఏళ్ళ లోపు వారికి) క్రమబద్ధీకరించింది.
తర్వాత 1891 కర్మాగార చట్టం మరికొన్ని సదుపాయాలు
కల్పించింది. (ఆ తర్వాత పెట్టుబడిదారుల కోరిక మేరకే
1909, 1911 లలో జనుము మిల్లులకు కర్మాగార చట్టాలు
చే/యబడ్డాయి.

20 వ శతాబ్దం తొలి నాళ్ళలో భారత కార్మికులు
రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు. బొంబాయి
కార్మికులు తిలక్ అరెస్టుకు వ్యతిరేకంగా 6 రోజుల
సాధారణ (స్ట్రైక్) సమ్మె చేశారు, 1908 లో.
ఈ సందర్భంగా, లెనిన్ "భారత కార్మిక లోకం
వర్గ చైతన్యం కలిగి, ఈ రాజకీయ ప్రజా పోరాటాన్ని
నిర్వహించటానికి కావల్సిన పరిపక్వతను సంపాదించి
పెంచిందని" ప్రస్తుతించాడు.

మొదటి ప్రపంచ యుద్ధం — ప్రజాస్వామ్య భావాల వృద్ధి
వ్యవస్థీకరించబడిన కార్మిక సంఘాలు.
మొదటి ప్రపంచ యుద్ధ కాలం, ఆ

అంతర్జాతీయ రంగంలో ధోరణులు విపరీతంగా పెరిగాయి. (43)

పెట్టుబడిదారులు విపరీత లాభాలను ఆర్జించారు. అయితే కార్మికుల వేతనాలు మాత్రం చాలీచాలనివిగా ఉండేవి.

స్వాతంత్ర్యోద్యమ వేదిక పై గాంధీజీ

రాకతో ఉద్యమ పట్టును విస్తరించాలనే కాంక్ష బలపడింది. కార్మిక - కర్షక లోకాన్ని స్వాతంత్ర్య సమరం వైపు తిప్పాలని భావించారు. ఫలితంగా జాతీయ నేతలు కార్మిక సంఘం ఏర్పాటును ఆశించారు. ఇదే సమయంలో రష్యాలో అక్టోబరు విప్లవం ప్రపంచ కార్మికులలో కొత్త ఉత్తేజం పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చివేయాలని తలంపు నిచ్చింది. సామ్రాజ్యవాద వ్యతిరేకంగా అంతర్జాతీయ కార్మిక సంఘం ఏర్పడటం లో కార్మికవర్గాలలో అంతర్జాతీయ భావన కలిగింది.

ఫలితంగా భారత జాతీయవాదుల కృషి లో 1920 అక్టోబరు 31 న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (AITUC) ఆవిర్భవించింది. ఆ నాటి భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, లాలా లజపతిరాయ్ దాని అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డాడు. మన జాతీయ నాయకులు AITUC లో సన్నిహిత సంబంధం కలిగి ఉండటమే గాక సి.ఆర్. దాస్, వి.వి. గిరి, సరోజినీ నాయుడు, జె.ఎల్. నెహ్రూ, బోస్ వారు

AITUC కి వ్యవస్థాపక సభ్యులలో అధ్యక్షుడు కూడా
వహించారు. 1927 నాటికల్లా AITUC కి
57 అనుబంధ సంఘాలు ఏర్పడ్డాయి, ప్రాతినిధ్యం
సభ్యత్వం 1,50,555.

ప్రారంభంలో AITUC బ్రిటిష్ లేబర్ పార్టీ
వారి సంస్కరణవాద ప్రజాస్వామ్య భావాలను అనుసరించింది.
అప్పుడప్పుడూ కొంత సామ్యవాద ధోరణులు ప్రదర్శించినా
మొత్తం మీద ఈ దశలో AITUC ఎన్.ఎమ్.జోషి
వంటి మితవాదుల ప్రాబల్యంలోనే ఉన్నది. వీరు
AITUC కార్యకలాపాలు తమ ఆర్థిక సమస్యల
పరిష్కార సాధనాలుగానే మించి ఎక్కువగా
పోరాడాలని భావించారు. అంతేగాక ఈ దశ
లో గాంధేయ భావాలైన అహింస,
సమన్వయత్వం, వర్గ-సామరస్యం వంటి భావాలు
ఉద్యమం మీద గొప్ప ప్రభావం కలిగి ఉండేవి.
సమ్మె ని ఒక సాధనంగా ఎప్పుడూ గాని
వాడేవారు కాదు.

1926 ట్రేడ్ యూనియన్ చట్టం
ట్రేడ్ యూనియన్లని చట్టబద్ధ సంఘాలుగా
గుర్తించింది. ఈ చట్టం సంఘాల రిజిస్ట్రేషన్, కార్యక్రమ
నియమావళి, రక్షణ (సివిల్ క్రిమినల్ వ్యాజ్యాలు

తెంటులలో) చట్టబద్ధమైన వారి హక్కులకు సివిల్ మరియు క్రిమినల్ విచారణల నుండి రక్షణ మొ॥ కల్పించింది. అయితే వారి రాజకీయ కార్యకలాపాలపై మాత్రం కొన్ని ఆంక్షలు విధించింది.

1920 లలో భారత్ లో తలెత్తిన కమ్యూనిస్టు ఉద్యమం ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి కొంత విప్లవ, తిరుగుబాటు ధోరణులను కల్పించింది. మూడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కాంగ్రెసు కేవలం ఆర్థిక సమస్యల పరిష్కారంలోనే పరిమితం కావద్దని, అంతవరకు వ్యాపించి పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదాన్ని కూలదోసే వరకూ పోరాటం ఆపవద్దని AITUC కి ఒక సందేశం పంపింది. అయితే భారత కమ్యూనిస్టు నాయకులు భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని ఒక వర్గ ప్రాతిపదిక మీద మాత్రమే ఆధార పడేలా తీర్చిదిద్ది లక్ష్యాన్ని రూపుమార్చాల్సిందిగా విజ్ఞప్తి చేసింది.

1926-27 ల మధ్య ఎ. ఐ. టి. యు. సి. రెండు వర్గాలుగా విడిపోయింది. అవి ఒకటి సంస్కరణావర్గం, వీరిని జెనీవా-ఆమ్‌స్టర్‌డాం వర్గం అనేవారు. మరొకరు తిరుగుబాటుదారీ వర్గం, వీరి

మార్క్సిస్టు వైపు వర్గం (అతివాదులు) సంస్కరణ వర్గం
వారు ఎ.ఐ.టి.యు.సి. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్
ట్రేడ్ యూనియన్స్ (దీని ప్రధాన కేంద్రం ఆమ్‌స్టర్‌డాం లో
ఉంది) తో అనుసంధానించబడాలని కోరగా
అతివాద వర్గం వారు దాన్ని మాస్కో లోని
రెడ్ లేబర్ యూనియన్స్ లో అనుసంధానించాలని కోరారు.
ఏదేమైనా కమ్యూనిస్టు భావాలకు ఎక్కువ ప్రభావం ఉన్నట్లుగా
తోస్తుంది. 1928 లో దేశం అంతకు ముందెన్నడూ
లేని పారిశ్రామిక అశాంతిని చవిచూసింది. దాదాపు
200 లకు పైగా సమ్మెలు జరిగాయి. కానీ ఇవన్నీ
సిద్ధాంతంగా రాజకీయ ఉద్దేశం లో జరిగినవే కాదు
తక్షణ ఆర్థిక అవసరాల కోసం జరిగినవిగా కన్పించాయి.
ఈ సందర్భంగా "క్రాంతి" పత్రిక 'పెట్టుబడిదారీ
కార్మికుల వరకూ దేశం లేదని' ప్రకటించింది.
చివరకు ఎ.ఐ.టి.యు.సి. ని 'పాన్-పసిఫిక్
సెక్రటేరియట్' అనే మాస్కో లోని
'మూడవ ఇంటర్నేషనల్' అనే సంస్థకు అనుసంధానించారు.
దాంతో మితవాద వర్గం వారు (జోషి
నాయకత్వంలో) ఎ.ఐ.టి.యు.సి. నుంచి
విడిపోయినప్పటికీ 1929 లో అఖిల భారత
ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ ను ఏర్పరిచారు.

కార్మికులకి బలపడుతున్న ట్రేడ్ యూనియన్
ఉద్యమాన్ని, దానిపై కమ్యూనిస్టుల ప్రభావాన్ని చూసి బ్రిటిష్
ప్రభుత్వం భయపడసాగింది. ఫలితంగా 1929 లో
ప్రజా భద్రతా ఉత్తర్వుని జారీ చేసింది. 1929 లోనే
ట్రేడ్ యూనియన్ డిస్ప్యూట్స్ చట్టం కూడా చేసారు.
దీని ప్రకారం పరిశ్రమలలో వివాదాలను తీర్చడానికి
విచారణా కోర్టులనూ, సంప్రదింపు సంఘాలనూ, నియమనిబంధనలు
తప్పనిసరిగా నియమించాలని ఏర్పాటు చేసారు. అన్ని
నియమాలపై ప్రజాప్రయోజనాల సర్వీసుల్లో సమ్మెలు చేయడం
చట్టవిరుద్ధమని ఉదా: రైల్వేలు, తపాలా మొ|| ప్రకటించింది.

మీరట్ కుట్ర కేసు, 1929:

1929 మార్చిలో బ్రిటిష్ ప్రభుత్వం
ప్రముఖ కార్మిక నాయకులందరిని భారత్ లో బ్రిటిష్
చక్రవర్తి సార్వభౌమత్వానికి ముప్పు తలపెట్టారనే నేరంలో
మీరట్ లో విచారణ జరిపి ద్వీపాంతరవాస శిక్ష మొ||
కఠినశిక్షలు వేసారు. దీని పట్ల ప్రపంచ నాయకులు
రూజ్‌వెల్ట్ లో సహా సానుభూతి ప్రకటించారు,
ఈ సంఘటన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం అణచివేతల్లో(?)
భారత కార్మికవర్గ ఉద్యమానికి తీవ్ర విఘాతం కలిగింది.
వారు ఉద్యమించినప్పటికీ తర్వాతి కాలంలో కార్మికోద్యమం
రెండవ పాత్ర రాజకీయ పాత్ర మన జాతీయోద్యమంలో

వారు ~~[illegible]~~ మరో కార్మికోద్యమంలో
కార్మిక సంఘాల రాజకీయ పాత్ర ఒక ప్రత్యేక కాలంలో
బలహీన పడింది.

1930-34 లలో కలిగిన ~~[illegible]~~ మాంద్యపు
ఉద్యమ కాలంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున అరెస్టులు,
నిర్బంధాల ద్వారా కార్మికుల్ని తీవ్ర వేదన కు
గురి చేసింది. ఈ సంఘటనలు యూనియన్ నాయకులకి
ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాయి.
దానిలో భాగం 1934 లో ఏర్పాటైన కాంగ్రెస్
సోషలిస్టు పార్టీ కూడా మితవాద - విప్లవవాద వర్గాల
మధ్య సామరస్యానికి కృషి చేసింది. ఫలితంగా
1938 లో ఎ.ఐ.టి.యు.సి, రెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్,
నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ లు విలీనమయ్యాయి.

రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలు - ట్రేడ్ యూనియనిజం:

1937 లో ఏడు రాష్ట్రాలలో కాంగ్రెస్
ప్రభుత్వాలు ఏర్పడ్డం ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలకి
మంచి ఊపునిచ్చింది. 1938 నాటికి వాటి సభ్యత్వ
296 కి చేరింది. ఈ సందర్భంగా కొన్ని
కార్మికుల సమ్మె పోరాట స్ఫూర్తి. కాంగ్రెస్ ప్రభుత్వాలు
విచారణా సంఘాల్ని నియమించి వాటి ప్రతిపాదనల
మేరకు బొంబాయి పారిశ్రామిక వివాద చట్టం, 1938;
బొంబాయి షాప్ అసిస్టెంట్స్ చట్టం, 1939;

C.P. Maternity Act 1939

బెంగాలు మెటర్నిటీ చట్టం 1939 మొ|| చేయబడ్డాయి.

రెండవ ప్రపంచయుద్ధ ప్రభావం:

రెండవ ప్రపంచయుద్ధం మరలా పెరిగే ధరల్తో చాలా వేతనాల్ని సృష్టించింది. 1940 లో పలు సమ్మెలు జరిగాయి. 1940, సెప్టెంబరులో ఎ.ఐ.టి.యు.సి. సామ్రాజ్యవాదానికి గాని, ఫాసిజానికి గాని ఎలాంటి సహకారాన్ని చూపబోమని ప్రకటించింది.

అయితే ఎమ్.ఎన్. రాయ్ (ఆయన తొలుత కమ్యూనిస్టు తర్వాత తీవ్ర / విప్లవ ప్రజాస్వామ్య నాయకునిగా మారాడు.) ఎ.ఐ.టి.యు.సి. నుండి వేరుపడి ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే 'ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్' ను ఏర్పాటు చేశాడు. రష్యా మిత్రదేశాలలో చేరిన తర్వాత రాయ్ ప్రభుత్వానుకూల వైఖరి చూపాడు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఎ.ఐ.టి.యు.సి. కమ్యూనిస్టు వర్గం 'అధికార లేబర్ మేనేజ్‌మెంట్ - ప్రభుత్వం' సహకార సూత్రాన్ని ప్రతిపాదించటం లో ఎ.ఐ.టి.యు.సి. జాతీయవాద వర్గం తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యింది.

ఈ సమయంలో కమ్యూనిస్టులు వారి బ్రిటీష్ అనుకూల వైఖరి వలన ప్రాబల్యాన్ని కోల్పోయారు. అయితే కొంత సమయంలో కూడా జాతీయ నాయకులు ఎ.ఐ.టి.యు.సి. నాయకత్వాన్ని ఆక్రమించడం లో

వైశాల్యం పొందారు. 1944 లో సర్దార్ వల్లభాయి పటేలు ఆధ్వర్యం లో కాంగ్రెసు నాయకులు 'ఇండియన నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్' ను ఏర్పరిచారు.

ఈ విధంగా మనదేశ స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారతదేశంలో ట్రేడ్‌యూనియనిజం రాజకీయ సిద్ధాంతాల కారణంగా భిన్న ధ్రువాలుగా విడిపోయి ఉంది

: భారత దేశంలో వామపక్ష ఉద్యమాలు :

లెఫ్టిస్ట్, రైట్ అనే పదాలు ఫ్రెంచి విప్లవ కాలంలో విప్లవంను సమర్థించేవార్ని (లెఫ్టు) విప్లవ వ్యతిరేకుల్ని (రైట్) సూచించడం కోసం ఏర్పడ్డాయి. అయితే ఇవి పారిశ్రామిక విప్లవం తర్వాత యూరప్‌లో సామ్రాజ్యవాద, కమ్యూనిస్టు భావాలు ఆవిర్భవించిన తర్వాత విరివిగా వాడుకలోకి వచ్చాయి.

భారతదేశంలో వామపక్ష భావాలు తలెత్తటానికి కారణాలు :

1) మొదటి ప్రపంచయుద్ధం తీసుకొచ్చిన విపరీతమైన ధరలు, కరువులు మొ॥ బ్రిటిష్ సామ్రాజ్యవాద-పెట్టుబడిదారీ వ్యవస్థ లోపాల్ని కళ్ళకు కట్టి చూపాయి.

2) మార్క్సిస్ట్ విప్లవ భావాల లోని కాల్పనికత, రష్యాలో కొత్తగా ఏర్పడ్డ రాజ్య వైభవం మన దేశ విజ్ఞానవంతుల రాజకీయ నాయకుల, విప్లవకారుల, కార్మికుల్ని సాంఘిక ఆర్థిక విషయాలల్లో బోధించిన ఈ నూతన సిద్ధాంతం పట్ల ఆకర్షితుల్ని చేసింది.

3) స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ రాకతో అట్టడుగు కార్మిక-కర్షక, వర్గాల వారు సైతం ప్రధాన పాత్రధారులై "రాజకీయాలలో చేరటం" మొదలు పెట్టారు. ఇది ఈ నూతన వ్యవస్థీకృతమైన, సిద్ధాంతపరంగా ఉత్తేజం పొందిన సోషలిస్టు ఉద్యమం ఆవిర్భవించటానికి

తగిన ప్రచారాన్ని విస్తరించింది.

4) భారతదేశంలో నిరుద్యోగంలో ఉంటున్న యువత 1970వ దశాబ్దపు ఆరంభంలో విశ్వాసం కోల్పోయి వ్యక్తిగత భీతావహ చర్యల్ని, విప్లవ సామ్యవాదపు సిద్ధాంతాల్ని ఆదరించింది.

5) అప్పట్లో రాజకీయాల్లో కొత్తతరంది గాంధీగారి బలహీన సంస్కరణలని, అహింసావాదం, నిజమైన విప్లవ ప్రజా ఉద్యమం ఎదగడానికి ప్రతిబంధకమని తలచారు. వీరు కేవలం స్వరాజ్యం కోసమే పోరాటం తగదని సాంఘిక-ఆర్థిక విముక్తి కోసం కూడా పోరాటం సాగించాలని కోరారు.

భారతదేశంలో వామపక్ష ఉద్యమాలు ప్రధానంగా రెండు విధాలు.

1) కమ్యూనిజం: ఇది [illegible] మీద అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా అదుపు చేయబడి కామినటర్న్ చెప్పినట్లు నడిచేది.

2) కాంగ్రెసు సోషలిస్టు పార్టీ: ఇది కాంగ్రెస్ యొక్క వామపక్ష విభాగము. ఇది ప్రజాస్వామ్య సామ్యవాద సిద్ధాంతం పట్ల విశ్వాసం గలది.

ఈ రెండు పక్షాలు కూడా భారత

లోని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల నుంచి మద్దతు ⑤⑤

~~అందుకున్నాయి~~

కమ్యూనిస్టు పార్టీ :

1920 చివరి కాలంలో ఎమ్. ఎన్. రాయ్ తదితర నేతలు తాష్కెంట్ (రష్యా) లో "భారత కమ్యూనిస్టు పార్టీ" ఆవిర్భావాన్ని ప్రకటించారు. భారత్ లో కాన్పూరు కుట్ర కేసు విచారణానంతరం సత్యభక్త సి. పి. ఐ. ఆవిర్భవించినట్లు, దానికి తనే సెక్రటరీయని పత్రికాముఖంగా ప్రకటించాడు.

భారత దేశంలో వామపక్ష ఉద్యమాన్ని ఐదు దశల్లో గమనించవచ్చు.

1) మొదటి దశ: మూడు కుట్రల యుగం

మాస్కో లోని కమ్యూనిస్టు విశ్వవిద్యాలయం లో శిక్షణ పొంది, మాస్కో ఆర్థిక సాయం అందుకొని భారత్ లో అడుగు పెట్టిన తొలి భారత కమ్యూనిస్టు దళం బ్రిటీషు చక్రవర్తి కి వ్యతిరేకంగా కుట్ర పన్నారని నిందించబడ్డారు. బ్రిటీషు కమ్యూనిస్టు పార్టీ చొరవ చూపి భారత్ లో ఉద్యమాన్ని ముందుకు నడిపించడం లో ఉద్యమం కొంత పుంజుకుంది. వారి తరఫున 1926 డిసెంబరు లో ఫిలిప్ స్ప్రాట్, భారత్ కు వచ్చి ఇక్కడ అనేక యూనియన్లని, పత్రికల్ని

నడిపారు. ఇదే సమయంలో, ట్రేడ్ సంఘాలు స్థాపించారు.
బెంగాలు, బొంబాయి, పంజాబు, యునైటెడ్ ప్రావిన్సు
లలో కార్మికుల, కర్షకుల సంఘాలు స్థాపించారు.
చివరకు 1928 లో "అఖిల భారత కార్మిక-కర్షక
పక్షం" ఆవిర్భవించింది.

[ఈ దశలో కమ్యూనిస్టు ఉద్యమము
పెషావర్, కాన్పూర్ మరియు మీరట్ కుట్ర కేసులు
(1922-23) (1924) (1929-33)
ప్రసిద్ధి చెందింది.] ఈ దశలో పేరు కనబరచిన బ్రిటిష
వ్యతిరేక వైఖరి) వీటి కార్యకర్తలు నిరంతరం
ఇబ్బందులకు పెట్టింది. చాలా కాలం పాటు నడిచిన
మీరట్ కుట్రకేసు కమ్యూనిస్టులకు అదే రాజకీయ ప్రచారం
సాధనంగా ఉపయోగపడింది. 1934 నాటికల్లా దేశం లో
కమ్యూనిస్టు ఉద్యమానికి గౌరవం పెరిగింది. కమ్యూనిస్టులు
దేశంలో స్థిరపడిందని
భావకాలం 1934 నాటికల్లా దేశంలో స్థిరపడిందని
చెప్పవచ్చు. 1934 జూలై లో సి.పి.ఐ. ని ఒక
చట్టవ్యతిరేక సంస్థగా ప్రకటించారు.

రెండవ దశ :

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్, 1928లో నిర్ణయించిన
ప్రభావితత్వం సి.పి.ఐ. కాంగ్రెసులోని వామపక్ష విభాగం,
రైట్ విభాగం రెండింటినీ దుయ్యబట్టింది. ఈ దశలో
కాంగ్రెసు సోషలిస్టు పార్టీ ఏర్పడ్డాక,

బూర్జువా స్వాతంత్ర్య పోరాటంలోనే ... కాంగ్రెస్ ఉద్యమం సమన్వయం

(51)

(... ప్రభావవంతంగా ... చెప్పుకోవాలి

సి.పి.ఐ. (బూర్జువా రాజకీయ పార్టీ (భూస్వామ్య

దళారీ ఉద్యమం పట్ల సామ్రాజ్యవాదులకు

వ్యతిరేకంగా కాక దేశీయ పెట్టుబడిదారులను కూడా

వ్యతిరేకిస్తుందని చెప్పడం) వి... చెప్పడం చేసింది.

సి.పి.ఐ. గాంధీజీని బూర్జువాల నాయకుడని

సామ్రాజ్యవాదుల ఏజెంట్ లా ... నిందించింది.

ఇట్లాంటి అతివాద ఆరోపణల వలన సి.పి.ఐ.

తనను తాను (ప్రధాన జాతీయ ప్రవాహం నుంచి దూరం

చేసుకుంది.

మూడవ దశ: కమ్యూనిస్టులు మరియు సామ్రాజ్యవాద

వ్యతిరేక యునైటెడ్ ఫ్రంట్ పథకము.

ఆర్.పి. దత్ మరియు బెన్ బ్రాడ్లీ 1936లో

ఏడవ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కాంగ్రెస్ నుంచి విధాన

పద్ధతుల ఆధారంగా "ది యాంటీ-ఇంపీరియలిస్టు పీపుల్స్

ఫ్రంట్ ఇన్ ఇండియా" గ్రంథాన్ని వెలువరించారు. వారు

కమ్యూనిస్టులను కాంగ్రెస్ లో చేరి దాని బలమైన

వామపక్ష వ్యవస్థగా విస్తరించాలని అందులో వామపక్షాన్ని

వృద్ధి చేసి ... విభాగాన్ని కాంగ్రెస్

నుంచి తరిమివేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు

సం॥ ఫాసిస్ట్ పి॥ భారతం, ట్రేడ్ యూనియన్లు, వారితో

కలిసి ఫ్రంట్ పాప్యులైర్ (Front Populaire)

ను సంధానంగా కనీస ఉమ్మడి కార్యక్రమం ఆధారంగా

విశాలమైన ఐక్యసంఘటనలు నిర్మించాలి. అయితే ఇది ఆచరణలో

నిర్మించబడలేదు. ఎందుకంటే తమ ఉద్యమ ప్రాధాన్యతని

విస్మరించి పరస్పర విభేదాలు వదిలివేయకపోవడమే అందుకు కారణం.

అయితే 1930వ దశకం ద్వితీయార్థంలో ఏర్పడిన

పరిస్థితులు (ఫాసిజం ఆవిర్భావం నుంచి, ఉద్యమమైన

రాజకీయ కార్యకలాపాల నుంచి కమ్యూనిస్టులు బాగా

లాభపడి తమ రాజకీయ ఏకాంతం నుంచి బయటపడి

మరలా దేశ రాజకీయాల్లోని రంగస్థలంలో స్థానం

సంపాదించారు.

నాలుగవ దశ: రెండవ ప్రపంచయుద్ధం - కమ్యూనిస్టుల

సిద్ధాంతంలో విపరీత మార్పు

రెండవ ప్రపంచయుద్ధం మొదలవగానే

కామినటర్న్ సూచనల మేరకు భారత కమ్యూనిస్టులు

అన్ని రకాల సామ్రాజ్యవాదాన్ని ఫాసిజం-నాజిజం తో

సమానంగా వ్యతిరేకిస్తు ప్రకటించారు.

అయితే 1941 జూన్ లో హిట్లర్

రష్యా మీద దాడి చేయగానే వీరు కమ్యూనిస్టులు

వైఖరి మార్చివేశారు. ప్రజాయుద్ధం యుద్ధానికి

'ప్రజా యుద్ధం' గా పునర్నిర్వచించారు. రష్యా-మిత్రదేశాల పక్షానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఇలాంటి అకస్మాత్ విపరీత మార్పుల వలన దాని (CPI) "అవకాశతంత్రత" బహిర్గతమైంది. వారిలో కొందరు 1942 క్విట్ఇండియా ఉద్యమాన్ని రాబట్టే/వాదనకి ప్రభుత్వానికి సహకరించారు. ఆ జాతీయవాదులు వారిని పూర్తి గా వ్యతిరేకించారు.

ఏడవ దశ: అధికార మార్పిడి మంతనాలు - కమ్యూనిస్టుల బహుజాతి సిద్ధాంతము / విధానం.

ఈ దశలో సి.పి.ఐ ముస్లిం లీగ్ తో కలిసి భారత్ ను పలు స్వతంత్ర రాష్ట్రాలుగా / రాజ్యాలుగా విభజించాలని తలచింది. అందుకోసం లీగ్'s విభజన కోర్కెను బలపరచింది. ఆ రాజ్యాల్లో ఒక దాన్ని తన కార్యకలాపాలకు కేంద్రంగా చేసుకుని అక్కడి నుంచి మిగిలిన భారతదేశాన్ని విముక్తి చేయాలని సి.పి.ఐ భావించింది. అయితే ముస్లింలీగ్ సి.పి.ఐ తో కలవడానికి సుముఖంగా లేనందున అది నెరవేరలేదు.

1942 లో సి.పి.ఐ. భారత్ ను బహుజాతి రాజ్యంగా ప్రకటించింది. క్యాబినెట్ మిషన్ కు భారత్ ను 17 జాతి రాజ్యాలుగా విభజించాలని నివేదిక సమర్పించింది. (రష్యాలోని బాల్కన్ల మాదిరిగా) ఇలాంటి విపరీత చర్యల వలన 1947 నాటికి భారత్ లో కమ్యూనిస్టు ఉద్యమం తనకున్న స్థానాన్ని కోల్పోవడమే గాక సి.పి.ఐ.

ప్రాబల్యం కూడా నామమాత్రమవుతుంది.

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ : సి.ఎస్.పి.

కాంగ్రెసులో వామపక్షం గాంధేయవాద మార్క్సిజం, అవకాశవాదాల మొండివైఖరికి వ్యతిరేకంగా జరిగిన జాతీయవాద విప్లవం / జాతీయ బద్ధ తిరుగుబాటు. (nationalist revolt) వారి సిద్ధాంత ప్రేరణ మార్క్సిజం నుంచి ప్రజాస్వామ్య సామ్యవాదం నుంచి లభించింది. వారు సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించారు. కార్మికవాదాన్ని, సోషలిజాన్ని సమర్థించారు.

కాంగ్రెసులో వామపక్షవాదులు సామ్రాజ్యవాద వ్యతిరేకులతో పాటు కాంగ్రెసును సోషలిస్టువాదుల మీద పునర్నిర్మించాలని ఆకాంక్ష కలిగినవారు, ఆ సుభాష్ చంద్రబోస్ వెళ్ళిపోయారు. అందుకే

సి.ఎస్.పి. 1) విదేశీ సామ్రాజ్యవాదులు-దాని మిత్రులు 2) సామ్రాజ్యవాదులతో రాజీపడే సిద్ధంగా ఉన్న దేశీయ నాయకులతో పోరాడాల్సి ఉంది. వారు పూర్ణ స్వాతంత్ర్యం కోసం సోషలిజం కోసం నిల్చున్నారు. వారు కోరుకునే స్వరాజ్యం ఉన్నత వర్గాల కోసం కాదు బడుగు వర్గాల కోసం.

1922లో ఉద్యమం ఉధృతంగా ఉన్నప్పుడు గాంధీజీ ఉద్యమాన్ని నిలిపివేయడం (సహాయ నిరాకరణోద్యమం) అట్లే 1931

లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని నెలకొల్పి రెండవ రౌండ్
టేబుల్ సమావేశాలను బహిష్కరించడం, 1934 లో
ఉద్యమాన్ని పూర్తిగా ఆపివేయడం మొ॥ చర్యల
ద్వారా కాంగ్రెసులోని వామపక్షం వారు (అహింసాయుద్ధం)
అహింసా సిద్ధాంతం అసమగ్రమైనదని, బలవంతపు పద్ధతుల
పై ఏర్పడిందని భావించారు.

1931 లో జె.పి. నారాయణ్, ఫూల్సన్ ప్రసాద్ వర్మ
తదితరులు "బీహారు సోషలిస్టు పార్టీని" స్థాపించారు.
"పంజాబు సోషలిస్టు పార్టీ" 1933 లో ఆవిర్భవించింది.
అఖిల భారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీ 1934
లో అధికారికంగా రాజ్యాంగంలోనూ, 15-అంశాల
కార్యక్రమంలోనూ ఉద్భవించింది.

సి.ఎస్.పి. కాంగ్రెసుకు ప్రత్యేక పార్టీ కాదు.
అది కాంగ్రెసులోని ఒక పార్టీ. కాంగ్రెసును
బలపరచడానికి, దాని విధానాన్ని మలచేందుకు
రూపుదిద్దుకున్న ఏర్పడిన పార్టీ. అయితే
కాంగ్రెసులోని రైట్ వింగ్ వారు సి.ఎస్.పి.
వారిని "అరాచకవాదులు" (అనుభవం లేని)
వారు గాంధీయోద్యమ విధానంలో ఆశ్రయపడ్డారని
వారిని ప్రచారం చేశారు. ఇక సమ్యవాదులు
కాంగ్రెసు సోషలిస్టులను 'బూర్జువా సోషలిస్టులు'

సెంట్రల్ ఫోర్సెస్ లేటుబిల్లు కట్టుదిట్టం చేసింది. రెండింటి ఫలితం

సి.ఎస్.పి. వారు భారత కమ్యూనిస్టులను "రష్యా తొత్తులుగా" చిత్రించి వారిని సోషలిస్టు

మార్క్సిస్ట్ దిశగా మారిన [illegible]

చెప్పారు.

సి.ఎస్.పి. 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని ప్రజాస్వామ్యేతర చట్టమని, సామ్రాజ్యవాద ప్రయోజనమని నిందించింది. పైగా కాంగ్రెసువారు 1937లో రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని కూడా సమర్థించలేదు. సి.ఎస్.పి. ఒత్తిడి వల్లనే 1936 జాతీయ కాంగ్రెసు మహాసభలో ప్రజల సాధక బాధక సమస్యల్ని, బాధల్ని తొలగించేందుకు ఒక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

సి.ఎస్.పి. ఇతర విషయాల పై బ్రిటిష్ వారి యుద్ధ ప్రయత్నాలకు సహాయాన్ని కాంగ్రెసు చేయడాన్ని కూడా వ్యతిరేకించింది. [WW II] యుద్ధం వలన ఏర్పడిన సామ్రాజ్యవాదుల మధ్య ఘర్షణను అవకాశంగా రెండింటిని సమర్థించరాదని సి.ఎస్.పి. భావించింది. వారు జాతీయ కాంగ్రెసు విప్లవాత్మకమైన ఒక ప్రజా ఉద్యమాన్ని స్వాతంత్ర్య సాధనకై చేపట్టాలని కోరారు. క్విట్ ఇండియా ఉద్యమం అందుకే వారు 1942

పూర్తిగా సమర్థించి ఉద్యమ నిర్మాణంలో ముఖ్యపాత్ర
వహించారు.

సి.ఎస్.పి. చర్చలలో కుదుర్చుకున్న అధికార మార్పిడిని
సమర్థించలేదు. సామ్రాజ్యవాదం, భూస్వామ్యవ్యవస్థ,
మతతత్వాలను సమూలంగా నిర్మూలించేందుకు విప్లవపోరాట
మార్గమే సరైన మార్గమని అది విశ్వసించింది.

సి.ఎస్.పి. ముస్లింలీగును బ్రిటిషువారి తొత్తుగా
జిన్నాను దేశద్రోహిగా, సామ్రాజ్యవాదుల చేతిలో సాధనంగా
దుయ్యబట్టారు. వారు హిందూ-ముస్లింల మధ్య ఐక్యత
అన్నది తాత్కాలిక సంధులు - ఒప్పందాల ద్వారా కాక
ఇరు మతాల ప్రజల్ని ఒకే వర్గంగా చేస్తున్న ఆర్థిక
కారణాల ఆధారంగా సాధించాలన్నారు.

సి.ఎస్.పి. దేశ విభజన చర్చను కాంగ్రెసు
నాయకుల లొంగుబాటుగా అభివర్ణించింది. [అయితే
అది తన వైఫల్యాన్ని అంగీకరించింది.] అయితే మరి
మార్గం చూపించడంలో అది తనయొక్క విప్లవ
ఉద్యమాల యొక్క వైఫల్యాన్ని అంగీకరించింది.

ఇతర చిన్న వామపక్ష పార్టీలు :

1857 తిరుగుబాటు స్వభావము

ఆధునిక భారతదేశ చరిత్రలోనే జరిగిన ప్రముఖ చారిత్రక సంఘటనలలో విప్లవాత్మకమైంది, వివాదాస్పదమైంది, ఆంగ్లేయులను తీవ్ర కలవరపాటుకు గురిచేసింది 1857 తిరుగుబాటు. ఈ తిరుగుబాటు స్వభావం గురించి చరిత్రకారులలో భిన్నాభిప్రాయాలున్నాయి.

జుడిత్ బ్రౌన్ అన్నట్లు

"ఆ కాలంలో చాలా మంది ఆంగ్లేయులు ఈ సంఘటనను సిపాయిల పితూరీ గా మాత్రమే చూడటానికి ఇష్టపడ్డారు. అంతకన్నా ఎక్కువగా విశ్లేషించడం వారి సామ్రాజ్య స్వభావం పైన అనుమానాలు రేకెత్తిస్తుందన్న వారి భయం అర్థమవుతోంది."

అయితే పలు భారతీయ చరిత్రకారులు, నాయకులు ప్రజలను చైతన్యపరచటానికి గానూ దీన్ని జాతీయపరమైనది గా చిత్రించ ప్రయత్నించారు. అతి కొద్ది మంది మాత్రమే తిరుగుబాటు వాస్తవ స్వభావాన్ని గుర్తించారు.

తిరుగుబాటు స్వభావాన్ని గూర్చి చరిత్రకారులు తెలిపిన అభిప్రాయాలను కింది విధంగా వివరించవచ్చు.

1) సిపాయిల పితూరీ: ఆంగ్ల చరిత్రకారులైన కయె, (Kaye), ట్రెవెలియన్, లారెన్స్, హోమ్స్ మొ॥

ఇది కేవలం సిపాయిలకే పరిమితమైన పితూరీ అని అన్నారు. ఇదే అభిప్రాయాన్ని సమకాలీన భారతీయులైన మున్షీ జీవాన్‌లాల్, మొయినుద్దీన్, దుర్గాదాస బందోపాధ్యాయ, సయ్యద్ అహ్మద్ ఖాన్ మొ॥ వారు వెల్లడించారు.

సర్ జాన్ లారెన్స్, సీలే లు ఇది సిపాయిల పితూరీ తప్ప మరేదీ కాదన్నారు. సీలే మాటల్లో చెప్పాలంటే

"1857 తిరుగుబాటు దేశీయ నాయకత్వం లేని, ప్రజా మద్దతు పొందని దేశభక్తి ఎరుగని స్వార్థపూరితమైన సిపాయిల పితూరీ మాత్రమే"

కానీ ఈ అభిప్రాయాలు సత్యదూరాలు, ఎందువలననగా:

1) తిరుగుబాటు కేవలం సిపాయిలకే పరిమితం కాలేదు. సిపాయిల్లో సైతం అందరూ ఇందులో పాల్గొనక తిరుగుబాటును అణచుటలో సహకరిస్తూ వ్యవహరించారు.

2) తిరుగుబాటు కేవలం సిపాయిలదే కాదు. భూములు కోల్పోయిన జమిందారులు, స్వదేశీ సంస్థానాధీశులు, ఆదరణ కోల్పోయిన పండితులు, కవులు, చేతివృత్తుల వారు, కళాకారులు ఇంకా ఆర్థికంగా నష్టపోయిన రైతులు మొ॥ వారంతా పాల్గొన్నారు. అవధ్, బీహార్ లలో సాధారణ ప్రజలు కూడా పాల్గొన్నారు.

2) నాగరికత - అనాగరికత మధ్య ఘర్షణ :

టి.ఆర్. హోమ్స్ (Holmes) పేర్కొన్న జాతి (Race) జాతి ఆధారంగా చేసిన ఈ తిరుగుబాటు నాగరికులైన ఆంగ్లేయులకు అనాగరికులైన భారతీయులకు మధ్య జరిగిన ఘర్షణ అన్నారు.

అయితే తిరుగుబాటు సమయంలో ఇరువురూ అనాగరికంగా ప్రవర్తించారు. తిరుగుబాటుదార్లు ఆంగ్ల స్త్రీలను పిల్లల్ని ఢిల్లీ, కాన్పూరు, లక్నో లలో వధించటం ఎంత దారుణమో హడ్సన్ ఢిల్లీ లో చేసిన విచక్షణా రహిత కాల్పులు, నీల్ విచారణ లేకుండా వేల మందిని ఉరి తీయడం కూడా అంతే దారుణమైనవి. కాబట్టి ఈ వాదన సరికాదు.

3) జాతి సంఘర్షణ : కొందరు చరిత్రకారులు ఈ తిరుగుబాటును తెల్లవారికి నల్లవారికి మధ్య జరిగిన ఘర్షణ అని పేర్కొన్నారు. ఈ దృక్పథం సరికాదు ఎందుకంటే

1) తిరుగుబాటులో తెల్లవారందరూ ఒకే వైపు పోరాడినా నల్లవారందరూ ఒకే వైపు నిలబడలేదు. భారతీయులు అనేకులు ఆంగ్లేయులకు అండగా నిలబడ్డారు.

2) జాతి సంఘర్షణ అన్న భావన సరైనది కాదు.

కెప్టెన్ జె.జి. మెడ్లీ (Medley) అన్నట్లు / గుర్తించినట్లు "ఆనాడు క్యాంపులలో ప్రతి ఒక తెల్లవాడికి (సదుపాయాలు చూసేందుకు) ఇరవై మంది నల్లవారుండేవారు."

4) మత పరమైన ఘర్షణా? : సర్ జేమ్స్ ఔట్రామ్ మాటల్లో చెప్పవలెనన్న

"ఇది హిందూ ప్రభుత్వాన్ని పడగొట్టి దాని స్థానమున స్వదేశీయ పాలనాయుతమైన ప్రభుత్వాన్ని స్థాపించుటకు హిందువులు, మహమ్మదీయులు కలిసి పన్నిన కుట్ర"

L E R

ఎల్. ఇ. ఆర్. రీస్ మాటల్లో

'తిరుగుబాటు మతఛాందసులు క్రైస్తవులకు వ్యతిరేకంగా జరిపిన యుద్ధం'

వాస్తవాన్ని పరిశీలించినట్లయితే తిరుగుబాటు క్రైస్తవ మిషనరీల చర్యలకు తమ మతాలకు ముప్పు వాటిల్లుతుందన్న భయం కొంత కారణమైనా కేవలం అదే కారణం కాదు. కింది కారణాల వల్ల దీని మతపరమైన ఘర్షణ కాదని చెప్పవచ్చు..

1) హిందూ - ముస్లిం లు అన్ని ప్రాంతాల్లో కలిసి పోరాడలేదు. సూరా, బుదాన్, బరేలీ వంటి ప్రాంతాల్లో వారిమధ్య మతకలహాలు చెలరేగాయి.

2) మత ఘర్షణ అయితే దేశం లోని ముస్లింలందరూ హిందువులందరూ పాల్గొనేవారు. కానీ అలా జరుగలేదు. ఉదా: అయోధ్య ఆక్రమణ తర్వాత హైదరాబాద్ నిజాం నవాబు తిరుగుబాటు లో చేరక పోవటం దీనికి మతంతో సంబంధం లేదని రుజువు చేస్తుంది. అలాగే పట్టవర్ధన్ హిందూ రాజులు కూడా ఆంగ్లేయులకు సాయం చేశారు.

3) తిరుగుబాటును అణచేందుకు ఏర్పడిన పటాలను భారతీయ సిపాయిలు బ్రిటిష్ అధికారుల కిందే పనిచేశారు.

4) తిరుగుబాటును మహమ్మదీయుల జీహాద్ గా చెప్పారు. హిందువులు చపాతీల పంపకం మొ.. వాటి ద్వారా ప్రణాళికాబద్ధం గా చేసిన తిరుగుబాటు ఇదని అందరంటారు. అయితే ఇవన్నీ నిరాధారాలు.

అలెగ్జాండర్ డఫ్ అన్నట్లు గా "తిరుగుబాటు కు హైందవ స్వభావం గాని మహమ్మదీయ స్వభావం కాని లేదు. అది "సామ్రాజ్యవాదానికి" లోనైన అన్ని కులాల, వర్గాల సిపాయిల చే అప్పుడప్పుడు జరిగిన తిరుగుబాటు."

5) ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామము : ఆంగ్ల చరిత్రకారులైన నార్టన్ డఫ్, మాలిసన్ మొ., భారత స్వాతంత్ర్యోద్యమం లో పాల్గొన్న వి.డి. సావర్కర్, అశోక మెహతా మొ. వారు జాతీయోద్యమ లక్షణాలన్నీ ఉన్నాయి కనుక ఇది ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామమని అభివర్ణించారు. బెంజమిన్ డిస్రేలీ 1857 తిరుగుబాటు ను 'జాతీయ తిరుగుబాటు' [National Rising] గా వర్ణించాడు.

ఈ భావనను సమర్థించేందుకు వారు చూపు కారణాలు:

1) తిరుగుబాటు సిపాయిలచే ఆరంభించబడినా జమీందారులు, రాజులు, రైతులు, కళాకారులు ఇలా దాదాపు అన్ని వర్గాల వారు ఉద్యమంలో పాల్గొన్నారు.

2) నాందేర్‌లో 1826-27లో, 1831-32లో, 1848, 1854
లలో జరిగిన తిరుగుబాట్లను 1857 విప్లవానికి
rehearsals గా అభివర్ణించాడు.

3) తిరుగుబాటు కాలంలో హిందూ ముస్లింల ఐక్యత
సహకారం గురించి బ్రిటిష్ ప్రభుత్వ పత్రాల నుంచి
వివరిస్తూ పేర్కొన్నాడు. [illegible] ఉదాహరణం.

4) బహదూర్‌షా హిందూ రాజులకు రాసిన లేఖ
లో ఆంగ్లేయులను పారద్రోలడమే తన ఆకాంక్ష అని
అందుకు దేశ ప్రజల, తిరుగుబాటుదార్ల సహాయం ని
రం చేసి హిందూ నాయకత్వం ప్రధానమని చెప్పాడు.
వారిని పారద్రోలాక తనకు అధికారం మీద
మోజు లేదని స్వదేశీ రాజుల సమాఖ్య
ఏర్పడి దాని బాధ్యత స్వీకరించేందుకు సిద్ధంగా ఉంటే
తాను అప్పగించేందుకు సిద్ధమేనని పేర్కొన్నాడు.

ఈ కారణాలన్నీ జాతీయ స్వాతంత్ర్య
సమరమన్న భావాన్ని బలపరుస్తున్నప్పటికీ తిరుగుబాటు
అంతటా నాయకత్వలేమి కింది కారణాల ద్వారా
[illegible]

1) సేన్ ప్రకారం 19 వ శతాబ్దం లోని సగం లో ఉద్యమాల్లో
ఒక "జాతీయ సంగ్రామమే." ఆర్. సి. మజుందార్
మద్దతిస్తూ 'జాతీయభావం 1857-58 ప్రాంతాలో
మనదేశంలో లేదు. పైగా స్వాతంత్ర్య పిపాస
కూడా లేదు. [illegible] భావము జాతీయ సారాంశం చరిత్రలో

[illegible] కల్పించెను."

2) ముఖ్యాధారుల ప్రకారం సిపాయిలు ధనం (material gain) కోసమే గాని, ఇట్టి రాజకీయ, దేశం మొత్తం పరమైన కారణాల కోసం గాని పోరాడలేదు. ఢిల్లీ, బరేలీ, అలహాబాదులలో సిపాయిలు ఆంగ్లేయుల్ని భారతీయుల్ని కూడా సమంగానే దోచుకున్నారు.

3) తిరుగుబాటు సంఘటనలను పరిశీలించిన ఇది ఒక పద్ధతి ప్రకారం [illegible] నగరాలలో జరిగినట్లు కనిపించదు. సిక్కులు, మరాఠాలు, రాజపుత్రుల్లో కొందరు తిరిగి ఇస్లాం రాజ్యం వస్తుందేమోనని భయంతో ఆంగ్లేయులే గెలవాలని కోరుకున్నారు.

4) విప్లవానికి నాయకత్వం వహించిన లక్ష్మీబాయి, నానాసాహెబు మొ|| వ్యక్తిగత కారణాల కోసం పోరాడినారే గాని భారతీయుల [illegible] కాదు.

5) తిరుగుబాటుదారులకి నాయకత్వం వహించిన జాతీయ నాయకుడు లేడు.

6) ఇది దేశవ్యాప్తంగా జరగలేదు. పంజాబ్, బెంగాల్, రాజస్థాన్ మొ|| ఉత్తర ప్రాంతాలు, దక్షిణ భారతం మొత్తం తిరుగుబాటుకు గురి కాలేదు.

7) తిరుగుబాటుదారుల్లో ఐకమత్యమున్నట్లు కన్పించలేదు.

8) భారతీయులందరూ ఆంగ్లేయులను వ్యతిరేకించలేదు. సిక్కులు, సింధియా, హోల్కర్లు, భోపాల్, హైదరాబాద్, నిజాం పాలకులు ఆంగ్లేయులకు బాహాటంగా [illegible] తిరుగుబాటును అణచుటకు తోడ్పడిరి.

ఈ కారణాలవల్ల చేతనే జవహర్‌లాల్ నెహ్రూ తన Discovery of India లో 1857 తిరుగుబాటు కేవలం భూస్వాముల తిరుగుబాటని, ఇది ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం కాదని స్పష్టీకరించెను.

అంతేకాక మజుందార్ పండితుడు "1857 లో జరిగిన ప్రథమ జాతీయ స్వాతంత్ర్య సమరం ప్రథమమూ కాదు, జాతీయమూ కాదు, స్వాతంత్ర్య సమరమూ కాదు" అని అన్నారు.

6) మార్క్సిస్టుల విశ్లేషణ: 1857 తిరుగుబాటు సిపాయిలు, రైతులు విదేశీయుల్ని గూర్చి భూస్వామ్య సంకెళ్లను పైకెత్తేందుకు చేసిందని, అయితే భూస్వాముల నాయకత్వం వల్లనే తిరుగుబాటు విఫలమైందని మార్క్సిస్టుల భావన.

ఇది సరికాదు. నాటి తిరుగుబాటుదార్లలో [illegible] పైవారిని పాలిపడిన లాంటివాడి ఉన్నట్లు కల్పించడం ద్వారా పెక్కు సమస్యలు, బలోపేత స్వాలోకాలచే మాత్రమే ప్రేరేపింపబడ్డారు. తిరుగుబాటు నాయకుల్లో చాలా మంది ప్రాదేశిక స్వప్నంతో నుంచి వచ్చినవారే. ⊗

పై అంశాల దృష్ట్యా నేడు పలు చరిత్రకారులు కె.ఎమ్. మున్షీ, ఆర్.సి. మజుందార్, ఈశ్వరీ ప్రసాద్, సెన్‌గుప్తా మొ|| చరిత్రకారులు సూచించినట్లు ఇది స్వాతంత్ర్య సమరమనుట పొరబాటే.

⊗ ఎ.ఆర్. దేశాయ్ వంటి వారు సంస్థానం పోయిన జమిందారులు, రైతులు కూడ స్వార్థ కోరికతో పోరాడారు.

స్వాతంత్ర్య పోరాటానికి తొలిమెట్టు. జాతీయ పోరాటం వైపుగా భారతీయులు వేసిన తొలి అడుగు 1857 తిరుగుబాటు. (A step towards national struggle). ఏదైనా అశోక్ మెహతా అన్నట్లు

"1857 తిరుగుబాటు ఒక్క సిపాయిల తిరుగుబాటు కన్నా చాలా విస్తృతమైనది. సామాజిక అసంతృప్తం దీని ద్వారా బద్దలు కాగా నాటి వరకూ అణచి ఉన్న అనేక ఇతర శక్తులు దీని ద్వారా వెల్లువెత్తాయి. తద్వారా మొత్తం సామాజిక స్వరూపమే మారిపోయింది. కాని తిరుగుబాటు తాలూకు చాయలు మాత్రం నేటికినీ, మెరుస్తూ మిగిలిపోయాయి."

1857 తిరుగుబాటు స్వభావమేదైనా కాని అది తర్వాతి భారత్ లో జాతీయవాది (సామ్రాజ్యవాదానికి వ్యతిరేకత కు) సామ్రాజ్యవాదం పై "పోరాటాలకు చిహ్నం" గా నిల్చింది. తర్వాతి కాలంలో మన జాతీయోద్యమం లో నాయకులు, ప్రజలు కూడా తిరుగుబాటు కాలం నాటి సాహసోపేతమైన ఘటనల నుంచి స్ఫూర్తి పొందారు. ఆధునిక భారత దేశ చరిత్ర లో 1857 తిరుగుబాటు ఒక గొప్ప మలుపు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కొన్ని ఇతర అభిప్రాయాలు:

“ ఏదేమైనప్పటికీ ఈ పోరాటం ఒక స్థానిక తిరుగుబాటు గా కంటే ఒక జాతీయ పోరాటం గా విస్తరించింది. దాని పరిమాణం, పట్టిన కాలం, వ్యయం, వీటి సంఘటనలు తిరుగుబాటుకు జాతీయ పోరాట స్వభావాన్ని ఇచ్చినవిగా ఆపాదిస్తున్నాయి.”

— [illegible]

“ తిరుగుబాటును ఒక సిపాయిల తిరుగుబాటు గాని, తమ ఆస్తిని, హోదాని తిరిగి పొందేందుకు రాజులు భూస్వాములు చేసిన యత్నంగా గాని, మొగలు సామ్రాజ్యాన్ని పునః స్థాపించడానికి గాని, లేదా రైతుల పోరాటంగా పరిగణించవచ్చు”

— థాంప్సన్ మరియు గారట్
Thompson and Garratt

(1) సిపాయిల పితూరీ — కయె, ట్రెవెలియన్, మార్క్స్, లారెన్స్,
సైకే quote

(2) నాగరిక - అనాగరికుల మధ్య — మార్క్స్ Holmes

(3) జాతి సంఘర్షణ — తెల్లవారికి నల్లవారికి
క్రాంప్టన్ — మెడ్లీ

(4) మతపర ఘర్షణ — LER రీస్
అలెగ్జాండర్ డఫ్ — సామ్రాజ్యతత్వం

(5) ప్ర. భా. స్వా. స. — నార్టన్ డఫ్, మాలిసన్
బెంజమిన్ డిస్రేలీ "National rising" అనడమే కాక V. D. సావర్కర్

(6) మార్క్సిస్టుల వివరణ

→ జాతీయ పోరాటం దిశగా ఓ ముందడుగు
సంకలన చిత్రం — — — మజుందార్, మిశ్రా, నెహ్రూ,
సేన్ వెంట

[illegible] — [illegible]

[illegible]

[illegible] — [illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]

[illegible] "[illegible]" [illegible]

[illegible]

[illegible] ←

[illegible] [illegible]

[illegible]

* 1857 తిరుగుబాటు ప్రాముఖ్యత! * ప్రభావము! *

Impact

1857 తిరుగుబాటు పూర్తిగా అణచివేయబడినప్పటికీ భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను సమూలంగా కుదిపేసిన ఘటన అది. లార్డ్ క్రోమర్

"బ్రిటిష్ వారు 1857 తిరుగుబాటు చరిత్రను చదివి, నేర్చుకొని అంతఃకరణాలలో నిలుపుకోవాలని నా కోరిక. అది పాఠాలనూ, హెచ్చరికలనూ నిండి వుంటుంది" బ్రిటిష్ వారిని ఎంతగా ప్రభావితం చేసిందో అనడం లో తిరుగుబాటు ప్రాముఖ్యత వెల్లడౌతుంది.

తిరుగుబాటు ఫలితంగా భారతీయులను రెచ్చగొట్టే పద్ధతులు, 'విభజించి పాలించు సిద్ధాంతం', స్వదేశీ రాజ్యాలను రక్షణ కవచాలుగా వాడటం, ముఖ్యమైన పరిపాలనా అధికారాలన్నీ బ్రిటిష్ వారి చేతుల్లో కేంద్రీకరించటం వంటి వాటిని కట్టుదిట్టం చేశారు.

1857 తిరుగుబాటు ప్రభావాన్ని కింది విధంగా పరిశీలించవచ్చు.

1) కంపెనీ ఇండియా రాజ్యాలు బ్రిటిష్ సామ్రాజ్ఞికి బదిలీ చేయబడుట :

తిరుగుబాటువలన కంపెనీ పాలనలోని లోపాలను, భారతీయుల అసంతృప్తిని గమనించి 1858 చట్టం చేయబడింది.

① మన దేశంలోని కంపెనీ పాలన రద్దయి భారతదేశ పాలనా బాధ్యతను బ్రిటిష్ సామ్రాజ్ఞి స్వీకరించెను.

② కంపెనీ పాలన అంతమగుటలో లండను ఇండియా సంఘముల, కంపెనీ యజమానుల సంఘము, కంపెనీ నిర్దేశకుల సమితి, బోర్డు ఆఫ్ కంట్రోల్ కూడా రద్దయ్యెను.

③ ఇక మీదట ఇండియాను పాలించుటలో గవర్నర్ జనరల్ గా, స్వదేశీ సంస్థానాధీశులతో వ్యవహరించునప్పుడు రాజప్రతినిధిగా ఒకే వ్యక్తి రెండు హోదాలు నిర్వహించును.

④ భారతదేశ వ్యవహారములను చూచుటకు బ్రిటిష్ మంత్రి మండలిలో భారత రాజ్యమంత్రి అను పదవి సృష్టించబడింది. అతనికి సలహాలిచ్చుటకు 15 మంది సభ్యులుగల "ఇండియా కౌన్సిల్" అను ఒక సలహామండలి ఏర్పాటు చేయబడింది.

~~ఈ~~ మాటల్లో సర్ లెపెల్ గ్రిఫిన్

No need

"బహుశ ఇది అద్భుతమైన సంఘటన. ఎందువలనన ఇటువంటి సంఘటన భారతదేశ చరిత్రలో ~~అంతకు~~ ముందెన్నడూ జరగలేదు. భారతదేశమును కంపెనీ కాలము నుండి తొలగించెను. ఇది అసమర్థమైన, లోపభూయిష్టమైన కంపెనీ ని రద్దు పరచుటయేగాక స్వార్థపూరిత, అభివృద్ధి నిరోధక, వ్యాపారబద్ధమైన వ్యవస్థకు బదులు ~~ఉదారమైనను~~, వివేకవంతమైన పాలనను ప్రసాదించెను" అని వర్ణించారు.

2) భారతీయుల హక్కుల ప్రకటన: విక్టోరియా రాణి ప్రకటన

1858 నవంబరు 1 వ తేదీన అలహాబాదు నందు దర్బారు లో విక్టోరియా మహారాణి ని భారతదేశ సార్వభౌమురాలిగా ప్రకటించి ఆమె ప్రకటన ను చదివెను. అందు భారతీయుల భయాందోళనలను తొలగించుటకై క్రింది ప్రకటనలు చేయబడ్డాయి. ముఖ్యమైనవి

① ఆంగ్లేయులు రాజ్య సంక్రమణ సిద్ధాంతములను, రాజ్య విస్తరణ విధానములను స్వస్తి చెప్పి స్వదేశీ రాజులకు దత్తత నంగీకరించుటకు వారి హక్కులను గుర్తించుటకు గౌరవించుటకు అంగీకరించెను.

② భారతీయులకు మత స్వాతంత్ర్యమీయబడెను.

③ జాతి, మత, కుల వివక్షత లేకుండా భారతీయులందరికి ఉద్యోగావకాశాలకు, ప్రాచీన సంప్రదాయములను పాటించుటకు సమ్మతించెను.

ఇట్లు ఈ ప్రకటన భారతీయులకు భౌతిక ప్రగతి స్వదేశీ రాజుల హక్కుల పరిరక్షణ కల్పించుటచే చరిత్రకారులు ఈ ప్రకటనను "భారతీయుల హక్కుల ప్రకటన" & పిలిచిరి.

3) ఉద్యోగావకాశాలు: రాణి ప్రకటన లోని హామీ ని నెరవేర్చుటకై 1861 లో ఇండియన్ సివిల్ సర్వీసు చట్టాన్ని చేశారు. దీని ప్రకారం ప్రతి ఏటా కాంపిటేటివ్ సివిల్ సర్వీసు ఉద్యోగాలకై లండన్ లో

ప్రత్యేకంగా పాలనా పరిష్కారాలు కలిగించాలా చేస్తున్నప్పుడు.
అయితే పరిష్కార నియమాల్లో లోపాల వలన
విప్లవంలో ఉన్నత పదవులు ఆక్రమించలేక సాధ్యంగా
మార్పుబడ్డారు.

4) <u>సైన్యంలో వచ్చిన మార్పులు</u> : తిరుగుబాటుకు ప్రధాన కారణం సిపాయిలే కాబట్టి సిపాయిల వ్యవస్థీకరణలో పెను మార్పులు చేశారు.

① సిపాయిలు / సైన్యం అనేది "division and counterpoise" అనే నియమం మీద పునర్వ్యవస్థీకరించబడింది.

② (Army Amalgamation Scheme) 1861 లో "సైన్య మిశ్రమం విధానం" కింద కంపెనీ యొక్క యూరోపియన్ సేనల్ని సార్వభౌముని సర్వీసు కు / సేవకు మార్చడం జరిగింది.

③ Linked-battalion scheme కింద భారత్ లోని యూరోపియన్ సేనలు తరచూ ఇంగ్లాండును సందర్శిస్తూ తమ సైన్యాన్ని మెరుగుపరచుకునేందుకు అవకాశం ఇచ్చారు.

④ భారత్ లోని యూరోపియన్ అధికారుల సంఖ్యను 45,000 నుంచి 65,000 కు పెంచారు. అట్లే భారతీయ సిపాయిల సంఖ్యని 2,38,000 నుంచి 1,40,000 కు తగ్గించారు.

⑤ దాదాపుగా అన్ని భారతీయ ఫిరంగి దళాల్ని రద్దు చేశారు.

⑥ బెంగాలు నందు యూరోపియన్ - భారతీయ సైనికుల నిష్పత్తి

1:2 ఉండేట్లు బొంబాయి, మద్రాసులలో 2:5 నిష్పత్తి (81)

1:3 ఉండేట్లు చర్యలు తీసుకున్నారు.

(7) The policy of counterpoise of natives against natives was followed.

(8) సైన్యంలోను, పౌర/దళంలోను ఉన్నత పదవులన్నీ ఆంగ్లేయులకే కేటాయించబడ్డాయి.

(9) బెంగాలు, బొంబాయి, మద్రాసు సైన్యాన్ని వేరుగా/విడివిడిగా ఉంచే పద్ధతి కొనసాగించబడింది.

(10) సైన్యంలో ఉన్నత కులాల వారిని చేర్చుకునే పద్ధతికి స్వస్తి చెప్పారు. ~~ఉత్తర~~ (ప్ర)దేశ్ బ్రాహ్మణులకు బదులుగా గూర్ఖాలను, సిక్కులను, జాట్లు, రాజపుత్రులు మొదలైన వారిని చేర్చుకున్నారు. అలాగే దక్షిణాది వారికి బదులుగా పఠానులను, పంజాబీలను చేర్చుకున్నారు.

(11) సైన్యాన్ని సామాన్య ప్రజల నుండి దూరంగా ఉంచడానికి ప్రయత్నం చేశారు. సాధారణ పౌరులకు కూడా వారిని దూరంగా ఉంచారు.

5) <u>మొగలు వంశం అంతరించుట</u> : రెండవ బహదూర్ షా యొక్క [illegible] మరియు బహిష్కరించబడి రంగూన్ పంపబడెను, ఉద్యమ [illegible] సమయంలో అతని వారసులందరూ హత్య కావించబడుటచే ఢిల్లీ నందు మొగలుల పాలన అంతమయ్యింది.

6) <u>1861 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం</u>: పాలకులకు పాలితులకు మధ్య ఏ విధమైన సంబంధము లేకపోవడం తిరుగుబాటుకు ఒక కారణంగా ఎంచారు. <u>సర్ బార్ట్లే ఫ్రేర్</u> (Bartle Frere) తన నివేదిక యందు లెజిస్లేటివ్ కౌన్సిలు నందు శాసనములను చెయ్యవలసిన అవసరతను నొక్కి చెప్పాడు. దీని ద్వారా ఆంగ్ల పాలకులకు భారతీయుల అభిప్రాయాలు నమ్మకాలు, భావాలు తెలుసుకొనేందుకు వీలు కలిగి అవకాశం ఏర్పడుతుందని భావించారు. [illegible] ఈ విధంగా ప్రాతినిధ్య సంస్థ / వ్యవస్థలకు ఏర్పాటు చేసేందుకు గాను 1861 ఇండియన్ కౌన్సిల్స్ చట్టం ద్వారా కృషి ఆరంభించారు.

Write this point at the end

7) <u>జాతి దురహంకారం</u>: తిరుగుబాటు అనంతరం అది మిక్కిలి భావవిద్వేషాలు మిక్కిలి దురదృష్టకరమైనది. బహుశా తిరుగుబాటు అణచివేత వారసత్వంలో జాతి ద్వేషం అది చెప్పినది అనాగరికులైన భారతీయుల్ని నాగరికుల్ని చేసే బరువైన బాధ్యత తెల్ల దొరలపై వేసుకొని చెబుతూ భారతీయుల్ని బానిసల కంటే దారుణంగా చూడటం చేశారు. [illegible] వలన ఆంగ్లేయులను సుప్రీమసీ [illegible] పెరిగి కించపరుస్తూ భారతీయుల్ని [illegible] కలిగి జాతివిద్వేష మనస్తత్వాలను [illegible] చేసెను. ఇట్లు ఆంగ్లేయ - భారతీయ జాతి విభేదాలతో [illegible] సమరమునకు [illegible]

ప్రధమ పరిపాలన ముఖ్యాంశాలు: అరణ్యంలో ఆక్రమణ

శాశ్వత ప్రభుత్వ

"క్రొత్త ఆదాయ వనరులకు బద్ధులైనందుకు

తిరుగుబాటు తగు ప్రాధాన్య సంఘటనగా సమర్థించెను"

అని చెప్పారు.

8) స్వదేశ సంస్థానాధిపతులు రక్షణ కోటలుగా మార్పులు:

భారత రాజుల యెడల భారత ప్రభుత్వ వైఖరిలో మార్పు చోటు చేసుకున్నది. తిరుగుబాటును అణచుటలో సహాయపడిన మరాఠా, రాజపుత్రులు, సిక్కులు మొ॥ వారికి వారి రాజ్యాలు కొనసాగించబడి గౌరవ బిరుదులు కూడా ఇచ్చారు. ఇప్పుడు వారు భారతదేశ సామ్రాజ్యంలో భాగం, పైగా సార్వభౌమాధికారంలో వారు స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉంటారు. వారి వారసులు గుర్తిస్తూ సనదులు ఇవ్వబడ్డాయి. భారత ప్రభుత్వం తన పై ప్రత్యేక [illegible] పరిపాలన [illegible] స్వదేశీ రాజులపై అధికంగా ఆధారపడజొచ్చింది.

9) ప్రభుత్వ భూమి విధానంలో మార్పులు:

భూస్వాములు జమీందారులు భూస్వాములు తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. ఇది గమనించిన ప్రభుత్వం ఇక మీదట వారి ఎడల ~~[illegible]~~ కల్పించింది. వారికి గౌరవ మెజిస్ట్రేటు కు భద్రత హోదా వచ్చింది. భూస్వాములకు - tenants

కౌలుదార్లు [illegible] మధ్య [illegible] సంబంధాలు

స్వాతం చెప్పింది. పాలేపి వారు ఏకస్వామ్య నాయకులుగా
చూడబడ్డారు. పంజాబు లో భూమి సంస్కరణల
(Punjab settlement) ద్వారా భూములు కోల్పోయిన
భూస్వాములకు నష్ట పరిహారాలు మంజూరు చేయ
బడ్డాయి.

10) పాశ్చాత్యీకరణ విధానంలో మార్పు: బ్రిటిషువారు 1857 కి ముందు మంచి ఉత్సాహంతో నూతన వస్తువులను భారత దేశ భారతీయులకు పాశ్చాత్యీకరణ అందజేశారు. అయితే 1857 తర్వాత బ్రిటిషువారు భారతీయులు పాశ్చాత్యీకరణ పై సంప్రదాయ వాదులు క్రియాశీల ఉద్యమకారులుగా భావించారు. ఫలితంగా వారు బ్రిటిషువారు తర్వాత వారు పట్ల పాశ్చాత్యీకరణ కాకుండా ఆధునీకరణ గాని విడిచిపెట్టి సంప్రదాయ వాదులైన ఉన్నత వర్గాల వారి మద్దతు పొందడానికి ప్రయత్నించారు. భారతీయ సామాజిక, మతాచారాల యందు జోక్యం కల్పించుకోము అని ప్రకటించారు.

11) బ్రిటిషువారు ఫలితంగా భారతదేశం పై లండన్ ప్రభుత్వ బ్రిటీషువారి విదేశ విధానం (ఆ) విదేశాంగ విధానాన్ని సరిహద్దు రాజ్యాలతో వలన బ్రిటిషువారు భారత్ పై బ్రిటిషువారి external policy

ద్వి ద్వైకాంగ విధానం నుంచి internal development
అంతర్గత అభివృద్ధి లోకి మార్పు చెందింది!

12) <u>ఇస్లాం పునరుజ్జీవనానికి విఘాతం</u>: తిరుగుబాటు కు ముందు ఢిల్లీ నందు వృద్ధి చెందుతున్న ఇస్లాం పునరుజ్జీవనానికి తిరుగుబాటు వలన తీవ్ర విఘాతం కలిగింది. సి.ఎఫ్. ఆండ్రూస్ మాటల్లో

"85 సంవత్సర కాలంలో ఢిల్లీ నందలి ఆధ్యాత్మిక జీవనానికి తిరుగుబాటు కలిగించిన విఘాతం గుర్తించటం కష్టం కాదు. ఈ బాంబు దెబ్బ నుంచి ఇస్లాం సాంస్కృతిక పునరుజ్జీవనం ఎప్పటికీ కోలుకోలేక పోయింది."

13) <u>ఆర్థిక దోపిడి</u>: ఈస్టు ఇండియా కంపెనీ (ఈ.ఇ.సి.) రద్దు అయిన తరువాత ఆంగ్లేయులు ఆర్థిక సంస్థలలో భారతదేశానికి వచ్చి వర్తక-వ్యాపారాలను కొనసాగించారు. మన సంపదను కొల్లగొట్టారు. దీంతో భారతదేశం ఆర్థిక దుస్థితి కొంతకాలం పాటు బడుగు దేశమయ్యింది.

14) <u>హిందూ-ముస్లింల వైషమ్యాలు</u>: తిరుగుబాటు కాలంలో హిందూ-ముస్లింలు కలిసి పనిచేసినా, బ్రిటిష్ వారు విభజించి పాలించు విధానాన్ని అవలంబించారు. ఫలితంగా తిరుగుబాటు అనంతరం ముస్లింలను హిందువుల కంటే అధికంగా అణచివేతకు గురి చేశారు. దాంతో ముస్లింలు హిందువుల యెడల ద్వేషభావం మొదలైంది. ఈ విభేదాలు పెరిగి అవకాశాలు

విభజించి - పాలించు విధానం చే మరింత బలపడి చివరకు దేశవిభజన కు కారణం దారితీసింది.

15) <u>కొత్త యుగారంభం</u>: 1857 తిరుగుబాటు ఒక యుగాన్ని ముగించి కొత్తయుగానికి బాటలు వేసింది. యుద్ధాలు భూ ఆక్రమణాల యుగం తిరుగుబాటు తర్వాత ఆర్థిక దోపిడీ యుగానికి నాంది పలికింది. ఆంగ్లేయులకు ఇక వీరు భూస్వామ్య భారతం నుంచి కాక ఎడ్మండు బర్క్, జాన్ స్టువర్ట్ మిల్, బ్రిటీష్ లిబరల్స్ ల భావాల చే ప్రభావితులైన అభ్యుదయ భారతీయుల నుండి "జాతీయ సామ్రాజ్యవాదం" కొత్త సవాలును ఎదుర్కోవలసి వచ్చింది.

16) <u>జాతీయులకు స్ఫూర్తి</u>: 1857 తిరుగుబాటు భారత నాయకులకు ప్రజలకు గొప్ప స్ఫూర్తిని అందించింది. ఆర్.సి. మజుందార్ అన్నట్లు "తిరుగుబాటు వాస్తవ స్వభావం ఏదైనప్పటికీ త్వరలోనే బ్రిటీష్ సామ్రాజ్యం పై భారతీయులు చేసిన సవాలుకు చిహ్నంగా మారింది." బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్న భారతీయుల లాటి జాతీయులకు ఈ తిరుగుబాటు ప్రకాశవంతమైన ఉదాహరణగా నిల్చింది. అందుకే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా భారతీయులు నడిపిన ప్రథమ

జాతీయ స్వాతంత్ర్య సమరంగా పూర్తి కీర్తి లో నిండిపోయింది."

ఏ విప్లవ ప్రభావమైనా తక్షణమే ఉండనవసరం లేదు. ఈ దృష్ట్యా 1857 తిరుగుబాటు పరోక్షంగా భారతీయ జాతీయోద్యమం పై చూపిన ప్రభావం, అందించిన స్ఫూర్తి అమూల్యమైనవి.

అందుకే ఆచార్య శ్రీరామశర్మ

" తిరుగుబాటుతో మన దేశ చరిత్ర లో ఒక యుగము ముగిసి మరియొక నూతన యుగమారంభమయ్యెను," అని అన్నారు.

[illegible]

"[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] "[illegible]

స్వదేశీ సంస్థానాల ప్రజాఉద్యమాలు

బ్రిటిషువారి పాలనలో భారతదేశం మొత్తం మీద అన్ని సంస్థానాల భూభాగం మొత్తం ఉన్నా అది రెండు విభాగాలుగా ఉండేది. గవర్నర్ జనరలు ప్రత్యక్ష పాలనలో ఉండేది (బ్రిటిష్ ఇండియాగా పిలవబడేది). భారతీయ పాలకుల పాలనలో ఉండే స్వదేశీ సంస్థానాలు (ప్రిన్సిలీ స్టేట్స్) రెండవ వర్గం. వాస్తవానికి బ్రిటిషువాళ్ళు తమ రాజకీయ నియంత్రణను రెసిడెంట్ ద్వారా సంస్థానాల్లో కూడా తమ ~~[illegible]~~ కలిగి ఉండేవారు. ~~[illegible]~~

సంస్థానాల్లో అధికారమంతా రాజు చేతుల్లో ఉండడం చేత పాలన నియంతృత్వం అని చెప్పవచ్చు. సంస్థానాలు చాలా వరకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి ఉండేవి. జవహర్లాల్ నెహ్రూ మాటల్లో చెప్పాలంటే సంస్థానాలు "అసమర్థత & ప్రగతి నిరోధకత కి కేంద్రాలు" "Sinks of reaction and incompetence".

సంస్థానాల్లో రాజకీయ చైతన్యం

బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం లో జాతీయ ఉద్యమం [illegible] ... అహింసాత్మక జాతీయవాదం వేగం పుంజుకుంది. [illegible] తోపాటే / విప్లవాత్మక జాతీయవాదం / తీవ్రవాద జాతీయవాదం కూడా వృద్ధి చెందింది. [illegible] ప్రభుత్వ లోని [illegible] ఆధిపత్య [illegible]

పలువురు ~~ఉదారవాద కాంగ్రెసువాదులు~~ సంస్థానాల్లో తలదాచుకున్నారు. సంస్థానాల్లోని ప్రజల్లో రాజకీయ చైతన్యానికి వీరే కేంద్ర బిందువులయ్యారు. వీరితో పాటు ఖిలాఫత్ ఉద్యమం, 1920-22 లలో జరిగిన సహాయ నిరాకరణ ~~ఉద్యమాలు~~ రాజకీయ స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి గాను స్వదేశీ సంస్థానాల ప్రజలు ఉద్యమాలను చేశారు. ఫలితంగా హైదరాబాదు, మైసూరు, బరోడా, కథియవాడ్, దక్కన్, ఇండోర్, నవానగర్ లలో ప్రజా మండళ్లు (States' People's Conferences) ఏర్పాటు చేయబడ్డాయి. వీటన్నిటిని ఏకం చేస్తూ 1927 లో అఖిల భారత సంస్థానాల ప్రజా మండలి (All India States' Peoples Conference) ఏర్పడింది. ఇది బొంబాయి లో తొలి సమావేశం జరిపింది.

సంస్థానాల ప్రజా ఉద్యమం — కాంగ్రెసు వైఖరి :

ప్రాతినిధ్య ప్రభుత్వం కోసం లేదా జరిపే పోరాటంలో సహాయం / చేయూతల కోసం ఎ.ఐ.ఎస్.పి.సి. నేతలైన బల్వంతరాయ్ మెహతా, మాణిక్యలాల్ కొఠారి మొదలగు వారు

వాదులు చేస్తారు. చట్టబద్ధంగా ప్రతి స్వాతంత్ర్య

వైపు వాది నాళ్ళకు (ప్రజలు ఇండియా ప్రాంతాలలోనివారికి

సంస్థానాలు ప్రజా ఉద్యమాలను ప్రోత్సహించి పెట్టటం

కూడదని కాంగ్రెసు మొదట్లో భావించింది.

అయితే 1920 నాగపూరు సమావేశంలో సంస్థానాల

(1) ప్రజలు తమ ప్రజల పూర్తి బాధ్యతాయుత

ప్రభుత్వాన్ని ఏర్పాటు తీర్మానం చేసింది. నాటి

నుండి (2) సంస్థానాల వారు కాంగ్రెసు సభ్యులు కావచ్చును,

కాని వారు సంస్థానాల్లో తేవడానికి రాజకీయ

ఉద్యమాలు తమ (3) వ్యక్తిగత హోదాలతో, స్థానిక

రాజకీయ సంఘ ఆధ్వర్యంలో కొనసాగించాలి

కాంగ్రెసు పేరు మీద చేయకూడదని చెప్పింది.

1927 లో కాంగ్రెసు 1920 తీర్మానాన్ని మరలా

ఆమోదించింది. 1929 లో కాంగ్రెసు అధ్యక్షోపన్యాసం

చేస్తూ జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థానాల ప్రజలు

ఒకే భారతదేశం నుంచి వేరుపడి జీవించలేరని'

చెప్పారు.

(Federal Assembly) కేంద్ర దిగువ సభ మరియు

(Council of State) ఎగువ సభ ఇలా

ప్రజా ప్రతినిధులకై జరిపిన ఉద్యమం :

ప్రజలు మొదట నుంచి సంస్థానాల్లో

తమ రక్షణకై కదలాలని వాదిస్తున్నారు. 1935 లో సమాఖ్య ప్రభుత్వం ఏర్పరుస్తున్నట్లు చెప్పి కేంద్ర శాసనసభ లోని దిగువ సభ, ఎగువ సభల్లోను సంస్థానాలకు ప్రాతినిధ్యం కల్పించారు. అయితే బ్రిటిష్ ఇండియా ప్రతినిధుల్ని ప్రజలు ఎన్నుకొంటే, సంస్థానాల ప్రతినిధుల్ని మాత్రం సంస్థానాధీశులు నియమిస్తారు. జాతీయ కాంగ్రెసు, ఎ.ఐ.ఎస్.పి.సి.లు ఇందులోని సామ్రాజ్యవాద లక్షణాన్ని పసిగట్టి సంస్థానాల ప్రతినిధుల్ని సైతం ప్రజలే ఎన్నుకోవాలని పట్టుబట్టారు. దాంతో ఆగ్రహులు సంస్థానాధీశులు అసలు సమాఖ్యలోనే చేరబోము అన్నారు. అందుకే అఖిల భారత సమాఖ్య అవతరించలేదు.

సంస్థానాలలోని నిర్బంధ, ఉద్యమాలు - సంస్థానాధీశుల ప్రతిస్పందన:

1935 భా.ప్ర.చ. ప్రకారం ప్రావిన్సులకు ఎన్నికలు జరిగి 1936-37 లలో కాంగ్రెసు పది ప్రావిన్సులలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. ఈ సంఘటన సంస్థానాల ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఫలితంగా 1938-39 లలో చాలా సంస్థానాల్లో ప్రజామండళ్లు

సామూహికంగా వెలిశాయి. రాజ్‌కోట్,
జైపూర్, పాటియాలా, హైదరాబాదు, మైసూరు,
ట్రావెన్‌కూరు, ఒరిస్సా, కశ్మీర్-కాశ్మీరు అనేకర
సంస్థానాల్లో రాజకీయ కార్యకలాపాలు పుంజుకున్నాయి.
మొట్టమొదటి సారిగా, సంస్థానాల్లోని ప్రజా చైతన్యాన్ని
గుర్తించిన కాంగ్రెసు 1938 హరిపుర సభ లో కాంగ్రెసు
ఆశయమైన 'పూర్ణ స్వరాజ్' కేవలం బ్రిటిష్ ఇండియా
కే గాక స్వదేశ సంస్థానాలకు కూడా వర్తించునని
ప్రకటించింది.

1939 ప్రాంతంలో 'కథియవాడ్ రాజకీయ
పరిషత్' ఆధ్వర్యాన రాజ్‌కోట్ (1) నందు ప్రాతినిధ్య
ప్రభుత్వం కోసం ఉద్యమం / సత్యాగ్రహం జరుపబడింది.
ఇది పైకి విఫలమైనట్లు కనిపించినా సంస్థానాల ప్రజల్లో
(ముఖ్యంగా పశ్చిమ భారతం లో) శక్తివంతమైన రాజకీయ
చైతన్యాన్ని కలిగించింది.

మైసూరు లో (2) బాధ్యతాయుత ప్రభుత్వం కోసం,
ప్రజామండలి ని చట్టబద్ధంగా గుర్తించేందుకు గాను
ఎ.ఐ.ఎస్.పి.సి. ఒక ప్రజా ఉద్యమాన్ని నడిపింది.
30 మంది
కోలార్ జిల్లాలో జరిగిన పోలీసు కాల్పుల్లో
మరణించారు. సర్దార్ పటేల్ మధ్యవర్తిత్వం ద్వారా
మైసూరు దివాను ~~[illegible]~~ మిర్జా ఇస్మాయిల్ తో
(Compromise)
కాంగ్రెసు ను గుర్తించే విధంగా ఒక ~~[illegible]~~ రాజీ కి

రావడం జరిగింది. అయితే [illegible] ఆయా చోట్ల ఒప్పందం [illegible] ఉదారత కావడం వలన 1939 సెప్టెంబరులో ఉద్యమం మళ్లీ ప్రారంభమయ్యింది.

ఢెంకనాల్ (Dhenkanal), తాల్చేర్, నీలగిరి, రాన్‌పూర్ (ఒరిస్సా) మొ॥ సంస్థానాల్లో పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఇక్కడ (3) ఆదివాసులు తమ పిల్లలు, బాలలతో ఎదురు తిరగా ఆధ్వర్యంలో సైన్యంతో సంస్థానాల అధికారులు వారిని క్రూరంగా అణచివేశారు.

(4) దక్షిణాన ఉన్న ట్రావెన్‌కోర్, కొచ్చిన్ సంస్థానాల ప్రభుత్వాలు [illegible] [illegible] నడిపిన ప్రజాఉద్యమాల్ని ఎదుర్కొన్నారు. 1938 లో "వారమపట్టి యువజన సమితి" ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నడపబడింది. దీంతో ప్రభుత్వం యువజన సమితి ని బహిష్కరించి సభలు సమావేశాలు, ప్రదర్శనలను నిషేధించింది. అయినప్పటికీ వందల మంది సత్యాగ్రహులు ట్రావెన్‌కోర్ చేరుకున్నారు. ఉద్యమానికి వ్యతిరేకంగా జరిగిన పోలీసు కాల్పుల్లో నాయకుడైన పాండ్యన్ చంపబడగా మరో కమ్యూనిస్టు నాయకుడు పి.కె. గోపాలన్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రజల మీద పోలీసుల దమనకాండ కొనసాగుతూనే ఉంది.

1939 ఫిబ్రవరి లో జరిగిన లూధియానా లో జరిగిన అఖిల భారత ప్రజా మండలుల సమావేశం (ఎ.ఐ.ఎస్.పి.సి.) కు నెహ్రూ అధ్యక్షత వహించాడు. ఆ సందర్భంగా నెహ్రూ "స్వదేశీ సంస్థానాల ప్రజల స్వాతంత్ర్య విషయం వేరైనదే, అయినా అది అంతకన్నా పెద్దదయిన భారత స్వాతంత్ర్యం లో భాగం మాత్రమే" అని చెప్పాడు.

ఇలాంటి ప్రాతినిధ్య ప్రభుత్వం కోసం, తదితర హక్కుల కోసం ప్రజలు జరిపే ఉద్యమాల పై సంస్థానాధీశులు విద్వేషభావం ఉండేది. వారు తమ తమ సంస్థానాల్లోని రాజకీయ సంస్థల్ని గుర్తించేందుకు నిరాకరించేవారు. మైసూరు మహారాజు దివాను నిఖిల మైసూరు మహాసభ ప్రతినిధులతో కలవడానికి కూడా విముఖత చూపాడు. ప్రజా ఉద్యమాల మీద సాయుధ బలంతో తీవ్రంగా సంస్థానాధీశులు వాటిని భయభ్రాంతులను గావించి క్రూరంగా అణచివేసేవారు.

రెండవ ప్రపంచయుద్ధం, సంస్థానాల ప్రజా ఉద్యమం:

రెండవ ప్రపంచయుద్ధం లో భారత స్వాతంత్ర్య సమరం నూతన మలుపు తిరిగింది. ప్రావిన్సుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 1939 అక్టోబరు లో

రాజకీయంగానూ చేసిన భారతీయుల సమర్థత
తేటపడగా భారతదేశాన్ని యుద్ధంలో దింపడాన్ని
అవి వ్యతిరేకించాయి. బ్రిటిష్ వారి యుద్ధ
ఆదర్శాలను ప్రకటించాల్సిందిగా కాంగ్రెస్ కోరింది.
అయితే భారతీయులకు - బ్రిటిష్ సామ్రాజ్యవాదులకూ
నడుమ సంప్రదింపులు విఫలం చెందాయి. దాంతో
కాంగ్రెస్ 1942 లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని
ఆరంభించింది. బ్రిటిష్ ఇండియా ప్రజలతో, సంస్థానాల
ప్రజలనూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడమని
పిలుపునిచ్చింది. నాటి నుంచీ స్వదేశీ సంస్థానాల
ప్రజలు అధికారికంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో
భాగస్వాములయ్యారు. దాంతో పాటూనే అటు
సంస్థానాల్లోని ప్రజా మండళ్ళు తమ
బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఇవ్వాల్సిందిగా
ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి.

1947 భారత స్వాతంత్ర్య చట్టం
లో బ్రిటిష్ ఇండియా లాగానే
స్వదేశీ సంస్థానాలపైన కూడా బ్రిటిష్ రాజరిక
సార్వభౌమత్వం పోతుంది. బ్రిటిష్ సామ్రాజ్య
- మొదటిది కి సంస్థానాల రాజులకు ముఖ్య

జరిగిన ఒప్పందాలు ఇక [illegible] లా ఉండవు. (97)

(1947 ఆగస్టు 15) ఈ విధంగా స్వదేశీ సంస్థానాలు చట్టబద్ధంగా స్వతంత్రత పొందాయి. సంస్థానాల ప్రజలు బ్రిటిషు ఇండియా ప్రజల వలెనే స్వేచ్ఛా ఊపిరి పీల్చుకున్నారు.

అయితే 1947 జూన్ 3, మౌంట్‌బాటెన్ పథకం ను అనుసరించి సంస్థానాలు భారత్‌లో గానీ పాకిస్తాన్ లో గానీ విలీనమయ్యేందుకు వీలు/స్వాతంత్ర్యం ఇచ్చారు. భారత కాంగ్రెస్ ప్రభుత్వం, సర్దార్ పటేల్ కృషి ఫలితంగా సంస్థానాధీశుల్ని ఒప్పించి, దౌత్యపరమైన ఒత్తిడి ద్వారానూ, బలం ద్వారానూ 1947 చివరికల్లా దాదాపు సంస్థానాధీశులందర్నీ భారత యూనియన్ లో విలీనం చేశారు. అయితే జునాగఢ్, హైదరాబాదులు మాత్రం 1948 లో విలీన పత్రాలపై సంతకం చేశాయి.

1956 లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం కింద భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు లో పలు సంస్థానాలు పక్కనే ఉన్న భారతయూనియన్ రాష్ట్రాలలో కలుపబడ్డాయి. సంస్థానాల ప్రజలు భారత స్రవంతి లో భాగమయ్యారు.

Gist

బ్రిటిష్ ఇండియాలో స్వదేశీ (సంస్థానాలు) అంటే ?

స్వదేశ సంస్థానాల పరిస్థితి, వైఖరి, అభిప్రాయం

- జాతీయవాదులు స్వ. సం. ల్లో తలదూర్చకూడదు వారిచే సంస్థా ప్రజ ల్లో రాజకీయ చైతన్యం --- 1927 AISPC
- సంస్థానాల ప్రజా ఉద్యమం - కాంగ్రెస్ వైఖరి — మొదట ఉదాసీనత / 1920 లో / 1927 లో / 1929 లో

అఖిల భారత సమాఖ్య [illegible]

శాసనసభ ల్లో స్వ. సం. నుండి ఎన్నికైన ప్రతినిధులతో ప్రయత్నించడం

- సంస్థానాలలో స్థానిక ఉద్యమాలు — సంస్థానాధీశుల ప్రతిస్పందన

1938 హరిపుర కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్, సంస్థా కూడా వర్తి

1) రాజ్‌కోట్ 2) మైసూరు 3) ధేనకనాల్, టాల్చేర్, నీలగిరి, రణపూర్

4) ట్రావెన్‌కోర్, కొచ్చిన్

- 1939 ఫిబ్రవరి లుధియానా AISPC నెహ్రూ ---
- సంస్థానాధీశులకు ప్రజా ఉద్యమాలపై ద్వేషం --- అణచివేతకై
- WW II - సంస్థా. ఉద్యమాలు

క్విట్ ఇండియా... అధికారికంగా సంస్థా ప్రజలు భారత. స్వా. ఉ. లో భాగమయ్యారు.

- 1947 భారత స్వాతంత్ర్య చట్టం

1947 June 3 మౌంట్‌బాటన్ ప్రణాళిక

1956 భాషా ప్రయుక్త రాష్ట్రాలు

1939 రాజ్‌కోట్ ఠాకూర్. రాజా. పై ప్రజా ఉద్యమం - గాంధీ నిరాహారం

1939 మైసూర్ ... కాల్పులు .. పటేల్ రాజీ -- పునః ప్రారంభం

short ans: ఆంగ్లేయుల భారత ఆక్రమణ గురించి స్థూలంగా రెండు సిద్ధాంతాలున్నాయి. మొదటిది జాన్ సీలే [John Seeley] చెప్పాడు. అతని దృష్టిలో ఆంగ్లేయులు 'నిద్రలో, అనుకోకుండా, అస్పష్టంగా' భారత ను ఆక్రమించడం జరిగింది. భారత ఆక్రమణ అచేతన అవస్థలో జరిగిందని సీలే అభిప్రాయం. ("in a fit of absent-mindedness") ఈ సిద్ధాంతం ప్రకారం ఆంగ్లేయులు కేవలం వర్తక-వాణిజ్యాల కోసమే భారత్ కు వచ్చారు, వారికి నిర్దిష్టమైన రాజకీయ ఆశయాలు లేవు. వారు ఏ విధమైన భూభాగాలను కోరుకోలేదు. వారి లాభాలను యుద్ధాల కోసం దుర్వినియోగపరచాలని కూడా వారి ఇష్టం లేదు. అయితే వారు క్రమ(ప్ర)మేయం లేకుండానే భారత రాజకీయ సమస్యలలోకి లాగబడ్డారు. తమ అభిమతం లేకుండా భూభాగాల్ని ఆక్రమించుకున్నారు. అయితే రెండవ సిద్ధాంతం ప్రకారం ఆంగ్లేయులు భూభాగం తర్వాత భూభాగాన్ని ఆక్రమిస్తూ ఒక రక్షణాత్మకమైన, సుస్థిరమైన సామ్రాజ్యానికి పునాదులు వేయాలన్న పథకం ప్రకారం భారత్ కు వచ్చారు. వారు తమ పథకాన్ని కొంచెం కొంచెం గా అమలు జరిపారు. ఈ సిద్ధాంతవాదులు

ఆంగ్లేయులు చెప్పే శాంతి వచనాల్ని, రాజకీయ తటస్థతను నాసిరకం ప్రచారం గా, వారి విమర్శలని వైరుధ్యాల ను చేసేందుకు సృష్టించిన మాయ మాటలు గా చెప్పారు.

ఈ రెండు సిద్ధాంతాల్లోనూ ఆర్థికయుక్తి చోటు చేసుకుంది. ఆరంభదశల్లో భారత ఆక్రమణ ఆకస్మికంగానే జరిగినా తర్వాతి దశల్లో భారతసామ్రాజ్య నిర్మాణం లో ఉన్న బ్రిటిష్ వ్యాపారుల్ని, బ్రిటిష్ రాజకీయ వేత్తలనూ భారతదేశంలోని ఆర్థిక లాభాలు ఉత్సాహపరిచిందని చెప్పడం సమంజసం గా ఉంటుంది.

ఆరంభంలో తూర్పు దేశాలతో దినుసుల (spices) వ్యాపారం ద్వారా వచ్చే అపారమైన లాభాలు వారిని ఆకర్షించింది. ఇదే ఆసక్తి వ హాలెండ్, ఫ్రాన్సు, ఇతర పాశ్చాత్య దేశాలు కూడా కనబర్చాయి. అయితే ఆంగ్ల వ్యాపారుల్ని ఆంగ్ల ప్రభుత్వం అనుసరించింది. ఆంగ్లేయుల భారత ఆక్రమణ దాదాపు ఓ శతాబ్దకాలం పొడవునా విస్తరించింది. (1) త్వరితమైన లాభాలు, (2) సైనికాధికారుల వ్యక్తిగత లాభాలు, (3) గవర్నర్లు - గవర్నర్-జనరల్ ల సామర్థ్యాలు, (4) క్రమానుగత స్వదేశ రాజకీయాల పరిణామాలు, (5) జాతి అహంకారం మొ॥

పరిస్థితులు, ఇతర విస్తరణ కారణాలు కలిసి ఆంగ్లేయుల భారతదేశ ఆక్రమణకు దోహదం చేశాయి.

కొన్నిసార్లు ఆంగ్లేయులు కుట్రపూరితంగానూ, మరికొన్నిసార్లు బలహీన రాజులను బలవంతంగానైనా మైసూరు, మరాఠా రాజుల దాడుల నుంచి రక్షిస్తామని యుద్ధాలు చేశారు. లార్డ్ వెల్లస్లీ సైన్యసహకార పద్ధతిని విస్తృతంగా / అధికంగా వినియోగించి భారత్ లో ఆంగ్ల డొమినియన్స్ ను విస్తరింపజేశాడు. ఇది రష్యన్ల ఫ్రెంచివారి సామ్రాజ్యవాద ప్రభావాలకు ప్రతిగా చేసినట్టి చర్య. 1798 నుంచి 1818 మధ్య ఆంగ్లేయుల చర్యలన్నీ / ప్రాంతాలన్నీ పూర్తిగా చేతివశంగా సామ్రాజ్యవాదవిధానంలో ముడిపడినవే. లార్డ్ హేస్టింగ్స్ వెల్లస్లీ విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాడు. అతడు భారతదేశాన్ని ఆక్రమిత రాజ్యంగానే చూశాడు గాని లేదా రాజ్యంగా / లభించిన పొందిన రాజ్యంగా చూడలేదు. (He treated India as a conquered rather than an acquired country) నాటి నుంచి ఆంగ్లేయులు ఒక నిర్దిష్ట పథకం ప్రకారం భారతదేశం మొత్తాన్ని ఇంకా చెప్పాలంటే ఇప్పటి సరిహద్దు ఇరుగుపొరుగు

~~రాష్ట్రాలను కూడా కలుపుకోవడానికి కృషి చేశారు. లార్డ్ డల్హౌసీ కాలంలో ఉద్భవించినవంటి గవర్నర్ - జనరల్ ఇది భారతీయ రాజ్యాలను లక్ష్యదాయకమైన ఆంగ్లేయుల పాలనలోకి తెచ్చేందుకు గాను ఆక్రమించి చేశారు.~~

స్థూలంగా చెప్పాలంటే ఆంగ్లేయుల భారతీయ ఆక్రమణ, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలు తమ వర్తకం కోసం వలసల కోసం ఏర్పడిన చొరబడటం అనే ప్రపంచ రాజకీయ దశలో అంతర్భాగం.

సహాయ నిరాకరణోద్యమం – సాంఘిక కూర్పు

సహాయనిరాకరణోద్యమంలో ఆయా వర్గాల వారు ఏయే స్థాయుల్లో పాలు పంచుకున్నారు.

1) మొదట్లో ఉన్నత మధ్యతరగతి వారికి హోదాల త్యాగం కోసం చేసిన విజ్ఞప్తులు పెద్దగా ఫలితాన్నివ్వలేదు. మొత్తం 5186 బిరుదుల్లో కేవలం 24 మాత్రమే తిరిగి ఇచ్చి వేయబడ్డాయి. న్యాయవాదుల్లో కేవలం 180 మంది మాత్రమే మార్చి, 1921 నాటికి తమ వృత్తిని వదిలివేశారు.

2) నవంబరు, 1920 ఎన్నికలలో పోలింగు చాలా తక్కువగా నమోదయ్యింది. బొంబాయి నగరంలో 8% లాహోరులో 5% ఓటింగ్ శాతం. అయితే మొత్తం 637 స్థానాల్లో 6 తప్ప తక్కిన వాటన్నింటిలో అభ్యర్థులు నిలబడ్డారు. కొన్నింటిలో పదికి ప్రత్యర్థిని కలిగించలేకపోయారు.

3) విద్యారంగంలో బహిష్కరణ బాగా విజయవంతమైంది. ముఖ్యంగా బెంగాల్లో. సెలెక్ట్ 20 మంది ఉపాధ్యాయులు రాజీనామాలు ఏప్రిల్ 1921 వరకూ ఇచ్చారు. మొత్తం 1,03,107 విద్యార్థులలో 11,157 విద్యార్థులు ప్రభుత్వ / ప్రభుత్వ సహాయ విద్యాసంస్థలను బహిష్కరించారు. అయితే ఈ బహిష్కరణ వివిధ స్థాయిలో

అది కూడా ఉంది. ప్రాథమిక పాఠశాలల స్థాయిలో నామ మాత్రమయ్యింది.

4) విదేశీ బహిష్కరణ బాగా విజయవంతమైంది. విదేశీ వస్త్రాల దిగుమతుల విలువ 1920-21 లో రూ. 102 కోట్లు ఉన్నదల్లా 1921-22 లో రూ. 51 కోట్లకి పడిపోయింది. పికెటింగ్ ముఖ్య సాధనం గా కనసాగా దానితో పాటు వ్యాపారులు కొంతకాలం పాటు విదేశీ వస్త్రానికి ఆర్డర్లు ఇవ్వరాదని ప్రతిజ్ఞ చేయడం, ఉద్యమంలో చేరి ప్రాంతాలు వారి మండలను ముట్టుకోరాదని నిర్ణయించటం చేశారు. ఈ సందర్భాల్లో ఉద్యమాన్ని బలపరిచాయి.

5) కాంగ్రెస్ కు నిధులు అందించటం లో కూడా వ్యాపారవర్గాలే ముందున్నది. 1920 లో ఎ.ఐ.సి.సి. నిధుల శేషం రూ. 43,000 మాత్రమే. 1921 - 1923 మధ్య కాలంలో ఉద్యమ స్ఫూర్తి లో రూ. 130 లక్షలకు మించి చందా వసూలు చేయగా తిలక్ స్వరాజ్య నిధి లో రూ. 37½ లక్షలు ఒక్క బొంబాయి నగరం నుంచే అందాయి. కాంగ్రెస్ కు లభిస్తున్న ఈ వ్యాపార వర్గ మద్దతు తో బెదిరిన ప్రభుత్వం 1921 లో ఫిస్కల్ కమీషన్ ను నియమించి పరిశ్రమలకు టారిఫ్ రక్షణ కల్పించే విషయమై ఆలోచిస్తానంది. అయితే

ఇంకా ప్రముఖ వ్యాపారస్తులు పురుషోత్తమ దాస్ ఠాకూర్,
జమ్నాదాస్ ద్వారకాదాస్, కావాస్జీ జహంగీర్, ఫిరోజ్ సేత్నా
సెతల్వాడ్ మొ॥ ఉద్యమాన్ని వ్యతిరేకించి
1920 లో (Anti-Non Cooperation Association)
సహాయనిరాకరణోద్యమ వ్యతిరేక సంస్థ ను స్థాపించారు.

6) స్వదేశీ పిలుపు వలన భారతీయ బట్టల పరిశ్రమ తప్పక లాభం పొందింది. అయితే కార్మిక విప్లవాల భయం చేత వ్యాపారుల వలె ముందుకు రాలేక పారిశ్రామికవేత్తలు ఉద్యమాన్ని పూర్తిగా సమర్థించలేదు.

7) బెంగాల్ లో జౌళి ఉత్పత్తులు తగ్గించాలని కార్మికుల పనిదినాలు తగ్గించివేశారు పారిశ్రామికులు. దానికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమాలు జరిపారు. వారికి కాంగ్రెస్ మద్దతు లభించింది. డిసెంబరు, 1921 లో ఝరియా లో జరిగిన కాంగ్రెస్ సభ కు చెప్పుకోదగిన సంఖ్యలో వాస్తవ కార్మికులు హాజరయ్యారు. అనుమానాస్పదంగా తర్వాతి కాంగ్రెస్ సభల్లో వారి హాజరు కన్పించదు.

8) సమ్మెలు సహాయనిరాకరణోద్యమంలో భాగం కాదని గాంధీ గారు చెప్పినా, బెంగాలు,

మద్రాసు మొ॥ ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెసు నాయకులు ఉత్సాహంగా ఈ సమ్మెల్లో పాల్గొన్నారు.

9) ఉద్యమంలో రైతులకు అగ్రస్థానం ఇచ్చారు.

గాంధీజీ గ్రామపునర్నిర్మాణ చర్యల ద్వారా రైతాంగాన్ని జాగృత పర్చేందుకు ప్రయత్నించారు.

10) హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రాధాన్యం చేశారు

అనేక మంది ముస్లింలు ముఖ్యంగా సామాన్య ముస్లిం ప్రజానీకం ఉద్యమంలో పాల్గొనటం విశేషం, ఉద్యమానికి విశాలమైన జాతీయ స్వభావాన్ని ఇచ్చిన అంశమిది.

11) మద్యపాన వ్యతిరేక కార్యక్రమం లో క్రింది కులాల వారికి "సంస్కృతీకరణ" అను ప్రక్రియ ప్రారంభించింది. తద్వారా సాంఘిక స్థాయి పెంచుకోవచ్చునన్న ఆశ లో ఈ కార్యక్రమాన్ని వారు విజయవంతం చేశారు.

12) అస్పృశ్యతా నివారణ ధ్యేయం ఇంకా చాలా దూరం లోనే ఉన్నప్పటికీ ఆ వర్గాలల్లో అంతర్ రాజకీయ చైతన్యానికి, ఈ సమస్య పట్ల చైతన్యానికి ఉద్యమం తోడ్పడింది.

సదా ఉద్యమ నిర్మాణం లక్ష్యం
భూమిని ఏకం చేయడం, వివిధ తరగతుల
మధ్య ఉన్న వైరుధ్యాలను తొలగించి అన్ని వర్గాల
వారి మధ్య సామరస్యం సాధించడం. అందుకే
గాంధీజీ తన హైదరాబాద్ ఉపన్యాసంలో
భూస్వాములకీ, కౌలుదార్లకీ మధ్య ఘర్షణకి
దారితీసే ఏ చర్యనీ సమర్థించనన్నారు. పైగా
కౌలుదార్లు భూస్వాములకి వ్యతిరేకంగా ఉద్యమం
ఉధృతం చేస్తే బాధలు అనుభవించటమే మేలని ఎందుకంటే
మనమంతా కలిసి ఎదిరించాల్సిన పెద్ద భూస్వామి
ప్రభుత్వమని చెప్పారు. భూస్వాముల్ని మన
నేస్తాలుగా మార్చుకోవడమే మనకు మంచిదని గుర్తుంచు
కోవాలన్నారు.

(*) 1921 లో స్వర్ణ దేవాలయపు (నిధి) (ట్రెజరీ) తాళం చెవులను
బ్రిటిషు అధికారులకు ఇవ్వడానికి నిరాకరించగా ప్రత్యక్ష పోరాటం
గా మారి దాదాపు 15,500 మంది సిక్కులు అరెస్టయ్యారు.
~~ఈ~~ సమయంలోనే స.ని.ఉ కూడా ఉచ్ఛస్థితి లో ఉండడం లో
బ్రిటిషు వారు వెనక్కి తగ్గి తాళంచెవుల్ని ~~అందజేయడమే గాక~~
Jan 1922 నాటికల్లా ఖైదీలను విడుదల చేశారు.

చౌరీ-చౌరా సంఘటన [illegible]
[illegible] 18000 మంది [illegible] 11 నెలల పాటు [illegible]
[illegible] అనే [illegible]
లో [illegible]
[illegible]

భూమిశిస్తు చెల్లించకుండా ఉద్యమం కూడా
బలమైన ఉద్యమంగా ఈ కాలంలో Dec 1921 నుండి
ఫిబ్రవరి 1922 వరకు సాగింది. [illegible]
[illegible] ఉద్యమం [illegible]
నడిపారు.

స.ని.ఉ గుంటూరు వద్ద పన్ను [illegible]
[illegible] పెదనందిపాడు లో [illegible],
రాజమండ్రి వద్ద [illegible]
[illegible] ఉద్యమం [illegible]
[illegible] 14.7 లక్షలు [illegible]
[illegible] (Jan 1922 నెలకు) [illegible]
ఆంధ్రలో 1921-22 కాలంలో [illegible]
[illegible], గుంటూరు వద్ద [illegible]
[illegible] అటవీ సంపద [illegible]
[illegible] 'అటవీ సత్యాగ్రహం'

సహాయ నిరాకరణోద్యమం - [illegible] వివిధ ప్రాంతాల్లో ఉద్యమ వైరుధ్యాలు

స.ని.ఉ. యొక్క పలు కోణాలు, వైరుధ్యాలు సరిగ్గా అర్థం చేసుకోవాలంటే ఉద్యమాన్ని ప్రాంతీయ, స్థానిక స్థాయిల్లో అధ్యయనం చేయాలి.

1) పంజాబు: లాహోరు లో విద్యార్థులు లజపతిరాయ్ చే స్ఫూర్తి పొంది 1921 లో చేసిన బహిష్కరణాల వలన ఉద్యమం చాలగానే ఆరంభింపబడింది. అయితే, 1919 లో జలియన్‌వాలా బాగ్ వారి తీవ్ర అణచివేత వారి జ్ఞాపకాల్లో ఇంకా తాజాగా ఉండటం చేత నగరాల్లో ఉద్యమం బలహీనం గా ఉన్నది.

అయితే పంజాబు లోని అకాలీ ఉద్యమం ఆరంభంలో స్వతంత్ర మతసంస్కరణ ఉద్యమంగానే ఉన్నా క్రమంగా అది స.ని.ఉ. తో ప్రభావం పొందింది ⊕, ఇందులో అధికులు జాట్ సిక్కు రైతులే. శిరోమణి గురుద్వారా ప్రబంధ కమిటీ అహింసా పద్ధతులతో బడి ఉండగా బబ్బర్ అకాలీ (కిషన్ సింగ్, మోతా సింగులు నాయకులుగా) మొదట పన్నుల నిరాకరణోద్యమానికి పిలుపు ఇవ్వడం తర్వాత ఉగ్రవాద చర్యలకు (పూనుకోవడం) పాల్పడటం చేసింది.

X [1925 లో ఎస్.జి.పి.సి ఆధీనం లోకి

గురుద్వారాలు చేర్చబడేంతవరకూ ఈ ఉద్యమం
కొనసాగింది. అయితే 1922 తర్వాత విస్తృత
జాతీయ ఉద్యమం నుంచి ఇది సంబంధం
తెల్పుకుంది.] X

2) రాజస్థాను: ఇక్కడి భూస్వామ్య సంస్థానాలలో
చెలరేగిన [illegible] శక్తివంతమైన రైతుల
ఉద్యమాలు తర్వాతి కాలంలో నగర జాతీయవాదుల
వాటిలో ప్రవేశించారు. మేవార్ లోని బిజోలియా
ఉద్యమం 1922 లో కొంతవరకూ విజయం సాధించింది.
మహారాణా యొక్క
1921 లో ఉదయపూర్, ఖలిసా భూముల్లోని ప్రజలు,
జాగీర్దార్ & వ్యాపకంగా రైతులు [illegible]
1921-22 లో భిల్ గిరిజనులు మోతీలాల్ తేజావత్
నాయకత్వంలో జరిపిన ఉద్యమం కొంత హింసామార్గాన్ని
పట్టింది. 1921 లో మియోలు [illegible]
గుర్గావ్ జిల్లాలోని ఒక [illegible] ముట్టడించి
[illegible] (బ్రిటిష్ ఇండియాలోని [illegible])

3) గుజరాత్: ప్రత్యేకంగా గాంధేయ ఉద్యమం
సమాంతరంగా గుజరాత్‌లో బలంగా ఉండేది.
రైతుల్లో చైతన్యం ఉండి, అసంఖ్యాకంగా ఉద్యమంలో
పాల్గొన్నా వారిలో క్రమశిక్షణా, కఠినమైన అదుపు
ఉండేవి. (+) 1921 ప్రాంతంలో ఖేడా నందు
[illegible] జరిపిన ప్రాంతీయ బందిపోటు [illegible]

తీవ్ర స్థాయికి చేరుకుంది. బత్రైయాల నాయకుడు
బాబర్ దేవా స్థానిక తక్కువ కులాల వారికి వీరుడిలా
తోచాడు: బార్డోలీ నందున్న కలిపరాజ్ ఈ బత్రైయాల
రకంటే బాగా వెనుకబడి, సరళ స్వభావం కలిగి ఉండేవారు. అందుకే ఆ
ప్రాంతాన్ని గాంధీజీ తన ప్రథమ శాసనోల్లంఘన కార్యాచరణ
క్షేత్రంగా ఎన్నుకున్నారు.

బొంబాయి ప్రెసిడెన్సీ: 1. సింధు ప్రాంతానికి చెందిన ముస్లిం
వ్యాపారులు, రైతులు ఖిలాఫత్ ఉద్యమ పిలుపుకు తీవ్రంగా
స్పందించారు (xx) 3 గుజరాత్ వ్యాపారస్థులు, వృత్తి విద్యావేత్తలు,
గుమాస్తా తరగతులు మొ॥ ఉద్యమంలో ఉత్సాహంగా
పాల్గొన్నారు. అయితే మహారాష్ట్రులు మాత్రం ఇంకా
తిలక్ స్మరణాలకే ఉండి గాంధీ విధానాల మీద అనుమానాల
తో ఉన్నారు. పైగా నాయకులు, కింది తరగతుల
ముస్లిం వారిని అదుపులో ఉంచటం సమస్యగా మారింది.
1921 నవంబరు 17 న జరిగిన [illegible]
అల్లరిమూకలని అరెస్టు చేయడంతో ఈ ప్రాంతాలని
కర్మాగార కార్మికులు, ముస్లింలు, క్రిస్టియన్లు, ఆంగ్లీకరణ చెందిన వాళ్ళు, పార్శీలు
ఎవరు ఖద్దరు వస్త్రాలు ధరిస్తే వారిపై దాడి చేశారు.
ఈ అల్లర్లలో 50 మంది మరణించారు. ఈ దాడులు
గాంధీజీ నిరాహారదీక్ష కు పూనుకోవడం తో ఆగిపోయాయి. 1921 లో నవంబర్
23 న నాయకులు ఎస్.ఎ. డాంగే, ఆర్.ఎస్.
నింబాకర్, వి.డి. సాధయే మొ॥ వారి నాయకత్వంలో కార్మికులు
బాగా చేరికైన [illegible] గాంధీగారి పట్ల తీవ్ర
ఉత్సాహంగా పాల్గొన్నారు
విమర్శనాత్మక ధోరణి గలిగి ఉండేవారు. వారు [illegible]

(xx) [illegible]

[illegible] నాయకులు, [illegible]
[illegible] కార్మిక, తెలంగాణ వద్దల [illegible]

[illegible] మహారాష్ట్ర : ఈ ప్రాంతంలో [illegible]
కనం ఇంకా ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడ ఉద్యమం
బలహీనంగా ఉండేది. పైగా ఇక్కడ బ్రాహ్మణేతరులు
1930 ల వరకూ కాంగ్రెసు ను [illegible]
నాయకత్వంలో సొంత సంస్థ గా ఉండడం వల్ల వారు
కూడా కాంగ్రెసు కార్యకలాపాలకు దూరంగా ఉండేవారు.
[illegible] అధికంగా [illegible]
నాసిక్ జిల్లా లోని మాలెగావ్ లో [illegible] 25 April 1921 నాడు [illegible]
[illegible] జీవనం
[illegible] పూనా వద్దగల [illegible]
[illegible] మద్రాసు ప్రెసిడెన్సీ [illegible]
[illegible]
దక్షిణాది లో రాజకీయ చైతన్యం [illegible]
కలిగిన కర్ణాటక లో [illegible]
ఉద్యమం [illegible]

మిగిలిన జిల్లాలో వలె మద్రాసు ప్రెసిడెన్సీలో
నేతలు [illegible] విద్యార్థులు [illegible]
విజయాన్ని మాత్రమే సాధించింది. మద్రాసు ఉద్యమంలో
ముఖ్యమైనది బెల్లారి కి చెందిన బకింగహాం, కర్ణాటక
బట్టల మిల్లుల కార్మికులు 4 నెలల పాటు [illegible]
[illegible] సమ్మె. ఈ సమ్మె కు [illegible]

[illegible]

స. ని. ఉ. నాయకులు, కార్తి మద్దతు లభించడం (115)

విశేషం. తిరు వి క మొ॥ ఈ ప్రాంతంలో జాతీయ నాయకత్వం కార్మిక ఉద్యమాల్ని గాంధేయ ప్రవాహంలో మొదటిసారి అపూర్వమైన ప్రయత్నం చేసింది. ఉదాహరణకు సమ్మెలను సంఘటించడానికి ~~మద్రాసు ... ...~~

~~...~~ రాజగోపాలాచారి మొ॥ వారిచే ఘనంగా బలపడింది.

ఈ ప్రాంతంలో గాంధేయ నాయకత్వం

మద్రాసు నగరం లోని జాతీయ వాదులైన సత్యమూర్తి, కస్తూరి రంగ అయ్యంగార్ మొ॥ వారు స. ని. ఉ. ఆరంభమవ్వంగానే సమర్థించారు / చేపట్టారు.

ఆంధ్ర: స. ని. ఉ. ఆంధ్ర జిల్లాలలో (కొండా) వెంకటప్పయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, ప్రకాశం, పట్టాభి సీతారామయ్య మొ॥ వారి కృషి / నాయకత్వం లో అనూహ్యంగా విజయం సాధించింది. ఆంధ్రలో వ్యాపారుల మద్దతు, రైతాంగం మద్దతు అధికంగా లభించాయి. ఆంధ్ర స. ని. ఉ. లో చీరాల-పేరాల ఉద్యమం, (దుగ్గిరాల గోపాలకృష్ణయ్య) పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం ఎన్నదగినవి. ఈ ఉద్యమాలే గాక అనేక రైతు ఉద్యమాలు జరిగాయి. గ్రామాధికారులు సామూహికంగా రాజీనామాలు ఇచ్చారు. 1921 - 22 ప్రాంతంలో ఆంధ్రలో అటవీ నిబంధనల వల్ల గిరిజనులు, పేద రైతులు పడే కష్టాల్ని జాతీయోద్యమంలో చేర్చారు. "అటవీ సత్యాగ్రహాలు" [Forest Satyagrahas] కడప లోని రాయచోటి లోను

గుంటూరు లోని పల్నాడు లోనూ జరిపారు. ఈ ఉద్యమాల
ఉధృతి కి అటవీ అధికారుల వాలు దారుణ కుప్పకూలింది.
మలబారు తీరం: ఇక్కడ హిందూ జన్మిల చేతుల్లో
దోపిడీ కి గురి అవుతున్న భూమి లేని రైతులు
ఉద్యమ సమయంలో తిరుగుబాటు చేశారు. క్రమంగా
అది మత కలహాంగా పరిణమించింది. ఇక్కడ
ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాన్ని కొంత మోప్లాలు చేపట్టా-
నాయి. పలు ప్రదేశాల్లో "ఖిలాఫత్ రిపబ్లిక్కులు"
ఏర్పడ్డాయి. కునహమ్మద్ హాజీ, కలథింగల్ మహమ్మద్
అలీ ముసలియార్ మొ॥ వారు ఈ రిపబ్లిక్కులకు
ప్రెసిడెంట్లు అయ్యారు. అయితే కె.ఎన్. ఫణిక్కర్ వర్ణించిన
మోప్లా దళం ఒకటి హిందూ భూస్వాముల
ప్రాంతాలలో చాలా కొల్లగొట్టడం గా ప్రదర్శనలు జరిపి
కోవెలలు తీర్థులను దహనం చేసింది చెప్పడం ద్వారా
మలబారు లోని సాయుధ ప్రజా విప్లవం ప్రధానంగా
సామ్రాజ్యవాద వ్యతిరేక (పోరాటమని తెలుస్తుంది.

అస్సాం: అస్సాంలో స్వాతంత్ర్యోద్యమం
స.నా.ఉ. విజయవంతమైనట్లు మరెక్కడా కాలేదు.
ఇక్కడ "గాంధీ రాజ్" రాబోతుందన్న నమ్మకం తో
చాలా మంది ప్రజలు ఉత్సాహంగా తేయాకు తోటల
కూలీలు ఉద్యమంలో విస్తృతంగా పాల్గొన్నారు.

దురదృష్టవశాత్తూ ఆనాటి కాంగ్రెసు నాయకులు చాలా మంది ప్లాంటేషన్ లోని శ్రామికుల పట్ల ఉత్సాహం చూపలేదు. స్వయంగా వారే ప్లాంటర్సు అవడం వలనే ఈ వైరుధ్యం!

బెంగాలు: 1905 ప్రాంతం లో వెలువడినంతగా బెంగాలీ జాతీయోద్యమ సాహిత్యం 1920 ప్రాంతాల్లో వెలువడలేదు. అయితే సి. ఆర్. దాస్ ఆధ్వర్య నాయకత్వం లో బీరేంద్రనాథ్ శాస్మల్ - మిద్నాపూర్, సేన్‌గుప్తా - చిట్టగాంగ్, సుభాష్ బోస్ - కలకత్తా ల నాయకత్వాన సాధించిన హిందూ-ముస్లిం ఐక్యత మెచ్చదగినది.
(ఇప్పుడు హిందూ-ముస్లిం ల సంఘ్ల దాడాలు జరగడం)
అప్పటి మొదటి ఉద్యమ కాలంలో నగర, గ్రామీణ ప్రాంతాల అట్టడుగు వర్గాల్లో సాధించిన సామాజిక చైతన్యం గొప్పది.

తేయాకు తోటల్లోంచి స్వచ్ఛందంగా వెళ్ళిపోతున్నవారిని ~~[illegible]~~ గూర్ఖాలు కాల్చివేశారు. దాంతో బెంగాలు అంతా నిరసన సభలు జరిగాయి. సేవా దళాలు విస్తృతంగా ఏర్పడ్డం. ప్రభుత్వ కార్యాలయాల బహిష్కరణ అధికమయ్యాయి.
(ప్రిన్స్ ఆఫ్ వేల్స్ రాక) బహిష్కరణ పెద్ద ఎత్తున విజయవంతంగా జరిగింది.

స్వయంగా / వాలంటీర్లుగా జైళ్ళ కు వెళ్ళిన వారి లో బెంగాలు ప్రథమంగా

ఉన్నత వర్గ ముస్లిం మతాలకు, పెద్ద సంఖ్యలో
మిల్లు కార్మికులు కూడా కొత్తగా చేరారు.

వీరేంద్ర సస్మల్ ఆధ్వర్యంలో మిడ్నపూర్
లో జరిగిన యూనియన్ బోర్డు వ్యతిరేక ఉద్యమం
ఉత్తమ గ్రామీణ ఉద్యమం. (Midnapur Dt.
Contai & Tamluk sub-divisions) ఇవి
స్థానిక స్వయంపాలన రాజకీయ నేతల నాయకత్వంలో
క్రింది మధ్యతరగతి రైతుల చే చేయబడిన ఉద్యమాలు.

చిట్టగాంగ్ లో కాంగ్రెస్ వాలంటీర్లతో
సంబంధం లేకుండా స్థానిక గ్రామస్తులే రిజర్వ్ అడవి
సరిహద్దు లోనికి చొచ్చారు.

రంగపూర్, చిట్టగాంగ్, టిప్పెరా వంటి
విభిన్న వెలుపల ఉండే జిల్లాలు స్థానిక అగ్రనాయకుల
ప్రభావం ఈ ప్రాంతాల్లో అంతగా లేదు. స్థానిక నేతల
ప్రాముఖ్యమే ఇక్కడ ఉద్యమాలు జరగడానికి కారణం.

బీహారు: బీహారు ప్రాంతం ఉద్యమ నిర్మాణం
అహింసా వాదానికి కట్టుబడి ఉంది, గాంధీ
నాయకులు అహింసావాద నిజమైన స్వరూపాన్ని/
లోతుల్ని పట్టించుకున్నారని స్వయంగా
గాంధీజీయే పొగిడారు. ఇక్కడ మద్యపాన
బహిష్కరణ విజయవంతమయ్యింది. అయితే
1921 1921 జనవరి లో ముజఫర్పూర్,

భాగల్‌పూర్, మోంఘియార్, పూర్నియా మొ|| ప్రాంతాల్లో మాత్రం ఉద్యమంలో కొంత హింస చోటు చేసుకొంది. దర్భంగ ఎస్టేటులో జరిగిన జమిందారు-వ్యతిరేక ఉద్యమం నుంచి బీహారు కాంగ్రెసు దూరంగా తప్పుకుంది. చంపారన్-ముజఫర్‌పూర్ లలో సాంప్రదాయ పచ్చిక మైదానాల్ని జమిందారులు ఆక్రమించడం పై వ్యతిరేకంగా ఉద్యమాలు సాగాయి. ఇంకా ఫ్యాక్టరీని తగలబెట్టడం, గని కార్మికులు ప్రతిదాడులు యత్నించగా విధ్వంసం మొ|| జరిగాయి.

యునైటెడ్ ప్రావిన్సు: స.ని.ఉ. కాలంలో యు.ప్రా. కాంగ్రెస్ కార్యకలాపాల ప్రముఖ కేంద్రం అయ్యింది. 1921 జులై నాటికి మొత్తం 137 జాతీయ విద్యాలయాలు నెలకొల్పబడ్డాయి, వాటిలో కాశీ విద్యాపీఠం కూడా ఒకటి. వ్యవస్థీకృతమైన స.ని. ఇతర ప్రాంతాల్లో వలెనే నగరాలలో, చిన్న పట్టణాల లో జరిగింది అయినా ప్రాథమిక ఉద్యమాలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా అంతే సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి.

దక్షిణ, ఆగ్నేయ అవధ ప్రాంతాల్లో బాబా రామచంద్ర ఆధ్వర్యాన జరిగిన రైతుల తిరుగుబాట్లు రాయబరేలి, ప్రతాప్‌గఢ్, ఫైజాబాదు, సుల్తాన్‌పూర్ లలో రైతుల విప్లవాలుగా మారాయి. ఈ విప్లవకారుల విప్లవాల్ని కాంగ్రెసు ఏమాత్రం సమర్థించలేదు. 1921 వేసవి నాటికి ప్రత్యేక రైతు ఉద్యమాలు అణగారిపోయాయి. అవన్నీ స.ని.ఉ. నీడలోకి వచ్చాయి. బ్రిటిష్ ప్రభుత్వం అవధ రెంట్ యాక్ట్ 1921 ద్వారా తాలూక్‌దార్లు రైతులకు కొన్ని సదుపాయాలు ఇచ్చేలా చేసింది.

[illegible] అవధ్ లో ప్రారంభించిన 'ఏకా' ఉద్యమం రాడికల్ భావాలు గల 'మదరి పాసి' చేతులకి వెళ్ళింది. కౌలును వస్తురూపం నుంచి ధనరూపం కి మార్చాలన్నది వారి డిమాండు. వీళ్ళ నాయకులు అరెస్టయ్యారు.

యు. ప్రా. లోని అట్టడుగు వర్గాలు_భూములు

[illegible] రైతులు, గిరిజనులు, [illegible] వారు ఉద్యమంలో అధికంగా పాల్గొనడం కొత్త ప్రభుత్వాన్ని కలవర పరిచింది. గిరిజనులు కోపం లో అడవులు తగల బెట్టేవారు. గాంధీరాజ్ లో భూములు లభిస్తాయి తమ చేతికొస్తాయని రైతులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ సభల్లో - కార్యకలాపాల్లో పాల్గొనేవారు.

* సహాయ నిరాకరణోద్యమం *

భారత జాతీయోద్యమంలో గాంధీ నాయకత్వాన జరిగిన జాతీయస్థాయిలో జరిగిన తొలి ఉద్యమం స.ని.ఉ. మన స్వాతంత్ర్య సమరంలో ఇది గొప్ప మైలురాయి.

1919 రౌలత్ చట్టాలు, జలియన్‌వాలాబాగ్ మారణకాండ, పంజాబులోని మార్షల్ లా, మాంటేగు-చెమ్స్‌ఫర్డు సంస్కరణలలోని లోపాలు, ఖిలాఫత్ సమస్య, నిరాశ పరచిన హంటర్ కమిటీ రిపోర్టు, జనరల్ డయ్యర్ పట్ల ఆంగ్లేయులు ప్రదర్శించిన మద్దతు మొ|| సంఘటనలన్నీ గాంధీజీలో సహా పలు భారతీయుల్లో అసంతృప్తులుగా మారాయి, ఫలితంగా సహాయ నిరాకరణోద్యమానికి దారి తీశాయి.

1920 జూన్ లో అలహాబాదు ఖిలాఫత్ సమావేశంలో గాంధీజీ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఖిలాఫత్ సమస్య పరిష్కారానికి స.ని.ఉ. ప్రారంభించాలని (నిర్ణయించింది) తర్వాత గాంధీజీ పంజాబ్ దురాగతాల నివారణ కూడా ధ్యేయంగా ప్రకటించారు.

ఈలోపల జాతీయ కాంగ్రెసు 1920 సెప్టెంబరు లో లాలా లజపతిరాయ్ అధ్యక్షతన కలకత్తాలో ప్రత్యేక సమావేశం జరిపి స.ని.ఉ.ని ఆమోదించింది.

1920 డిసెంబరు లో జాతీయ కాంగ్రెసు వార్షిక సదస్సు

నాగపూర్ సందు సభాధ్యక్షుడైన

సి. విజయరాఘవాచారి అభ్యర్థన మేరకు "స్వరాజ్య"

లక్ష్యం స.ని.ఉద్యమంగా ప్రకటించబడింది.

ఈ ఉద్యమాలు గాల సా. ఉద్య నాయకత్వంలో కాంగ్రెసు

ఆమోదించింది.

'స్వరాజ్య' అంటే వీలయితే

సామ్రాజ్యం లోపలే స్వాయత్త - పాలన సాధించడం

వీలు కానప్పుడు సామ్రాజ్యం వెలుపలైనా స్వయంపాలన

సాధించుకోవాలి. మునుపటిలా స్వరాజ్య కోసం వాడేవి

రాజ్యాంగ బద్ధ పద్ధతులు మాత్రమే కాక అవి

శాంతియుత, శాసన బద్ధమైన పద్ధతులూ వాడవచ్చు.

ఉద్యమ సాధన కోసం కాంగ్రెసు ప్రజాస్వామ్యబద్ధం

గా పునర్వ్యవస్థీకరించబడింది. గ్రామ, మండల,

జిల్లా, ప్రావిన్షియల్ కమిటీలు ఏర్పడ్డాయి. 15 మంది

సభ్యులు. వర్కింగ్ కమిటీ గా గల అఖిల భారత కాంగ్రెసు

కమిటీ (ఆవిర్భవించింది) పునరావిర్భవించింది.

జాతీయ కాంగ్రెసు ఉద్యమానికి

7 అంశాల కార్యాచరణ విధానాన్ని ఇచ్చింది. అవి

1) గౌరవ పదవులు, బిరుదులు త్యజించడం

2) ప్రభుత్వ దర్బారు, అధికారిక విందులు వేడుకలు వాటిలో

హాజరుకా పోవడం

3) ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందుతున్న పాఠశాలల బహిష్కరణ

4) కోర్టు న్యాయస్థానాల బహిష్కరణ

5) మెసపటోమియా లో సేవలందించేందుకు అన్ని వర్గాల వారూ వ్యతిరేకించాలి.

6) ప్రొవిన్షియల్, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలి.

7) విదేశీ వస్తు బహిష్కరణ.

నిర్మాణాత్మక కార్యక్రమంగా ప్రజలు క్రమశిక్షణ, ఆత్మ త్యాగం అలవర్చుకోవాలని కోరారు. జాతీయ విద్యాలయాల స్థాపన, పంచాయితీల ద్వారా వివాద పరిష్కారం, చేతి తో నూలు వడకడం, నేయడం, స్వదేశీ వస్తు వినియోగం మొ॥ చేయాలని ప్రజల్ని కోరారు.

ఉద్యమం అమలు జరిగిన తీరు

మొత్తం నాలుగు దశలుగా గమనించవచ్చు.

మొదటి దశ: 1921 జనవరి నుంచి మార్చి వరకు

ఈ దశ లో ప్రభుత్వ విద్యాలయాలు, కోర్టుల బహిష్కరణకు ప్రాధాన్యం ఇచ్చారు. ~~గ్రంథాలయాలలో~~ సహానుభూతి కలిగి ఏకీభవించినందున అందర్నీ ఖద్దరు లో నూలు వడకమన్నారు. స్వదేశీ & ఖద్దరు వాడ మార్గమని అధిక ప్రాధాన్యం ఇచ్చారు.

1921 ఏప్రిల్ కల్లా మొత్తం 1,03,107 ప్రభుత్వ - ప్రభుత్వ సహాయం పొందే విద్యాలయాల

విద్యార్థులు 91,157 మంది బహిష్కరణ జరిపారు.

పలు అధ్యాపకులు రాజీనామాలిచ్చారు. 1921 నాటి మధ్య

కాలంలో దాదాపు 1250 జాతీయ విద్యాసంస్థలు

ఏర్పడ్డాయి. వాటిలో జామియా మిలియా ఇస్లామియా,

కాశీ, గుజరాత్ విద్యాపీఠాలు మొ॥ ముఖ్యమైనవి.

నేషనల్ యూనివర్సిటీ గా బెంగాల్ నేషనల్ కళాశాల

ఏర్పడింది. సుమారు 150 మంది ప్రముఖ

న్యాయవాదులు తమ వృత్తిని వదిలి ఉద్యమంలో

[illegible] మోతీలాల్ నెహ్రూ,

చిత్తరంజన్ దాస్, [illegible] టంగుటూరి ప్రకాశం పంతులు

[illegible]

రెండవ దశ : 1921 ఏప్రిల్ నుంచి జూన్ వరకు

1921 ఏప్రిల్, విజయవాడలో జరిగిన

కాంగ్రెసు సమావేశంలో దేశం [illegible]

[illegible] వ్యవస్థీకరణ, [illegible] సంపాదించవలెనని

[illegible] స్వరాజ్య నిధి కి [illegible] కోటి [illegible]

[illegible] కాంగ్రెసు [illegible]

[illegible] ఏర్పాటు చేయడం

[illegible] నిర్ణయించారు.

[illegible]

1921 [illegible]

[illegible]

మూడవ దశ: 1921 జులై నుంచి నవంబరు వరకు

కింది తరగతుల నుంచి ఒత్తిడి అధికం కావడం వల్ల కాంగ్రెస్ బొంబాయి సమావేశం లో 1921 జులై లో విదేశీ వస్త్ర బహిష్కరణ, బహిరంగంగా దహనం చేయడం, ప్రిన్స్ ఆఫ్ వేల్సు రాకని బహిష్కరించడం వంటి నిర్ణయాలు తీసుకుని వాటికి దశలో ప్రాధాన్యత ఇచ్చింది. ఈ దశలోనే గాంధీజీ ప్రజలందరికీ జైళ్లను నింపాల్సిందిగా పిలుపునిచ్చారు. "వాలంటీరు దళాల" ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఉద్యమ కార్యక్రమాలన్నింటిలో అత్యంత విజయవంతమైంది విదేశీ వస్త్ర బహిష్కరణే. విదేశీ వస్త్రాలమ్మే దుకాణాల్ని పికెటింగ్ చేయడం, ఇళ్లల్లో ఉన్న విదేశీ వస్త్రాలు సేకరించి బహిరంగంగా దహనం చేయడం మొదలైనవి చేశారు. ఫలితంగా 1920-21 లో విదేశీ వస్త్ర దిగుమతులు రూ. 102 కోట్లు ఉన్నదల్లా 1921-22 లో రూ. 57 కోట్లకు పడిపోయింది. ప్రిన్స్ ఆఫ్ వేల్సు రాకని కూడా దేశవ్యాప్తంగా విజయవంతంగా బహిష్కరించారు. అయితే బొంబాయి లో వ్యతిరేక సంఘటనలు దురదృష్టవశాత్తూ జరగడం తో గాంధీజీ 'స్వరాజ్యం నా గొంతుక కు అడ్డం పడింది' అని ఆవేదన వ్యక్తం చేశారు. బార్డోలీ సత్యాగ్రహాన్ని శాసనోల్లంఘనము వాయిదా వేశారు.

సహాయ నిరాకరణ దశ: 1921 నవంబరు నుంచి 1922 ఫిబ్రవరి వరకు.

ఈ దశలో ఉద్యమ తీవ్రత ప్రభుత్వాన్ని మిక్కిలి ఆందోళనకు గురి చేసింది. ⊗ see at the end

బొంబాయి సంఘటన తరువాత అప్పటివరకూ ఉద్యమం పట్ల ఉదాసీనంగా వున్న ప్రభుత్వం ఇకపై దమన చర్యలు తీసుకోదలచింది. కాంగ్రెసు, ఖిలాఫత్ వాలంటీర్ సంస్థలని చట్టవిరుద్ధమని ప్రకటించింది. బహిరంగ సమావేశాలనూ, ఊరేగింపులనూ నిషేధించారు. ఇది వాక్స్వాతంత్ర్యానికీ, సమావేశ స్వాతంత్ర్యానికీ ... స్వాతంత్ర్యాల్ని హరించింది. దాంతో సి. ఆర్. దాసు లాంటి కుటుంబ సభ్యులను అరెస్టు చేశారు. వారి ప్రేరణతో వేలాది మంది వాలంటీర్లు జైళ్ళని నింపారు. 1921 చివరికి గాంధీజీ తప్ప ప్రముఖ నాయకులంతా అరెస్టయ్యారు.

అలీ సోదరులు ముస్లింలు సైన్యం నుంచి బయటికి రావాలని పిలుపునివ్వడంతో ప్రభుత్వం వారిని అరెస్టు చేసింది. అందుకు కోపగించిన హసరత్ మొహానీ వంటివారు పూర్ణ స్వాతంత్ర్యం కావాలని, అహింసావాదం విడనాడాలనీ మొదలుపెట్టారు.

మరోపక్క ప్రభుత్వం పెద్ద ఎత్తున అరెస్టులు, సభలపై నిషేధం, లాఠీచార్జి, అణచివేత చర్యల్ని

కొనసాగుతూనే ఉంది. అయితే దేశమంతా ఉధృతంగా సాగుతున్న ఉద్యమాన్ని చూసి లీడింగ్, మాంటేగు లు అరెస్టయిన వారిని విడుదల చేయాలనీ; రౌండ టేబుల్ కాన్ఫరెన్సు నిర్వహించాలనీ, 1919 సంస్కరణలను పునర్విచారించాలని సూచించారు. అయితే అప్పటి స్థితిలో గాంధీజీ దేనికీ రాజీకి వచ్చేందుకు సిద్ధంగా లేరు. ⊗ ఆయన బార్డోలీలో శాసనోల్లంఘన చేయాలని నిశ్చయించారు.

దురదృష్టవశాత్తూ 1922 ఫిబ్రవరి 5 న ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌పూర్ లోని చౌరీచౌరా నందు నిరాయుధులపై కాల్పులు జరిపిన పోలీసుల పై ప్రతీకారంగా ప్రజలు 22 మంది పోలీసుల్ని సజీవ దహనం చేశారు.

⊗ చివరకు గాంధీజీ వాక్కు, పత్రికా, సమావేశ స్వాతంత్ర్యాల భంగ పరచినందుకు వ్యతిరేకంగా బార్డోలీ లో .....

గాంధీజీ అప్పుడు ప్రజలు అహింసాయుత పోరాటానికి సంసిద్ధులుగా లేరని సరైన శిక్షణ లేక ఉద్యమం "హిమాలయమంతటి తప్పు" గా పరిణమించిందని బాధ పడ్డారు. అహమ్మదాబాదు లో (సి. ఆర్. దాసు అధ్యక్షుడు) కాంగ్రెసు సభ గాంధీజీ ఉద్యమానికి సంబంధించి ఎలాంటి నిర్ణయాలైనా తీసుకోవచ్చుని తీర్మానించింది. (హకీం అజ్మల్ ఖాన్ acting president, 1921 December) ఆ హక్కు ను ఉపయోగించుకొని గాంధీజీ తన బార్డోలీ శాసనోల్లంఘనే గాక యావత్ దేశంలో ఉద్యమాన్ని నిలిపివేయాలని చెప్పారు.

ఇలా ఆకస్మికంగా ఉద్యమాన్ని నిల్పి వేయడాన్ని సుభాష్ బోసు " జాతీయ విపత్తు" అని అన్నారు. నెహ్రూ తమ ఆత్మకథ లో ఈ నిర్ణయం పట్ల " తమ ఆశ్చర్యాన్ని - దిగ్భ్రాంతిని " వ్యక్తపరిచారు. ఎమ్. ఎన్. రాయ్ నిర్మాణాత్మక ప్రజాపోరాటం కన్నా రాయబారం బలహీనమైందని వ్యాఖ్యానించారు.

(1) ప్రజా ఉద్యమం వెల్లువ, భావోద్వేగం మొ॥ అన్ని ఉద్యమం సులువుగా హింసాత్మకంగా మారేలాంటి పరిస్థితి ఉంది (2) హింసే కనుక జరిగితే అది బలంగా ప్రభుత్వం తీవ్ర అణచివేత చర్యలు చేపట్టేదుంది. (3) పైగా ఆ హింస కు గాంధీజీ ఇతర కాంగ్రెసు నాయకుల్ని బాధ్యుల్ని చేసి వారిని అణచివేయడం ప్రభుత్వం చేయవచ్చు. (4) గాంధీజీ ఉద్యమ విరమణగా భారాన్ని తనపై వేసుకోవడం ద్వారా ఉద్యమాన్ని జరగగల అణచివేత నుంచి ప్రజల ధైర్యం కోల్పోవడం నుంచి కాపాడారు. (5) గాంధీజీ ఉద్యమాన్ని నిల్పి వేయకుంటే అది అణచివేత మంటల్లో మసై పోయేది. (6) పైగా ప్రజా ఉద్యమాలన్నీ ఉధృతంగా ఒక స్థాయి కి దాటి కొనసాగదు. అలా ఎప్పుడూ వెళ్ళలేని స్థితి కూడా ఉంది. తిరిగి పోరాడటానికి విరామ సమయం ప్రజలకి అవసరం. (7) ఉద్యమం మొదలు పెట్టి అప్పటికే ఏడాది దాటింది. అయినా ప్రభుత్వం నుంచి స్పందన ఏదీ లేదు. ఉద్యమం విఫలం చెందిందని ప్రజలు భావించేకన్నా చౌరీ-చౌరా నాకు సదావకాశం గా ఎంచి గౌరవప్రదంగా

ఉద్యమాన్ని నిలిపి వేయడం సబబైనదే.

ప్రత్యక్షంగా ఉద్యమం విఫలమైనట్లు కన్పించినప్పటికీ జాతీయోద్యమంలో స.ని.ఉ. పాత్ర అపూర్వమైనది. దాని ప్రాధాన్యత మరువ లేనిది.

1) ఈ ఉద్యమంలో ఉన్నత, కింది తరగతుల వారు, పురుషులు, మహిళలు, హిందువులు, ముస్లింలు, సనాతనులు, అధునాతనులు, రాడికల్స్, పరదా చాటు వదలి ముస్లిం మహిళలు ఇలా అందరూ పాల్గొన్నారు. దాంతో ఉద్యమానికి విస్తృత ప్రజానీకం యొక్క మద్దతు ఉందని సువిశదమైంది. కాంగ్రెసు ను microscopic minority అని ఇంకెవ్వరూ ఎప్పుడూ అనలేరు.

2) భారత దేశంలోని అనేక పేద-వర్గ ప్రజానీకం యొక్క శక్తి, ఆధునిక రాజకీయాల్లో పెద్దం వారు పాల్గొనగలరన్న విషయం వెల్లడయ్యింది. అట్టడుగు వర్గ ప్రజలు తమ ధైర్యం, త్యాగం, స్థైర్యం, బాధల లాంటి అనుభవాలని, అవాంతరాల్ని ఎదుర్కొన్న తీరు స్వాతంత్ర్యకాంక్ష ఏ కొద్ది మంది చదువుకున్న వారిదో ధనికులదో నన్న అపోహని తొలగించి వేసింది. స్వాతంత్ర్య కాంక్ష సామ్రాజ్యవాద జైల్లో చిక్కుకున్న వారందరి మాటకే కోరిక అని విశదమయ్యింది.

3) ఉద్యమంలో అసంఖ్యాకంగా ముస్లింలు పాల్గొనడం, "మోప్లా" వంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా

ఉద్యమమంతా హిందూ-ముస్లిం ఐక్యతతో జరగడ-మన్నది ఉద్యమానికి గొప్ప విజయం. పలు చోట్ల ముస్లింలు పాల్గొనడం వల్ల ఉద్యమానికి జాతీయ స్థాయి ప్రజా ఉద్యమ లక్షణం లభించింది.

4) ఆర్థిక సమస్యల గురించి సామాన్యజనంలో చైతన్యం కలిగించడానికి, సామ్రాజ్యవాదమనే రాక్షసి సమస్యను గుర్తించడానికి ఇది దోహదమయ్యింది.

5) ఆధునిక భావాలు లేని గ్రామీణులు కూడా తమ సమస్యలను తీర్చడానికి స్వరాజ్ ఒక్కటే శరణ్యమని భావించారు. జాతీయ సమరం లో పాల్గొనడం లో ఆత్మ స్వేచ్ఛ లభించినట్లుగా వీరు భావించారు. రాజ్ అంటే భయం పోయింది.

6) జాతీయ కాంగ్రెసు నిజమైన ప్రజాస్వామ్యయుత సంస్థగా ఎదిగింది. ప్రజా విప్లవానికి దేశస్థాయిలో నాయకత్వం వహించింది.

7) స్వాతంత్ర్యోద్యమం అనగానే మనకు గుర్తుకు వచ్చేవి రెండు. ఒకటి కాంగ్రెసు, రెండు గాంధీజీ. ఆ ఇద్దరికీ తొలిసారిగా దేశానికి తిరుగులేని నాయకత్వం వహించే అవకాశం ఈ ఉద్యమమే కల్పించింది.

8) స్వదేశీ, విదేశీ - బహిష్కరణల వలన మనవారికి జీవనోపాధి లభించడం, మన

పత్రికలు కొన్ని పుంజుకోవడం సాధ్యపడింది.

9) ఉద్యమం ద్వారా అస్పృశ్యతా నివారణకై కృషి జరగడం వలన అట్టడుగు తరగతుల వారు జన జీవన స్రవంతి లో భాగస్వాములు కావడానికి అవకాశం లభించింది.

10) మద్యపాన నిషేధానికి జరిగిన కృషి వల్ల ఎన్నో కుటుంబాలు బాగు పడ్డాయి.

11) విదేశీ పరిపాలకులను, ప్రభుత్వాన్ని ధిక్కరించే ప్రయత్నాలలో గడించిన అనుభవం వల్ల వీరిలో/సామాన్య ప్రజానీకంలో ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవమన్న కొత్త భావాలు ఉదయించాయి. తిరోగమనమన్న భావన తుడిచిపెట్టుకు పోయింది. సత్యాగ్రహ శక్తి అదే!

12) ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ఉద్యమము 1930 లో శాసనోల్లంఘన ఉద్యమం, 1942 లో క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించడానికి తగిన శిక్షణ ను ప్రజలకు అందించింది.

గాంధీజీ అన్నట్లు,

"1920 లో ప్రారంభమైన పోరాటం, చివరి వరకూ జరిగే పోరాటం; అది ఒక నెల పట్టినా, ఒక సంవత్సరం పట్టినా లేక అనేక నెలలు అనేక సంవత్సరాలు పట్టినా సరే!"

(P.T.O)

(✱) 1921 లో నవంబరు నెల్లో అఖిల భారత కాంగ్రెసు కమిటీ అవసరమనిపిస్తే శాసనోల్లంఘనకు అనుమతి ఇవ్వడానికి రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకు అధికారం ఇస్తూ తీర్మానం చేసింది. అప్పటికే ఆంధ్రలో చీరాల-పేరాల సత్యాగ్రహం, పల్నాడు, పెదనందిపాడు సత్యాగ్రహాలు అమలులో ఉన్నాయి. బీహార్ లో అటవీచట్టాలను ఉల్లంఘించడం, అస్సాం లో తెల్లవారి తేయాకు తోటల్లో పనిచేయమని కార్మికులు చెప్పడం, ఉత్తర ప్రదేశ్ లో రైతులు జమీందార్లకు, తాలూకాదార్లకు మక్తాలు చెల్లించడానికి నిరాకరించడం వంటి రాష్ట్రస్థాయి శాసనోల్లంఘన ఉద్యమాలు కొనసాగాయి. అయితే దేశ ప్రజలంతా ఏకమై భాగస్వామ్యం / భాగస్తులు గా భారతదేశ స్థాయిలో శాసనోల్లంఘన ఉద్యమం దశలవారీగా తలపెట్టారు గాంధీజీ. అలా జరగాలంటే ఉద్యమం/ప్రతి ప్రజానాయకుడైన తన ఆధ్వర్యంలోనే జరగాలి. అందుకే బార్డోలీ లో శాసనోల్లంఘనం చే/యాలని గాంధీజీ నిర్ణయించారు.

* 1857 తిరుగుబాటు స్వభావము *

ఆంగ్ల పాలనా కాలం లో 1857 లో జరిగిన తిరుగుబాటు స్వభావాన్ని విమర్శనాత్మకంగా అంచనా వేసిన చరిత్రకారులు దీని సిపాయిల తిరుగుబాటని కొందరు, జాతి ఘర్షణ, మత సంఘర్షణ, నాగరిక- అనాగరికుల మధ్య ఘర్షణ అని కొందరు, ప్రథమ స్వాతంత్ర్య సమరమని ఇంకొందరు వ్యాఖ్యానించటం జరిగింది. అయితే తిరుగుబాటు స్వభావాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే దీని ఒక "గొప్ప తిరుగుబాటు" (Great Revolt) మాత్రమే అని తెలుస్తుంది.

1857 తిరుగుబాటు స్వభావాన్ని కింది విధంగా పరిశీలించవచ్చు.

ఈ తిరుగుబాటు కి 'సైద్ధాంతిక ప్రాతిపదిక' లేదు. ఏదో నూతన వ్యవస్థను స్థాపించాలని ఇది చేయబడలేదు. నిజానికి పైగా ఆంగ్లేయుల పాలన వల్ల అన్ని విధాలా నష్టపోయి విసిగిన అనేక వర్గాల వారు కేవలం ఆంగ్ల వ్యతిరేకత పునాది గా పోరాడిన తిరుగుబాటు ఇది. అందువల్ల ఒక ప్రాంతం లో ఆంగ్ల ఆధిపత్యం తొలగించిన తర్వాత తిరుగుబాటుదార్లు కి ఏం చేయాలో దాని స్థానం లో ఏమి ఏర్పాట్లూ చేయలేదు.

తిరుగుబాటుదారులకి ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక లేదు. లక్ష్మీబాయి దత్తత కి

~~అంగీకరించకుండావల్ల, ... భూస్వాములు భూకర్షణం ఇవ్వనందున,~~

జమీందార్లు భూములు పోగొట్టుకోవటం వలన, రైతులు శిస్తుభారం

మోయలేక ఇలా వివిధ వారు వృత్తిగత / వర్గగత

కారణాల కోసం ఒకరితో ఒకరికి సంబంధం లేకుండా

ఎక్కడికక్కడే చేయబడిన తిరుగుబాటు ఇది.

ఈ తిరుగుబాటు ఏ కారణమైనా,

అందులో ముఖ్యపాత్ర వహించింది సిపాయిలే అయినా

ఆంగ్ల పాలన వలన దోపిడీకి గురై జీవిక కోల్పోయిన వారందరూ—

భూస్వాములు, రైతులు, చేతివృత్తులవారు, మౌలానాలు,

రాజోద్యోగులు, ఆంగ్ల ఆక్రమణకు గురైన సంస్థానాల సైనికులు,

వ్యాపారులు, పడవలవాళ్ళు ఆఖరుకి సాధారణ ప్రజలు ఇలా

అందరూ పాల్గొనడం వల్ల దీనికి ప్రజాస్వభావం వచ్చింది.

ఢిల్లీ, అయోధ్య, వాయువ్య రాష్ట్రం, ఆగ్రా, మధ్యభారత్

పశ్చిమ బీహారులలో సిపాయిలతో పాటు సాధారణ ప్రజల

అండదండలతో భీకర యుద్ధాలు, పోరాటం చెయ్యాల్సి రావటం

తిరుగుబాటు ప్రజాస్వభావాన్ని వెల్లడిస్తుంది.

అయితే ఈ తిరుగుబాటు ఒక సువిశాల

ప్రాంతమంతటా వ్యాపించినా, ఐక్య సామ్రాజ్యంలా

ఎల్లలు దాటినా ఈ యావత్ దేశాన్ని ముంచెత్తలేదు.

భారతదేశంలోని అన్ని ప్రాంతాలనూ అన్ని వర్గాలనూ

ఆకట్టుకోలేకపోయింది. ప్రముఖ ముఖ్య సంస్థానాధీశులు

తిరుగుబాటు లో పాల్గొనని మాగా గ్వాలియర్ సింధియా, ఇండోర్ హోల్కర్, నిజాం, జోధ్‌పూర్ రాజు, భోపాల్, పాటియాలా నవాబులు, కాశ్మీర్ ప్రభువు, నేపాల్ రాణాలు మొ॥ వారు తిరుగుబాటు అణిచివేతకి సహకరించారు.

మద్రాసు, బొంబాయి, బెంగాల్, పశ్చిమ పంజాబ్ లలో సామాన్య ప్రజలు తిరుగుబాటు పట్ల అనుకూలంగా ఉన్న వారు బయటకి వెల్లడించక దూరంగా ఉన్నారు. భూస్వామి వర్గాలైన జమీందార్లు తప్ప సంపన్న, మధ్యతరగతి వారు తిరుగుబాటు దార్ల పట్ల ప్రత్యర్థి ధోరణి లో ఉన్నారు. సంపన్నులు తిరుగుబాటు పట్ల ఉదాసీనంగా లేదా బహిరంగంగా శత్రుభావం ప్రకటించటమో చేశారు. సిక్కులు & అయోధ్య తాలూకాదార్లు సైతం

imp ప్రభుత్వం ఇచ్చిన ఆశ్వాసనలతో తిరుగుబాటు నుంచి విరమించారు.

రైతాంగం దాడికి గురైన వడ్డీ వ్యాపారులు తిరుగుబాటు పట్ల శత్రుత్వం వహించారు. తిరుగుబాటు దార్ల దోపిడి & ఆగడాల వ్యాపారులు కూడా దూరమయ్యారు. చదువుకున్న వారు సంస్కరణాత్మక వర్గమైన బెంగాలు జమీందార్లు, విదేశీ వాణిజ్యం నుంచి బ్రిటిషువారితో సంబంధం ద్వారా సంపాదించుకొనే బడా వర్తకులంతా బ్రిటిషువారినే బలపరిచారు.

విశేషించి ఆధునిక భారతీయ విద్యావంతులు

imp సైతం బ్రిటిషు వారి వల్ల దేశం ఆధునిక పథం లో పయనిస్తుందని నమ్మి, అంధ విశ్వాసాల కారణంగా మన తిరుగుబాటుదార్ల విశ్వాసాలచే ప్రేరేపితమైన తిరుగుబాటు ను వ్యతిరేకించారు.

పైగా ఈ తిరుగుబాటు పరిమితమైన ప్రాంతీయ స్వభావం కలిగింది. బొంబాయి, మద్రాసు ప్రాంతాలు విధేయంగానే ఉన్నాయి. సింధ్, రాజస్థానలు ప్రశాంతంగానే ఉన్నాయి. పశ్చిమ బీహారు, అవధ్, రోహిలఖండ్, ఢిల్లీ, చంబల్-నర్మదల మధ్య ప్రాంతం మాత్రమే తిరుగుబాటు ప్రధానంగా జరిగిన స్థలాలు. ఇక దక్షిణ భారతదేశంలో దాదాపుగా తిరుగుబాటు ప్రభావానికి లోను కాలేదు.

అందువల్ల కేవలం పాల్గొన్నవారి రీత్యాగాని లేదా ప్రభావితమైన ప్రాంతాల రీత్యాగాని ఈ తిరుగుబాటుకు యావద్దేశ స్వభావం లేదు.

ఈ తిరుగుబాటు దార్లు "జాతీయత" అన్న భావం ఇంకా ఎరుగలేదు. వారు తమ తమ రాజ్యాలకు విధేయత వహించడాన్నే దేశభక్తిగా ఎంచారు. ఆధునిక జాతీయత కాంగ్రెసు స్థాపన తర్వాత కలిగిన భావం. అందువల్ల ఈ తిరుగుబాటుకు జాతీయ స్వభావం లేదు.

తిరుగుబాటు దార్లలో శ్రేణుల వంటి వర్గం ✓ అన్ని తరగతుల వర్గాలు సిపాయిలు, జమిందార్లు, సంస్థానాధీశులు, సామాన్య ప్రజలు మొదలైన వారు తిరుగుబాటును చేసినవారు అందరు, వ్యక్తిగతమైనవారు కూడా చేతులు కలపడం గమనించవచ్చు. తిరుగుబాటుకు వర్గ స్వభావం లేదు.

తిరుగుబాటు ఆధునిక స్వభావం కలిగి లేదు.

విప్లవకారులు ఆంగ్లేయులు/పాశ్చాత్యులు చెప్పే ఆదర్శాలు, ఆధునికమైన సాంకేతిక సాధనాల్ని వినియోగించుకున్నారు. కాని తిరుగుబాటుదార్లు వాటిని వినియోగించుకోలేకపోయారు. విప్లవకారులు ఆధునిక యుద్ధసామాగ్రి వాడగా తిరుగుబాటుదార్లు మాత్రం బల్లేలు, కత్తులు, కటార్లు వంటి పురాతనమైన ఆయుధాలనే వాడారు.

తిరుగుబాటు లో సిపాయిలు ముఖ్య పాత్ర వహించినా వారు దానికి క్రమబద్ధమైన స్వభావాన్ని అందించలేకపోయారు. వారు సామాన్యపౌరులు, స్వార్థపరులతో కూడా ఒక్కొక్కప్పుడు క్రూరంగా ప్రవర్తించేవారు. పెట్టుబళ్లు సిపాయిలచే దోపిడీ చేయబడిన ప్రజలు వారిని ద్వేషించారు కూడా.

హిందూ - ముస్లిం ఐక్యత ఈ తిరుగుబాటు కి మతసామరస్య స్వభావాన్ని ఆపాదించింది. సిపాయిలతోపాటు, సామాన్య ప్రజలతో సంబంధం మత సామరస్యం చాటుచేసుకుంది. బహదూర్‌షా ని అందరూ రాజుగా అంగీకరించటం, తిరుగుబాటుదార్లు ఆక్రమించిన ప్రాంతాల్లో గోవధ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం మొ|| ఉదాహరణలు.

తిరుగుబాటు చెలరేగినప్పుడు భారతీయులందరూ ఒక పక్షాన ఆంగ్లేయుల్ని వ్యతిరేకించటం చేయలేదు. అందువల్ల ఈ తిరుగుబాటు కి జాతీయోద్యమ స్వభావం లేదు. నాటి భారతీయుల్లో ఐక్యత లేదు.

తిరుగుబాటు లో సమర్థులైన నాయకులు

లేరు. బహదూర్ షా వయసులో, అసమర్థుడు. నానాసాహెబు భోగలాలసుడు. పైగా ఈ నాయకుల మధ్య సహకారం లేదు. పరస్పరం అనుమానం, అసూయ పెంచుకొని ఆత్మహత్యా సదృశకరమైన ఘర్షణల్లో మునిగారు. మొత్తంలో అయోధ్య బేగం మౌల్వీ అహ్మదుల్లాతో కయ్యానికి దిగింది. ఇలా తిరుగుబాటు నాయకులు స్వార్థం, మతతత్వం లక్షణాలుగా కలిగి ఉంది. నాయకులతో పాటు సామాన్య సిపాయిలు కేవలం ఒక ప్రాంతంలో ఆంగ్లాధికారాన్ని కూలదోసే వరకు కలిసి పోరాడిన వారు పతనం చేసిన తర్వాత పరస్పరం కలహించుకోవటం లేదా విడిపోవటం గమనించవచ్చు.

ఆంగ్లేయులు ఆక్రమించిన ప్రాంతాల్లో కొత్తగా విధించిన భూమిశిస్తు వలన సిపాయిల కుటుంబాలు నష్టాలు పడ్డారు. సిపాయిలు సాధారణ ప్రజానీక ఆసక్తులతో తాదాత్మ్యం పొంది ఆంగ్లపాలన వల్ల ఒరిగే దుష్ఫలిత ఎదిరి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిపిన తిరుగుబాటు కావున ఇది 'రాజకీయ చర్య' అని కె. ఎన్. పణికర్ ఈ తిరుగుబాటు స్వభావాన్ని గూర్చి చెప్పారు.

తిరుగుబాటు కు ముందు దారితీసే

పథకం, ప్రణాళిక, వ్యవస్థీకరణ లేవు. అంటే తిరుగుబాటు మొదలయ్యాక ఈ వాటి కోసం కృషి చేశారని

గమనించాల్సిన అంశంగా K.N. పణిక్కర్ వెల్లడించారు. ఢిల్లీని ఆక్రమించగానే "కోర్టు ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్" ని ఏర్పాటు చేసి ప్రాంతీయ పాలన కి ఏర్పాటు చేశారు. ఈ కోర్టు చక్రవర్తి పేరు మీద మెజారిటీ ఓటు లా నిర్ణయాలు తీసుకునేది. తక్కిన ప్రాంతాల్లో కూడా ఇలాంటి వ్యవస్థల ఏర్పాటు కు ప్రయత్నం జరిగింది. ఏమైనా తిరుగుబాటు చేయడానికి / జరపడానికి మాత్రం నిర్దిష్ట వ్యవస్థ గాని, తిరుగుబాటు దార్ల కార్యకలాపాల్ని నియంత్రించే, నిర్దేశించే ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక గాని ఏమీ లేవు.

1857 తిరుగుబాటు ప్రధానంగా ఫ్యూడల్ స్వభావం కలిగి ఉన్న జాతీయ అంశాల్ని కలిగి ఉందని గ్రోవర్ మరియు గ్రోవర్ లు అభిప్రాయపడ్డారు. అవధ్, రోహిల్ఖండ్ మరియు ఉత్తర భారత ప్రాంతాల్లోని ఫ్యూడల్ భావాలు తిరుగుబాటు కు కారణం కాగా పాటియాలా, గ్వాలియర్, హైదరాబాదు మొ|| ఫ్యూడల్ రాజులు దాని అణచివేతకి సాయం చేశారు.

ఈ విధంగా 1857 తిరుగుబాటు స్వభావాన్ని విశ్లేషించవచ్చు. ఈ తిరుగుబాటు స్వభావాన్ని పరిశీలించడం వల్ల అది భవిష్య భారత స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తి నిచ్చిన 'ఒక గొప్ప తిరుగుబాటు' అని వెల్లడౌతుంది.

Q. British rule in India: A blessing or a curse. (145)

జ: 18వ శతాబ్దంలో కులం, (అంటరానితనం) బాల్యవివాహాలు,
సతీ సహగమనం వంటి దురాచారాలు భారత సామాజిక
వ్యవస్థను తలక్రిందులు చేయడం చేత, ఇండియా ఆర్థిక
వ్యవస్థ స్తబ్దుగా ఉండటం చేత, రాజకీయ స్థిరత్వలేక,
అరాచక అవస్థలో భారత రాజకీయ వ్యవస్థ
అస్తవ్యస్తంగా ఉండటంచేత ప్రారంభకాలంలోని
బ్రిటిష్ పరిపాలకులు (administrators), చరిత్రకారులు
ఇండియా చరిత్రలో 18వ శతాబ్దాన్ని "చీకటియుగం"
గా ప్రకటించారు, ఇండియాను బ్రిటన్ జయించడాన్ని
సమర్థించారు ఇండియాలో మార్పు తేవాలని, భారత
దేశ నాగరికతలో స్తబ్దత చోటుచేసుకుందనే
భావనతో ఇంగ్లీషు వారి రచనలలో చోటుచేసుకున్నాయి
ఇండియాకు సంస్కరింపబడిన విద్యావిధానాలు,
చక్కని పరిపాలనలకు ఉపయోగకరమైన శాసనాలు
బ్రిటిష్ పాలన అవసరం అనేది బ్రిటిష్ వారలలోని
బలీయమైన అంశాలు
~~(బ్రిటిష్ పాలనను సమర్థించి)~~ అంగీకరిస్తూ ముఖ్యంగా
ఆవిష్కరించిన భారతదేశ వర్గాన్ని.
(ఈ వర్గం బ్రిటిష్ పాలనను సమర్థించేది) దృష్టిలో
ఉంచుకొని ఇండియాకు బ్రిటిష్ పాలన ఒక వరం

బ్రిటిష్ పండితులను "అని, ప్రచార గ్రంథాలు సంధించారు.
ప్రపంచంలోని అనాగరిక ప్రజలను నాగరికులుగా
అభివృద్ధి పరిచే బృహత్తర కార్యక్రమాన్ని బ్రిటన్ తన
బాధ్యతగా భుజస్కంధాలపై వేసుకుందని, బ్రిటిష్ కవుల,
పండితుల, రచనల్లో "తెల్లవాడి" ఈ బాధ్యతే పదే పదే
చోటు చేసుకునేది. బ్రిటిష్ పాలన ఆధ్వర్యంలో
భారతదేశం ఆధునీకరణం పొందిందనే అభిప్రాయం వారికి
ఆంగ్లో-అమెరికన్ విశ్వవిద్యాలయాలలో
వర్ధిల్లుతూ వస్తున్నంత కాలం వర్తిస్తుంది. అయితే
పేరుగాంచిన భారతదేశ పండితులు, కొంతమంది
ఇంకా రచయితలు ~~బ్రిటిష్~~ ఇండియాలో
బ్రిటిష్ వలస పాలనలోని "నిష్ఫలమైన
ఆధునీకరణను", "పనిలో సాధించిన విధానాలను",
"అనంతంగా పెరుగుతూ పోయిన దురవస్థను"
ఎత్తి చూపారు.

పై అంశంపైన చరిత్ర పుస్తకాలలో
చర్చ అనంతంగా కొనసాగుతూనే ఉంటుంది.
ఇండియాలో బ్రిటిష్ పాలన వరకూ,
గ్రామం అనేది పంటలపైబడి వ్యక్తిగత
వ్యవసాయంపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు

పైపెచ్చు దారుణాలు రెండువందల ఏళ్లపాటు (7)

బ్రిటిషు వారు సాగించిన 'సంపద తరలింపు', ఆర్థికంగా మనదేశాన్ని కొల్లగొట్టి

'భరతఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనిపించేలా మనదేశాన్ని పీల్చిపిప్పి చేసిన వైనం విస్మయంగా వారి పాలన శాపమనే భావింపచేస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న ఆధునీకరణ కాస్త ఆలస్యంగా అయినా భారత్ ను ఎలాగూ చేరేది. అందువల్ల వారి పాలన వల్లే ఆధునీకరణ వచ్చిందని అందుకే వారి పాలన వరమని భావించడం ఒట్టి భ్రమ. భారతీయ సంస్కృతి, గతి చరిత్రల మీద అవగాహన గల వారెవరూ దీన్ని అంగీకరించ లేరు.

ఆర్థిక దోపిడీ → కార్న్‌వాలిస్, విలియం బెంటింక్

అణచివేత, క్షామయం → వెల్లింగ్డన్

వరం → జాతీయత

శాపం → విభజన

సిపాయిల తిరుగుబాటు 1857

1857 తిరుగుబాటుకు గల కారణాలు

రాజకీయ కారణాలు

1) బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణ కార్యక్రమం
   - సైన్య సహకార పద్ధతి (సంస్థానాల సైనికులు నిరుద్యోగులకు దారితీసింది)
   - రాజ్యసంక్రమణ సిద్ధాంతం — డల్హౌసి
   - అయోధ్య దురాక్రమణ Policy of Meditisation

— భరణాల నిరాకరణ (నానాసాహెబ్)
— బిరుదుల రద్దు (మొఘల్ చక్రవర్తి)
— సంస్థానాల ఆక్రమణల వల్ల కొలువు లేని ఉద్యోగులు నిరుద్యోగులయ్యారు.

2) కారన్‌వాలిస్ ఐరోపాకరణ (Europeanisation) విధానం
— పరిపాలన, సైన్యం, న్యాయ వంటి ఉన్నత రంగాల్లో భారతీయుల్ని ఉన్నత పదవుల్లోంచి తొలగించారు, ఈ పదవులకి వారు అనర్హులని ప్రకటించారు. తిరుగుబాటుదార్లు కూడా ప్రకటనల్లో ఈ దారుణ వివక్షతని ఎండగట్టారు.

3) ఆంగ్లేయుల జాత్యహంకార విధానం
4) న్యాయపాలనలో పక్షపాతం (ఇల్బర్ట్ 1883 లో పరాకాష్ట ?)

ఆర్థిక కారణాలు

— ఆంగ్లేయుల భూమిశిస్తు విధానం వల్ల రైతులు నానా కష్టాలు పడ్డారు.
— కంపెనీ మొదట్లో వస్త్ర కళాకారుల్ని నిర్బంధంగా నష్టపోయేలా ~~[illegible]~~ ముడి సరుకుల ఎగుమతులు, ఉత్పత్తుల దిగుమతులు చేయడం ద్వారా
+
తర్వాత స్వేచ్ఛా వ్యాపార విధానం ద్వారా చేతివృత్తుల వారు జీవనోపాధి కోల్పోయేందుకు కారణమైంది.
— తోటల్లో రైతుల్ని బానిసలుగా వాడుకోవడం
— ఆదరించే సంస్థానాధీశులు లేక వర్తకులు, కారులు, సంప్రదాయ విద్వత్ పండితులూ నష్టపోయారు.
— విద్యావంతులు నిరుద్యోగులై అసంతృప్తి లో ఉన్నారు

— భూమిశిస్తు విధానం లోని లోపాల వల్ల తరచూ భూస్వాముల, రైతుల భూమి పై యాజమాన్య హక్కుల్ని బకాయిల పేరిట ఈ అమ్మకపు చట్టాల (sale laws) కింద తెచ్చేవారు.

— వాయువ్య ప్రావిన్సుల్లో మహల్వారీ శిస్తు విధానం తాలూకాదార్ల & మాల్గుజారీగా ఉండి గ్రామ జమిందార్లతో

పత్తేదార్లు పత్తీదార్ల తోనే ప్రత్యక్ష శిస్తు నిర్ణయానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఇది గ్రామాల ని preserve చేయడానికి గాను తోడ్పడింది. థామసన్ నియమిత శిస్తు నిర్ణయం లేదా తాలూకాదార్ల పై ఈ మహల్వారీ విధానం అవలంబించింది. ఫలితంగా

- దీర్ఘకాలంగా తాలూకాదార్లందరూ ఒక్క దశాబ్దం లోపలే వారి ఎస్టేట్లన్నీ కోల్పోవాల్సి వచ్చింది.
- లబ్ధిదారులుగా భావించబడ్డ గ్రామ జమిందార్లు సైతం భారీ మదింపుల వల్ల కౌలుదార్లుగా మారడం లేదా అప్పుఇచ్చేవాడి దయ మీద ఆధారపడాల్సి వచ్చింది.

మూల కారణాలు

— ప్రభుత్వం క్రైస్తవానికి సహాయం చేయడం
— విద్యాలయాల్లో క్రైస్తవ బోధన
— సైన్య తదితర ప్రభుత్వ ఉద్యోగాలను క్రైస్తవులకే మిషనరీలకు ఇవ్వడం, మతం మార్చుకున్నోళ్లకు ఇవ్వడం
— సాంఘిక సంస్కరణల చట్టాల్ని మతం లో జోక్యం లా చూడడం
— ఉత్తరాది క్రైస్తవ మతం మార్చుకున్నా వారికి ఆస్తి లో వాటా ఉంటుందని చట్టం చేయడం
— కంపెనీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో మార్క్వెస్ నుండి సైనికాధికారులైన వీలర్, ఎడ్వర్డ్స్ ల వరకూ బహిరంగంగానే హిందువుల్ని క్రైస్తవులుగా మార్చడం ఒక కర్తవ్యంగా చూడటం
— నిజానికి "మోసపు రహస్యం" అన్న సిద్ధాంతం కి. శ. 8 ఒక అది
[illegible] దార్ల కుయుక్తుల వల్ల తెలుస్తుంది.

సిపాయిల్లో అసంతృప్తి

- సర్వీసు నిబంధనల్లో వివక్షత
- జాతి వివక్షత
- మత విశ్వాసాల్ని దెబ్బతీస్తున్నారని 1806, 1824, 1844

తక్షణ కారణం

- తూటాలకి ఆవు, పంది కొవ్వు పూస్తారని ...

Major Causes → మత రక్షణ
Europeanisation

C

పల్లవి. ఆకురాతి

Paper II

Chapter – 6.

Early Indian Nationalism :

Social background

తొలి భారత జాతీయత : సాంఘిక నేపథ్యం

ఒకే జాతి, భౌగోళిక ప్రాంతం, భాష, మతం, చారిత్రక వారసత్వం, సంప్రదాయాలు, సాధారణ ప్రయోజనాలు, సాధారణ రాజకీయ సంస్థలు, రాజకీయ విలువల & సంబంధించిన సిద్ధాంత సూత్రాల మొ॥ వాటి ఆధారంగా ఒక జనసమూహం లో తామంతా ఒకటే అన్న నమ్మకం / భావం జనించినప్పుడు అది జాతీయత కు దారి తీస్తుంది. పైవిలా అన్నీ తప్పని సరిగా ఉండాల్సిన అవసరం లేదు. బయటి వారి ఆధిపత్యానికి లోబడక తాము స్వతంత్రంగా కలిసి జీవించాలన్న ప్రజల కోరిక యొక్క బలం మీద జాతీయత ఆధారపడి ఉంటుంది. భారత జాతీయత జనించడానికి ఎన్నో కారణాలు ప్రధానంగా ఆ ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి పొందే లక్ష్యం గా జనించింది. ఆంగ్ల పాలనా స్వభావమే భారతీయులలో జాతీయత ను రగుల్కొల్పింది. ఆంగ్లేయుల పాలన - దాని ఫలితాలు (ప్రత్యక్ష, పరోక్ష ఫలితాలు) భారత జాతీయోద్యమానికి కావాల్సిన

పరిస్థితులను , భౌతిక - జైవిక - వైజ్ఞానిక పరిస్థితులు అందిస్తాయి.

జాతీయుల పై దాడి చేసిన వలసవాదం వలన పాలనా విధానం లాగే ఉంది. భారత్ లో ఆంగ్లేయుల పాలన మన దేశ పారిశ్రామిక అవసరాల కోసం, అభివృద్ధి కోసం వాడుకోవడమే ధ్యేయంగా గలది. ఈ విధంగా మన భారతీయులు గ్రహించారు. తమ ఆర్థిక వ్యవస్థకు , సాంస్కృతిక - వైజ్ఞానిక ప్రగతి / ... ఆస్కారాలని నాశనమని గ్రహించారు. కాదు భావం రాను రాను ఆర్థిక సంక్షోభం భారతీయులందరి చెంత పెరుగుతూ వుంది.

1) రైతులు: ఆంగ్ల ప్రభుత్వం తమ భూమిలో అధిక మొత్తాన్ని భూమి శిస్తు కింద వసూలు చేస్తుందని ; తమను దోపిడీ చేస్తున్న జమిందారులకు పోలీసులు, కోర్టులు, ప్రభుత్వాధికారులు కాపు కాస్తున్నారని ; వడ్డీ వ్యాపారులు తమను అధిక వడ్డీలతో పిండుకు తినడమే గాక మోసం తో తమ భూములే స్వాధీనం చేసుకుంటున్నారని రైతులు గ్రహించారు.

ఫలితంగా జమీందారులు, వడ్డీ వ్యాపారులు &
పేదరికంగా రైతులు పలు ఉద్యమాలు చేసేవారు.
వాటిలో నీలిమందు ఉద్యమం (1859-60),
పాబ్నా ఉద్యమం (1870 లో.. 1880 దశాబ్దాల్లో)
దక్కను రైతు ఉద్యమం వంటి ముఖ్యమైనవి. వీటిని
ప్రభుత్వం శాంతిభద్రతల పేరుతో పోలీసులు, సైన్యం
అణచి వేసేవారు.

2) చేతివృత్తుల వారు - కళాకారులు : విదేశాల్లో
ముఖ్యంగా బ్రిటన్ లో తయారైన వస్త్రాల
దిగుమతి చేసి చౌకగా అమ్మడం ద్వారా మనవారు
జీవన వృత్తి కోల్పోయారు. (ప్రభుత్వం అవలంబించిన
ఏకపక్ష స్వేచ్ఛా వ్యాపార (unilateral free-trade)
విధానం వలన, తమను ఆదుకోవడం పై
ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలన వారు అసంతృప్తి
చెందారు (ముఖ్యంగా చేనేత కార్మికులు)

3) కార్మికులు :- ఆధునిక పరిశ్రమల స్థాపన
వలన భారత సమాజంలో ఏర్పడిన నూతన
సాంఘిక వర్గం ఈ కార్మికులు. సంఖ్యా పరంగా తక్కువే
అయినా వీరు ఒక నూతన సాంఘిక దృక్పథానికి తెర
తీశారు. వారి ప్రయోజనాలు - దృక్పథం మొదట
నుంచి "అఖిల భారత స్థాయిలోనే" ఉండేవి.
భారత కార్మికులు ప్రత్యక్షంగానూ బయటూ

దయనీయమైన పరిస్థితుల్లో నివసించే/వారు. (x)

(టీ, కాఫీ, టీ, నీలిమందు ప్లాంటేషన్లలోని కూలీల

స్థితి మరీ దారుణంగా ఉండేది. (x) 1889 నుండి

వారి వేతనాలు తగ్గించేవారు. [తగ్గిపోయాయి.]

వారిని ప్లాంటేషన్లలోనే నిర్బంధంగా ఉంచేవారు

చె/యటమనుకునే/వారిని శారీరకంగా బలప్రయోగం చేసేవారు.

భారతీయ కార్మికులు తర్వాతి కాలం లో జాతీయోద్యమంలోని

మైన సామ్రాజ్యవాద వ్యతిరేక కార్యకలాపాలలో

పాల్గొనడంలో అందుకే అవకాశం లభించదు.

4) పారిశ్రామిక పెట్టుబడిదారులు: 1858

తర్వాత వృద్ధి చెందిన ఈ వర్గం భారీ పెట్టుబడిదారు

లతో పాటు పెద్దది వచ్చింది. అధికారిక/ప్రభుత్వ

వ్యాపార, సుంకాల, రవాణా మరియు ఆర్థిక విధానాలు

తమ వృద్ధిని ఎలా అడ్డుకుంటున్నది వీరు గుర్తించారు.

స్వతంత్ర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న

వీరు ప్రతి అంశంలోనూ ఆగ్రహాన్ని తెలపాల్సి

వచ్చింది. పాతుకుపోయిన విదేశీ పెట్టుబడి

దారుల నుండి ఆరంభదశలో ఉన్న తమను

ఆదుకునేందుకు ప్రభుత్వం ఎట్టి చర్యలూ

తీసుకోకపోవడం వీరిని మరింత దెబ్బగొట్టింది.

ప్రపంచంలో మొత్తంగా వేగంగా స్వేచ్ఛా వ్యాపార

స్వతంత్ర భారత్ ను ఉమ్మడి/సమాఖ్యం ... అది
క్రమేపి ఐ.ఏ.ఎస్‌లు / బ్యూరోక్ ద్వారా రక్షణ కల్పించబడటానికి
బదులుగా చెయ్యడంలో మన పెట్టుబడిదారులు తీవ్ర
నిరాశకు గురయ్యారు. భారత్‌లో లభ్యమయ్యే
చౌక కార్మిక బలాన్ని ఉపయోగించుకునేందుకు మన దేశంలో
బ్రిటిష్ పారిశ్రామిక సామ్రాజ్యవాదులు ఏర్పాటు చేసిన
అనుబంధ పరిశ్రమల నుండి తీవ్ర పోటీని,
అనాటివేళలవి. మనవారు ఎదుర్కోవలసి వచ్చింది.
దేశంలో వారు తమ ప్రయోజనాలకు బ్రిటిష్ పాలనకు మధ్య
వైరుధ్యాన్ని గుర్తించారు. జాతీయ ప్రభుత్వ ఆవశ్యకత
తెలుసుకున్నారు. అయితే ధనవంతులవడం వలన,
(men of property) బలహీనమైనప్పటికీ అభివృద్ధి
చెందుతున్న తరగతికి చెందిన వారు కావడం లో
తలు పాలనాపరమైన (adm favours) కోసం
ప్రభుత్వం మీద ఆధారపడటం, చేతన వారు
ప్రభుత్వంతో ప్రభుత్వాన్ని వెంటనే, ప్రత్యక్షంగా
(విముఖంగా తెలపలేకపోయారు) ఎదుర్కొనలేకపోయారు.

5) ఉదయిస్తున్న విద్యావంతులు/ భారతీయ విద్యావంతులు:
వీరు బ్రిటిష్ పాలనను ప్రగతి కారకంగా భావించారు.
భారతదేశాన్ని ఆధునీకరించడానికి పాశ్చాత్యీకరించేందుకు
బ్రిటిష్ పాలన తోడ్పడుతుందనుకున్నారు. బ్రిటిషు వల్ల బదులు
ఇంగ్లాండులా వలె మన దేశంలో కూడా ఉత్పత్తి శక్తుల్ని

పెంచుకున్నందుకు ఉపయోగపడతాయని భావించారు. అయితే
19 వ శతాబ్దాంతానికల్లా వీటి కి గల భ్రమలు
తొలగిపోయాయి. తమ అంచనాలు, అభిప్రాయాలు
అవి ఆంగ్లపాలకుల నైజాన్ని సహజంగా ఉద్దేశం చేసినట్లే
మారలేదని తెలుసుకున్నారు. బ్రిటిష్ పెట్టుబడిదారులు
భారతను ఆర్థికంగా బలహీనపరిచి వెనుకబడిన,
అభివృద్ధి చెందని దేశంగానే ఉంచేందుకు ప్రయత్నం మీద
ఆర్థిక దోపిడీని గమనించారు. భారతీయులు
సామాజికంగా ఎదగాలని ప్రయత్నించేవారి
కష్టపెడతారు. పైగా వారిపట్ల ద్వేషంగా
భారత లోని ఉండటంలో భారతీయులు సామాజికంగా
ఆధిపత్యం తమ వారికే చెందుతున్నారు. భారతీయులు
అధిక పోస్టులకు అర్హులైనవారికి ఉపయోగపడేలాగా
మన వారికి, విద్య, వ్యక్తిగత పోస్టులను
అప్పగించారు. దాదాపు ప్రభుత్వ ఉద్యోగాలు ఆంగ్లేయుల
లోనే భారతీయ దేశాల ఉద్యోగ విద్యా వ్యాప్తి,
ఆధునిక భావాల వ్యాప్తి వల్ల వలసవాద - ద్వేష
భావాన్ని వీరు గమనించారు. ఆంగ్లేయుల
పారద్రోలాల్సిన అవసరాన్ని మెల్లగా గుర్తించారు.

6) జమీందారులు, భూస్వాములు, సంస్థానాధీశులు (7)
ప్రభుత్వాలు ఆంగ్లేయుల పాలన లో సుఖపడి
ఉండటం తో చివరి వరకు వీరిలో చాలామంది
ఆంగ్లేయులను సమర్థించినారు. అయితే వీరిలో
కూడా దేశభక్తి చేత పలువురు జాతీయోద్యమం
లో పాలుపంచుకున్నారు.

7) ఉన్నత ప్రభుత్వోద్యోగాలలో ఉన్న భారతీయులు
ఉన్నత జీవన ప్రమాణాలు, అధికారం హోదా మొ॥
లభించటం చేత చివరి వరకు దాదాపుగా
ఆంగ్లేయులను సమర్థించినారు. అయితే సమకాలీన
జాతీయోద్యమ ప్రభావంచే వెల్లువెత్తుతున్న దేశభక్తి
చే ఉత్తేజితులైన కొందరు స్వాతంత్ర్యోద్యమంలో
చేరారు.

8) పాశ్చాత్య విజ్ఞాన వంతులయిన మేధావులు,
బోధకులు మొ॥ వారిలో రెండు వర్గాలు బయలు
దేరాయి. ఒక వర్గం వారు ప్రగతిశీల ధోరణితో
జాతీయోద్యమాన్ని సమర్థించారు. కాని ఇంకో
వర్గం వారు తమ పాశ్చాత్య హోదాని నిలుపు
కొనేందుకు ఆంగ్ల ప్రభుత్వానికి మద్దతునిచ్చారు. వారు
ప్రభుత్వం నుంచి పెన్షన్లు, బహుమతులు,
బిరుదులు, గౌరవాలు ఉద్యోగాలు పొందారు

గుడులు, మఠాలు, మసీదులు, గురుద్వారాలు వంటి మతసంస్థలపై అధికారం చెలాయించడం వంటి సౌకర్యాలు పొందేవారు.

అయితే ఆంగ్లేయుల జాతి అహంకారం, జాతి ఆధిక్యతా విధానం మాత్రం సాంఘికవ్యవస్థలో పనిచేయుండగా ~~[illegible]~~ ఆత్మగౌరవం గల భారతీయులు అందరిలోనూ జాతీయతను రేకెత్తించింది. 19వ శతాబ్దం ద్వితీయార్థంలో పాలక - పాలితుల భేదం విస్తృతమయ్యింది. [illegible] నందు వలస సామ్రాజ్యవాద విధానాన్ని ప్రోత్సహించేందుకు గాను తెల్లవారు నల్లవారి కన్నా గొప్పవారని జాతి దురహంకార భావం ప్రబలింది. కిప్లింగ్ మనదేశంలో ఆంగ్లేయులు బహిరంగంగానే భారతీయులు తక్కువజాతి వారని వారిని పాలించడానికి భగవంతుడు తమను సృష్టించాడని చెప్పుకున్నారు. భారతీయుల్ని తమ తో కలిసి ప్రయాణించరాదని, తమ పిల్లల్ని అడుగుపెట్టరాదని నిర్బంధం చేశారు. <u>మేయో</u> మరికొందరు ప్రొటెస్టెంట్ గవర్నర్లు రాసిన లేఖలో

" మా క్రింది అధికారులకు స్వామిభక్తి ఆంగ్ల పెద్దమనుషులమని, ఒక తక్కువ

జాతిని పరిపాలించడమనే గొప్ప కార్యం చేయడంలో నిమగ్నులమయ్యి ఉన్నామని తెలియచేయండి"

అని రాసాడు, ఇది వారికి గల జాతిదురహంకారానికి సాక్ష్యం. ఈ జాత్యహంకారం ఆత్మగౌరవం గల భారతీయులందరూ ఐక్యమై ఎదుర్కొనేప్పుడు సహజంగానే ఒక్కటిగా భావించేట్లు చేసింది.

ఈ విధంగా బ్రిటిష్ వారి వలన లభించిన హానికరమైన అనుభవాలు భారతీయులందరినీ వారి వారి సాంఘిక వర్గాలతో నిమిత్తం లేకుండా వేదికలపై నిలిపి వారి సాధారణ శత్రువుని ఎదుర్కొనేందుకు పురికొల్పాయి.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

* తొలి జాగీరుదారుల యుగం లో రైతు ఉద్యమాలు *

రైతు ఉద్యమాలకి గల కారణాలు:

వలస ఆర్థిక విధానాలు, కొత్త భూమి శిస్తు విధానాలు వలస పాలనా - న్యాయ వ్యవస్థలు; హస్తకళా పరిశ్రమలు కూలిపోవడం, తద్వారా భూమి మీద ఆధారపడిన వారి సంఖ్య విపరీతంగా పెరగడం, ఇవన్నీ సాంప్రదాయిక భారత వ్యవసాయక నిర్మాణాన్ని మార్చివేసి భారత రైతుని నిరుపేదని చేశాయి.

పెద్ద పెద్ద జమిందారీ ప్రాంతాల్లో రైతులు జమిందార్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి బతకాల్సి వచ్చేది. ఆ జమిందార్లు రైతుల్ని నిలువుదోపిడి చేయడం, అనధికార చెల్లింపులు చెల్లించమని ఒత్తిడి తేవడం, నిర్బంధ చాకిరీ (begar) చేయించుకోవడం మొ॥ వాటికి గురి చేసేవారు.

రైత్వారీ విధానం అమలులో ఉన్న చోట ప్రభుత్వమే ఒక పెద్ద జమిందారులాగా వ్యవహరించేది. ప్రభుత్వమే అత్యధికంగా భూమిశిస్తు విధించేది. దాంతో గత్యంతరం లేక రైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి భూమిశిస్తు చెల్లించాల్సి వచ్చేది. క్రమక్రమంగా

రైతులు తమ భూముల మీదే కౌలుదార్లుగా,
షేర్-క్రాపర్లు గా చివరకు భూమిలేని వ్యవసాయ
కూలీలుగా మార్చబడేవారు. వారి భూములు,
పంటని, పశు సంపదని భూస్వాములు, వడ్డీ వ్యాపారులు,
ధనిక రైతులు కబళించే వారు.

ఇలా అనేకమైన దోపిడి

ఇక తెల్లవారితే మని రైతులు భూమిలేనప్పుడు
వారు ఈ బాధలెంతకు, దోపిడి కి ఎదురు
తిరిగేవారు. వారి గురి దేశాయి భూస్వాముల మీదా,
వడ్డీ వ్యాపారుల మీదా ఉండేది. అయితే ఉద్యమాలు
ఉద్యమకారులు తెలియపోయారు వారు తమ నిజమైన శత్రువు
వలస సామ్రాజ్యవాద విధాన శక్తులే అని తెలుసుకున్నారు.

రైతు ఉద్యమాల స్వరూప - స్వభావాలు (13)

స్వాపి
రంగపూర్
ఫరైజీ
మైసూర్
మోప్లా
↓
రైతులే ప్రత్యక్షంగా

1857 కు పూర్వం జమీందార్లు, చిన్న చిన్న సామంతుల నాయకత్వం కింద జరిగిన పోరాటాలను బట్టి కర్షకులు ద్వితీయంగా పనిచేశారు. 1857 లో జరిగిన తిరుగుబాటు దీనిని నిరూపించింది. అయితే 1858 తర్వాత బ్రిటిష్ పరిపాలనలో కర్షక ప్రతిఘటన స్వభావం లో కొంత మార్పు వచ్చింది. ఇప్పుడు రైతులు తమ కోర్కెలను తీర్చుకోవటం కోసం, విదేశీ తోటల యజమానులకూ, దేశంలోని కొత్తగా నియమించబడ్డ జమీందార్లకూ, వడ్డీ వ్యాపారులకూ వ్యతిరేకంగా ప్రత్యక్ష పోరాటం జరిపారు.

~~ఈ~~ జాతీయోద్యమ కాలం లో జరిగిన రైతుల ఉద్యమాల స్వభావాన్ని కింది విధంగా పరిశీలించవచ్చు.

1) 1857 తర్వాత రైతు ఉద్యమాలలో చెప్పుకోదగ్గ మార్పు సంభవించింది. సంస్థానాధీశులు, ముఖ్యులు, జమీందార్లు కాక రైతులే వ్యవసాయిక ఉద్యమాలలో ప్రధాన శక్తులు గా ఎదిగారు. ఇప్పుడు వారు తమ కోర్కెల కోసం స్వయంగా తమ అసలైన శత్రువులైన విదేశీ తోటల యజమానుల మీద, దేశీయ జమీందారులు,

వడ్డీ వ్యాపారుల మీదా ప్రత్యక్ష పోరాటం జరిపారు. వారి కోరికలు దాదాపుగా ఆర్థిక అంశాల మీదనే కేంద్రీకృతమయి ఉండేవి.

2) వారి పోరాటాలు <u>నిర్దిష్టమైన</u>, <u>పరిమితమైన</u> <u>లక్ష్యాల</u> కోసమూ, ప్రధానమైన కొన్ని సమస్యల నివారణ కోసమూ నిర్దేశించబడేవి. సామ్రాజ్యవాదాన్ని వారు తమ లక్ష్యం గా ఎంచలేదు. వారి అధీనతను, దోపిడిని పోషిస్తున్న ప్రస్తుత వ్యవస్థను అంతం చేయడం కూడా వారి ధ్యేయం గా లేదు. ప్రభుత్వాన్ని తల్లక్రిందులు గా చేయడమన్నది వారి లక్ష్యం కాదు.

3) ఈ ఉద్యమాల ప్రాంతీయ విస్తరణ కూడా పరిమితం గా ఉండేది. అవి కొన్ని / కొంత <u>నిర్దుష్ట</u> <u>ప్రాంతాలకే</u> <u>పరిమితమై</u>, ఒక దానితో ఒకటి ఎట్టి సంబంధం కలిగి ఉండేవి కావు.

4) ఈ <u>ఉద్యమాల నిర్మాణాలు</u> <u>కూడా</u> <u>తాత్కాలికం</u> అనిపిస్తుంది. ఒకసారి వారి నిర్దిష్ట లక్ష్యాలు నెరవేరితే ఉద్యమ వ్యవస్థ దానితో పాటు దాని చుట్టూ ఏర్పడిన నేతలు మరియు శక్తులు కరిగిపోయి కనిపించకుండా పోయేవి.

~~అందుకే~~ నీలిమందు ఉద్యమం, పాబ్నా ప్రాంతపు సమితులు, దక్కను రైతుల నిర్వహించిన "సాంఘిక బహిష్కరణ" ఉద్యమాలు. తమ తర్వాత ఎట్టి వారసత్వాన్ని మిగల్చలేక పోయాయి.

5) ఉద్యమాలు నిరంతరం గా జరగక పోవడం వల్ల, వాటి మధ్య పరస్పర సంబంధం లేకపోవడం వల్ల ఏ దశలో కూడా ఈ రైతు ఉద్యమాలు ఆంగ్లేయుల సార్వభౌమత్వాన్ని భయపెట్టడమో, మరుగుపర్చడమో చేయలేక పోయాయి.

6) 1857 తర్వాత జరిగిన రైతు ఉద్యమాలు ఎక్కువగా రైతులు వారనుభవిస్తున్న సాంఘిక పరిస్థితులకు స్పందన గా ఉన్నట్టుండి ఒక్కసారిగా పెల్లుబికినవి. మితిమీరిన, తాళలేని అణచివేతకి, అసాధారణ దోపిడీకి, రైతుల ఉనికికే విపత్తు గా పరిణమించిన పరిస్థితులకే వ్యతిరేకంగా అవి జరిగినవి. సాంఘిక పరిస్థితి కొనసాగించలేనంత దుర్భరంగా మారిన తర్వాతే వారు ఉద్యమించేవారు.

7) రైతులు ఏది న్యాయం ఏది అన్యాయం అనే దాని పట్ల మౌలికమైన అవగాహన కలిగి ఉండేవారు. ~~అందుకే~~ వారు భూముల మీద హక్కుల కోసమో లేదా భూస్వామ్య వ్యవస్థ కి వ్యతిరేకంగానో ఉద్యమించలేదు. వారు కేవలం

చేస్తోంది. భూములు మొదలు, సింబాదీయడం, అర్థం

చేసుకోడా కొలు విపరీతంగా పెంచివేయడం వంటి

వాటికి మొదలైన. వారు వడ్డీవ్యాపారులకు

వద్ద చెల్లించవలసి వచ్చేది. అయితే

వడ్డీవ్యాపారుల మోసాన్ని, సంప్రదాయాల

విరుద్ధంగా తమ భూముల్ని వారు వేరం

చేసుకోవడాన్ని మాత్రమే వ్యతిరేకించారు. వారు

ప్రభుత్వం యొక్క అన్ని పనులు చేసే నాయకుల

ప్రభుత్వాన్ని కాదన్నారు, అయితే అది అగ్రహారాల సంప్రదాయ

వాడుకల్ని దాటి ఖండించేదైనప్పుడే వారు ఎదురు

తిరిగారు. కాబట్టి వారు విప్లవకారులు కారు

జమిందారులుగా (భూముల యజమానుల రూపంలో)

మారడాన్ని కూడా కోరుకోలేదు. అయితే వారు

వారి మాట సంప్రదాయాలను నిర్లక్ష్యం చేసి స్వేచ్ఛ

కోల్పోయినప్పుడు, తమ పంటకు తగిన ధరను

చెల్లించనప్పుడు మాత్రమే పోరాడారు.

ఈ విధంగా వలసపాలన యుగంలో కాలం నాటి

రైతు ఉద్యమాలు రైతుల సంప్రదాయబద్ధతను

ప్రతిబింబించేవిగా నిలుస్తాయి.

8) రైతులు తమ చట్టబద్ధమైన హక్కుల పట్ల బలమైన చైతన్యాన్ని ప్రదర్శించారు. ప్రభుత్వం కోర్టులకు లోపలా, వెలుపలా కూడా తమవి గా చెప్పుకునేవారు. వారిని కనుక మెప్పించగలిగితే, వడ్డీవ్యాపారుల్ని ప్రోత్సహిస్తున్నవాళ్ళ గురించి ప్రయత్నిస్తే అతడు సైతం సాంప్రదాయిక పద్ధతుల ద్వారానే సమాధానం చెప్పడానికి సంసిద్ధమయ్యేవాడు. రైతు ఉద్యమాల్లో అతడు ఈ 'సర్కారు' పేరు మీదనే పాల్గొనేవాడు.

9) ఈ ఉద్యమాల్లో రైతులు గొప్ప ధైర్యాన్ని, త్యాగ నిరతినీ, అద్భుతమైన వ్యవస్థీకరణ సామర్థ్యాన్ని, అన్నింటికీ మించి కుల-మత సరిహద్దుల్ని చెరిపేసే గొప్ప ఐక్యతనూ ప్రదర్శించారు.

10) 1857 తర్వాత జరిగిన రైతు ఉద్యమాలు వలస పాలనపైనే నేరుగా గురిపెట్టి కలిగియుండలేదు. ఆంగ్లేయులు కూడా ఉద్యమాలు ప్రత్యక్షంగా తమను ఎదిరించటంలేదు కాబట్టి తమ విస్తృతమైన వలసవాద ఆర్థిక విధానానికి లోబడి రైతులకు కొంత ఉపశమనం కలిగించాలనుకున్నారు. ఈ విధంగా చూసినప్పుడు ఆంగ్లేయులు 1857 తర్వాతి కాలంలో జరిగిన రైతు ఉద్యమకర్తల/కర్తల పట్ల ప్రవర్తించిన తీరు వారు పౌర ఉద్యమకారులలో, 1857 తిరుగుబాటుదార్లతో

ఆధునిక ~~ఉద్య~~మకారులలో (— వీరంతా అంతర్జాతీయ (ప్రత్యక్షంగా పాల్గొన్నవారు) (ప్రవర్తనాశైలులలో విప్లవకారుడు గుణాత్మకంగా భిన్నమై ఉన్నది.

(X) Social banditry

11) ఉద్యమాల బలహీనతలు:

1) ~~ఈ రైతు ఉద్యమాల~~కి వలసవాద సామ్రాజ్యం సరైన అవగాహన లేదు. వలసవాదుల ఆర్థిక, రాజకీయ నిర్మాణం మీద అవగాహనాలేమి ఈ ఉద్యమాలకి లేదు లేదు.

2) ఈ ఉద్యమాల వెనుక సిద్ధాంత బలం లేదు. వలసవాదాన్ని అర్థం చేసుకొని విప్లవకరమైన నూతన సాంఘిక, ఆర్థిక రాజకీయ కార్యక్రమాలేవీ వారు వివరించలేదు.

3) వారి ఉద్యమాలు ఎంతో విప్లవాత్మకమైనవే అయినా అవి పాత సాంఘిక వ్యవస్థలోబడి జరిగేవి. వారికి మరొక వ్యవస్థ మీద సరైన అభిప్రాయం కొరవడింది.

4) అటువంటి అభిప్రాయం లేకపోవడం వల్లనే విప్లవాత్మక రాజకీయ ప్రణాళిక గల విప్లవ ప్రాంతీయతపై దేశవ్యాప్తంగా వారి విధం చైతన్యాలు సక్రమంగా పొందలేకపోయారు. అందుకే

దేశవ్యాప్తంగా రైతులందర్నీ ఇతర వర్గాల వారినీ చైతన్య పరచి 2½ శతాబ్దాలకు సాగిన భూస్వామ్య రాచరిక దోపిడీ సామ్రాజ్యవాదం అలాంటి పాలన వ్యవస్థ మీద అవగాహన ఉద్యమాన్ని సాధ్యమయింది. అటువంటివేమీ లేకపోవడం చేతనే వలసవాదులు ఈ ఉద్యమాల్ని సులభంగా అణిచివేశారు.

ఒక పక్క నామమాత్రంగా సదుపాయాలిచ్చి ఉద్యమాలు చేస్తున్న రైతుల్ని దగాకు పరచేందుకు ప్రయత్నించారు. మరోపక్క దండబలం తో తీవ్రంగా అణచివేయడం ద్వారా ఉద్యమాల్ని అంతం చేశారు.

అయితే ఈ లక్షణాల్ని 20 వ శతాబ్దపు రైతుల ఉద్యమాల్లో అధిగమించబడ్డాయి. రైతుల అసంతృప్తిని విస్తృతమైన సామ్రాజ్యవాద వ్యతిరేకత తో మిళితం చేయడం చేత, రైతుల రాజకీయ చైతన్యాలు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భాగం కావడంచేత అది సాధ్యపడింది. ఇది / రైతులు ఇలా పాల్గొనడం జాతీయోద్యమాన్ని బలపర్చడమే గాక రైతులు తమ వర్గ లక్ష్యాలు నెరవేర్చుకొనేందుకు స్వతంత్రమైన ఉద్యమాలు జరిపేందుకూ, ఆధునిక రైతు సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకూ అవకాశం కల్పించింది.

ఎప్పుడైనా వ్యక్తులు గానీ చిన్న చిన్న గుంపులు గానీ కలిసి పోరాడటం కుదరదని తెలుసుకున్నప్పుడు దుర్భరమైన వారి సాంఘిక పరిస్థితుల్లో విముక్తి పొందుటకు వారు వేరొక దారి ఆశ్రయించేవారు. భూములు కోల్పోయిన రైతులు పేదవారు దొంగతనం, దారి దోపిడీ మొ॥ సాంఘిక దోపిడీ చర్యలకు పాల్పడేవారు. ఆకలికి మాడటంకన్నా సాంఘికంగా దిగజారిపోవడం కన్నా వారు ~~ఈ~~ సాంఘిక దోపిడీయే శరణ్యమని భావించేవారు.

నీలిమందు రైతుల ఉద్యమం
1859-60

భారతదేశంలో సామ్రాజ్యవాద వలస పాలన కు ప్రధానంగా బలైన వర్గం రైతాంగం. అందువలన అడుగడుగునా రైతుల ప్రతిఘటనలు చెలరేగడం సహజమే. ఆధునిక యుగం లో అట్టి ఒక గొప్ప రైతు ఉద్యమం 1859-60 లలో బెంగాల్ ను అట్టుడికించిన నీలిమందు రైతుల ఉద్యమం.

వ్యాపారాత్మకంగా నీలిమందు మొక్కల/తోటల పెంపకం 19 వ శతాబ్ది ఆరంభానికే మొదలయ్యింది. ఇది రెండు రకాలు గా ఉండేది. నిజాంబాద్ సాగు — దీని కింద నీలిమందు ప్లాంటర్ తన సొంత భూమిలో తన సొంత ఖర్చులో సాగు చేసేవాడు. రైతు సాగు — దీని కింద రైతు ప్లాంటర్ లతో చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి తన భూమి లో తన సొంత ఖర్చు లో నీలిమందు మొక్కల్ని సాగు చేసేవాడు. ఈ ఒప్పందం రైతుకు ఎంత ఇష్టాలో నిర్ణయించేది. రైతు కు కొంత ముందు చెల్లింపులు (advances) ఇచ్చి సంవత్సరాంతాన వ్యవహారం చక్కబెట్టేప్పుడు / లెక్కలు సరిచూసేప్పుడు ఈ అడ్వాన్సులను రైతు ఇవ్వాల్సిన దాన్నుంచి తీసేసేవారు. ఈ రైతుసాగు విధానాన్ని ఆంగ్లేయులు అమానుషంగా మలుచుకొని రైతుల్ని

(1)

దోపిడీ చేసేవారు. రైతుకిచ్చే చెల్లింపులు మార్కెట్ ధర కంటే చాలా తక్కువగా ఉండేవి. పైగా (2) ప్లాంటర్లు ఆరంభము నిర్ణయించిన భూముల్లోనే రైతుల నీలిమందు సాగు చేయాల్సిందిగా ఒత్తిడి చేసేవారు. రైతు భూముల్లో బాగా సారవంతమైన భాగాన్నే ప్లాంటర్లు ఎన్నుకునేవారు. దాంతో రైతులు సారవంతమైన తమ భూముల్లో మంచి ధర పలికే ఇతర పంటలు పండించుకునే అవకాశం కోల్పోయేవారు. (3) భూస్వామి కొలిచేటప్పుడు, మొక్కలను ఫ్యాక్టరీలకు పంపేటప్పుడు లెక్కపెట్టే కట్టల సంఖ్య మొ|| వాటి విషయాలలో రైతులు మోసగింపబడేవారు. ఫలితంగా చాలామంది రైతులకు ఏటా తక్కువ లేదా ఒక్కసారి సాగుకు పెట్టుబడిగా ఏమి అందేది కాదు. దాంతో రైతుల్లో చాలా మంది ప్లాంటర్ల దగ్గర తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించలేక పోయేవారు. ఈ (4) అప్పులను కేవలం నీలిమందు మొక్కల రూపంలోనే తిరిగి చెల్లించాల్సి ఉండటం చేత రైతులు నీలిమందు మొక్కల సాగును కొనసాగించాల్సిందిగా / కొనసాగించడం

తప్పనిసరి అయ్యేది. రైతుల బాధలు (21)

వారి తర్వాత వారి వారసులకు బదిలీ అయ్యేవి.
దాంతో తరం తర్వాత తరం ఇలా నీలిమందు
మొక్కల సాగు చేయడం తప్పనిసరి అయ్యేది.
ఇది ఒక విధమైన (bonded labour)
కి దారి తీసేది.

ఎవరైనా రైతులు నీలిమందు సాగు
కు సుముఖంగా లేకున్నా, ప్రతిఘటించినా వారిపై
క్రూరమైన దారుణాలు జరిపేవారు. వారి
పిల్లల్ని అపహరించటం, కొరడా తో కొట్టడం,
ఇళ్లు తగలబెట్టటం, వారి స్త్రీలను అగౌరవ పర్చటం
మొ॥ కొన్ని. "ఇండిగో ప్లాంటర్స్ అసోసియేషన్"
ఏర్పడిన తర్వాత రైతుల్ని అణిచివేసేందుకు
ప్లాంటర్స్ కు అవకాశాలు మరింత విస్తృతమయ్యాయి.
వారు రైతుల్ని వారి భూముల్లో నీలిమందు సాగు
చేయమనేవారు. ప్లాంటర్లు జమీందారీ హక్కులను
కూడా అనుభవించడం తో రైతులకు జమీందార్లు
ప్లాంటర్ల నుంచి రక్షిస్తారన్న ఆశలు కూడా అడుగంటాయి.
ఈ ప్రాంతాల్లో రైతుల స్థితి మరీ దారుణం గా
ఉండేది. ప్లాంటర్లకి వ్యతిరేకం గా సాధారణంగా
కేసులు నమోదయ్యేవి కావు. ఒకవేళ నమోదైనా
న్యాయవ్యవస్థ యూరోపియన్లమంతా వారికి

అమలులోనే ఉండేది. 1830 లోని

రెగ్యులేషన్ V ప్రకారం ఒప్పందాన్ని తప్పిన

రైతుల్ని ప్లాంటర్లు శిక్షించవచ్చు, 1835 లో

ఇది రద్దు చేయబడినా వాస్తవంగా మాత్రం

అమలులోనే ఉండేది.

ఇటువంటి దౌర్జన్యాలను, దోపిడీని

ఎదిరించాలని రైతులు తలుస్తున్న సమయంలో

1859 లో హేమచంద్ర కర అనే డిప్యూటీ

మెజిస్ట్రేటు రైతులకనుకూలంగా ~~ప్ర~~ ప్రభుత్వ

పత్రాన్ని మార్పు చేసి చదివాడు. మొదట్లో ~~ఇంకా~~

రైతులు కావాలనుకుంటేనే పొరాడుదామని విజ్ఞప్తి

చేయటం ద్వారా, కావాలనుకుంటే వేరే పంటలు

వేయటం మొ|| చేశారు. అయితే 1859

సెప్టెంబరులో రైతులు నీలిమందు పంటల్ని పెంచటాన్ని

నిరాకరించటం; మాలీ - సర్దుల మద్దతు ఉన్న

ప్లాంటర్ల "లాఠీయాళ్ళ" ను బలం తోనే

తిప్పికొట్టటం చేయడంతో రైతుల ఉద్యమం

ప్రారంభం దాటక తప్పలేదు.

ఉద్యమ ఆరంభం నాదియా జిల్లా

లోని గోవిందపూర్ గ్రామంలోని రైతుల ద్వారా

చేయబడింది. వీరు ప్లాంటర్ల మోసాల ఉద్యోగులైన దిగంబర్ బిశ్వాస్, విష్ణు బిశ్వాస్ ల నేతృత్వంలో నీలిమందు సాగు చేయమని ప్రతిజ్ఞ చేశారు. వారి పైన ప్లాంటరు పంపిన లాఠియాళ్ల ను రైతులు కలిసికట్టుగా తిప్పి కొట్టారు.

ఈ విషయం పది ఇతర గ్రామాల్లో ఉత్తేజపర్చింది. 92 గ్రామాల ప్రతినిధులు నాడియా జిల్లా లోని జయరాంపూర్ నందు సమావేశమై తాము నీలిమందు సాగు చేయమని ప్రతిజ్ఞ చేశారు. ఇది ఒక వ్యవస్థీకృత పోరాటానికి నాంది పలికింది.

~~నీలిమందు [illegible]~~

అన్ని గ్రామాల్లో రైతులు తాము అడ్వాన్సులు తీసుకోమని, ఒప్పందాలు చేసుకోమని తెగేసి చెప్పారు. నీలిమందు సాగు చేయమని ప్రతిజ్ఞలు చేశారు. ప్లాంటర్ల లాఠియాళ్ల నుండి తమని తామే రక్షించుకున్నారు. దాంతోన గోదాములలో ఎదురు తిరిగారు, లాఠియాళ్లని పారద్రోలారు.

నీలిమందు రైతుల సమ్మెలు, గొడవలు 1860 లో [illegible] మరింత

ఉధృతంగా వ్యాపించాయి. ఫ్యాక్టరీ తర్వాత ఫ్యాక్టరీ వందల మంది రైతుల ద్వారా దాడులకి గురయ్యింది. గ్రామ గ్రామం ప్లాంటర్స్ బలాన్ని సమర్థంగా ఎదుర్కొంది. రైతుల్ని తిరుగుబాటుదారులమనీ, రైతులు ఆయుధాల్ని తీస్తే చెప్తామని. పోలీసులు వచ్చినా రైతులు పోలీసుల మీదా పోలీసు పోస్టుల మీదా దాడులు జరిపి సమాధానం చెప్పేవారు.

అప్పుడు ప్లాంటర్స్ తమ జమీందారీ మనుషుల ద్వారా రైతుల్ని లొంగదీసుకోవటం, కేసులు పెట్టటం ద్వారా జులుం చెలాయించ చూశారు. అయితే రైతులు లొంగకుండా చట్టాల్ని బహిరంగంగా ఉల్లంఘించటం, పెంచిన కౌలు చెల్లించమని చెప్పటం, సమ్మెలు చేయటం చేశారు. మెల్లిగా రైతులు న్యాయస్థానాల్లో ప్లాంటర్స్ కు వ్యతిరేకంగా తమంతట తామే కేసులు నమోదు చేసి ఆ మార్గాలు కూడా మూసివేయటం చేశారు. ప్లాంటర్స్ సేవకుల్ని "సాంఘిక బహిష్కరణ" అనే ఆయుధం ద్వారా బెదిరించి వారు ప్లాంటర్స్ ను వదిలేసేలా చేశారు.

ఈ ఉద్యమాలకు క్రమానుగతిని ఉన్నత వర్గాల వారు జమీందార్లు, వడ్డీ వ్యాపారులు, ధనికులైన రైతులు ఆదరువు నీలిమందు ఫ్యాక్టరీల యజమానులు కూడా ఎక్కువ మద్దతు తెలిపారు.

(ఈ) ఉద్యమం పట్ల ప్రభుత్వ స్పందన పోరా తిరుగుబాట్లు, గిరిజన తిరుగుబాట్లు పట్ల వలె కఠినంగా లేదు. సంథాలుల ఉద్యమం, 1857 తిరుగుబాటు అనుభవాల వల్ల, ఈ రైతు ఉద్యమానికి మిషనరీలు, విద్యావంతుల మద్దతు ఉండటం వల్ల ప్రభుత్వం అణచివేత తీవ్రం చేయకుండా విచారణా సంఘాన్ని నియమించింది. 1860 లో ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ను విడుదల చేసింది. దాని ప్రకారం రైతులు తమ భూముల్లో తమ ఇష్టప్రకారం పంట వేసుకోవచ్చు. వారిపై నీలిమందు సాగు చేయాల్సిందిగా (ప్లాంటర్లకు గాని మరెవరికైనా గాని అధికారం లేదు.) ప్లాంటర్లు గాని మరెవరైనా గాని ఒత్తిడి చేయరాదు. ఒప్పందం అతిక్రమిస్తే ప్లాంటర్లు రైతులకు వ్యతిరేకంగా న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. నీలిమందు కమీషన్ నివేదిక లోని అంశాలు 1862 లో చేసిన చట్టం VI లో పొందుపరిచారు.

అయితే క్రమేపీ ప్లాంటర్లు తమ ఫ్యాక్టరీలు మూసేసి బీహార్, ఉత్తరప్రదేశ్

రైతు తరలి పోవడమో లేదా ఏకంగా ఇంగ్లాండుకే తిరిగి పోవడమో చేశారు. ఇది ఉద్యమ పోరాటం ద్వారా రైతులు సాధించిన ఘనవిజయం.

నీలి మందు రైతుల ఉద్యమం (1859-60) విజయవంతమవడానికి కారణాలు :

1) ఉద్యమం పూర్తిగా రైతుల చొరవ ఫలితంగా ఆరంభమయ్యింది.

2) ఉద్యమ సమయంలో వారు చూపిన పరస్పర సహకారం, వ్యవస్థీకరణ, క్రమశిక్షణ అసాధారణమైనవి.

3) సంఘటితంగా మంచి స్థితి కలిగిన రైతులు, చిన్న జమీందారులు, వడ్డీ వ్యాపారులు, మాజీ ఉద్యోగులు (ప్లాంటర్స్) మొ॥ వారు ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. అన్ని వర్గాల వారి మద్దతు ఉద్యమానికి లభించినట్లయ్యింది.

4) ఉద్యమ సమయంలో హిందూ-ముస్లిం రైతుల మధ్య పొడసూపిన సహకార భావం గొప్పది.

5) ఈ ఉద్యమానికి బెంగాలు విద్యావంతులు అందించిన మద్దతు బలియమైంది.

'హిందూ పేట్రియాట్' పత్రికా సంపాదకుడు హరిష్ చంద్ర ముఖర్జీ తమ సంపాదకీయాల ద్వారా, దీనబంధు మిత్ర తమ 'నీల దర్పణ్' నాటకం ద్వారా మద్దతు పలికారు. వీరి కృషి ఉద్యమానికి ప్రజలందరి సానుభూతిని సంపాదించిపెట్టింది.

6) ఈ ఉద్యమానికి "మిషనరీలు" కూడా ఉత్సాహంగా తమ మద్దతును అందించారు.

ఇది రాయవద్దు (X) శిబిరాల లో ప్లాంటర్లు స్వతంత్రంగా ఉండేవారు. తెల్ల వ్యాపారులు పలువురు ఈ ప్లాంటర్స్ లతో కలిసి వారు, వేలం లలో పాల్గొనేవారు ...గాక వారికి సమర్థించేవారు. 1857 లో 29 మంది ప్లాంటర్లు, ఇద్దరు భారతీయ జమీందారు గౌరవ మెజిస్ట్రేటులుగా నియమింపబడటంతో " జై రక్షక్ సై భక్షక్ " అనే సామెత (మా రక్షకుడే మా భక్షకుడు) పుట్టింది.

1859 లో నీలిమందు రైతులు

ప్రభుత్వ మద్దతు లభిస్తున్నట్లు కనిపించడం తో వారి అసంతృప్తి కట్టలు తెంచుకోనున్నట్లు కనిపించింది. 1859 ఆగస్టు లో కలరోవా డిప్యూటీ మెజిస్ట్రేటు హేమచంద్ర కర తన అధికారపరిధి నుంచి, ప్రభుత్వ పోలీసు రైతుల కనుగుణంగా మార్పు ప్రకటించాడు. నీలిమందు రైతుల కు సంబంధించిన వివాదాలలో భూమి రైతుల వద్దే ఉంటుందని, వారి భూముల్లో వారికిష్టమైన పంటల్ని పండించుకోవచ్చని, ఈ విషయం లో ప్లాంటర్లు గానీ మరెవరయినా గానీ జోక్యం చేసుకోకుండా పోలీసులు జాగ్రత్త వహించాలి అని ఆ ప్రకటన వెల్లడించింది.

కర యొక్క ప్రకటన బెంగాల్ అంతా త్వరితంగా వ్యాపించింది, రైతులందరూ ఈ దుర్నీతి వ్యవస్థ ను అంతమొందించేందుకు సమయం ఆసన్నమయ్యిందని తలచారు.

Gist

నీలి మందు రైతుల ఉద్యమం

- బెంగాల్ లో ఇండిగో ప్లాంటర్లు < నిజాబాద్ సాగు / రైతీ సాగు
- రైతీ సాగు లో దోపిడీ, మోసాలు
- ఒప్పందాలు, అడ్వాన్సులు బలవంతంగా రుద్దడం ... నిరాకరిస్తే రైతుల పై అఘాయిత్యాలు చేయించడం
- 1859 లో ఉద్యమ ప్రారంభం నాడియా జిల్లా లోని గోవిందపూర్ గ్రామం లో ప్లాంటర్ మాజీ ఉద్యోగస్తులం లో నీ. మం. సాగుచేయమని ప్రతిజ్ఞలు
- 92 గ్రామాల ప్రతినిధులు నాడియా లోని బయరాంపూర్ లో సమావేశమై ప్రతిజ్ఞలు
- ఫ్యాక్టరీ తర్వాత ఫ్యాక్టరీ వందల మంది రైతుల దాడికి గురయ్యాయి
- పోలీసులు అణచివేయాలని చూస్తే పోలీసుల మీదా, పోలీసు పోస్టుల మీదా రైతులు దాడులు జరిపేవారు.
- ప్లాంటర్లు వారి జమీం దార్ల ద్వారా రైతుల్ని వేధించాలని చూశారు ...
- రైతుల కు జమీం, వడ్డీ వ్యా, ప్లాంటర్ల మాజీ ఉద్యో, ధనిక రైతులు మొ|| వారి మద్దతు ఉంది. విద్యావంతులు, మిషనరీల మద్దతు కూడా ఉంది.
- ప్రభుత్వ స్పందన క్రూరంగా <u>లేదు</u>.
  విచారణా సంఘం
  1860 లో నోటిఫికేషన్
  1862 లో చట్టం చేసి రక్షణ అందించింది

[illegible]

[illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

- [illegible]

[illegible]

దక్కను రైతుల ఉద్యమం

1875

ఆంగ్లేయుల సామ్రాజ్యవాద వలస విధానాల వలన ప్రధానంగా దెబ్బతిన్న వర్గం రైతాంగం. అట్టి రైతులు అప్పుడప్పుడు ఉద్యమాలు చేయడం సహజమే. అయితే ఒక్కొక్కసారి మీద ఆగ్రహావేశాలతో రైతులు ఆంగ్లేయుల మీద గాక తమకు తక్షణ శత్రువులుగా లోకల్ జమిందారులు, వడ్డీవ్యాపారులు మొ॥ వారిని ప్రత్యేకించి తమ శత్రువు, పరిమిత ఆశయాల సాధన కొరకు ఉద్యమాలు చేసేవారు. అట్టి వాటిలో 1875 ప్రాంతంలో దక్కను లో జరిగిన రైతు ఉద్యమం ప్రధానమైనది.

దక్కను ప్రాంతంలో రైత్వారీ విధానం అమలులో ఉండేది. భూమిశిస్తు నేరుగా రైతులతోనే నిర్ణయించేవారు, రైతు భూమికి యజమానిగా కూడా గుర్తింపబడేవాడు. అయితే ఇతర ప్రాంతాల్లోని రైతుల ప్రాంతాల్లో వలెనే దక్కను రైతులు కూడా అమితమైన, విపరీతమైన శిస్తుకు గురయ్యేవారు. ఈ శిస్తులు చెల్లించడానికి వడ్డీవ్యాపారుల్ని ఆశ్రయించటం తప్పేది కాదు. నిజానికి ఈ ప్రాంతంలో వడ్డీవ్యాపారులు - ప్రభుత్వాధికారులు కుమ్మక్కయ్యి కావాలనే అధిక మొత్తంలో, అంటే శిస్తు నిర్ణయించటం చేసేవారు. ఫలితంగా రైతులకి-

వడ్డీ వ్యాపారులకి మధ్య ఘర్షణ స్థితి నెలకొన్నది.

ఈ వడ్డీ వ్యాపారుల్లో చాలామంది మార్వాడీలు, గుజరాతీలు మరియు బయటివారే అధికంగా ఉండేవారు.

ఈ సమయంలో ఇంకొన్ని పరిణామాలు సంభవించాయి. 1860 లో అమెరికా అంతర్యుద్ధం వలన పత్తి ఎగుమతులు బాగా పెరగడం తద్వారా మన దేశంలో పత్తి ధరలు పెరగటం జరిగింది. అయితే 1864 లో అంతర్గత యుద్ధం ముగిసిపోవడంతో పత్తి ఎగుమతులు తగ్గడం - పత్తి ధరలు పడిపోవడం జరిగాయి. దక్కను రైతుల కాళ్ళ కింద భూమి కదిలిపోతున్నట్టయ్యింది. అప్పు & శిస్తుం లో 1867 లో ప్రభుత్వం భూమిశిస్తు ను 50% పెంచింది. ఇదే సమయంలో పంట దిగుబడులు తగ్గిపోవడం లో ఈ పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యింది.

విచారణా సంఘం నివేదిక సమయంలో

ఇట్టి విపరీతమైన శిస్తు చెల్లింపులకు
రైతులు వడ్డీవ్యాపారుల్ని ఆశ్రయించక తప్పని స్థితి ఏర్పడేది.
వారు మొత్తం చెల్లించలేకపోయినప్పుడు లేదా వడ్డీవ్యాపారులతో
మోసంగా నిరక్షరాస్యులైన రైతుల్ని మోసపుచ్చి అధిక
మొత్తాలకు పత్రాలివ్వడమో చేసి రైతుల ఆస్తుల
~~అధికారంగా~~ వారి భూముల్ని కబళించేవారు.
ఇట్టి పరిస్థితుల్లో వారి విద్వేషాల జ్వాలలు
భగభగ మండేందుకు కావాల్సిందల్లా నిప్పుకణమే!

1874 లో కర్డే గ్రామం, సిరూర్
తాలూకాలో ఉధృతంగా ఉద్యమం పెల్లుబికింది.
ఆ గ్రామ రైతులు తమ తోటి రైతు ఇళ్ళు
కొల్లగొట్టబడిన కోర్టు ఇచ్చిన తీర్పును అమలు
పరచ వద్దని గ్రామస్థులు ఆ వడ్డీవ్యాపారిని
ఎంతగానో బతిమాలినా ఫలితం లేకపోయింది.
దాంతో ఆ గ్రామ రైతులు బయటివారైన
వడ్డీవ్యాపారుల మీద పూర్తి సాంఘిక బహిష్కరణ
ను విధించారు. తమ సొంతలాభం గా

శ్రీమోందించాలని కోరారు. వారి దుకాణాల నుంచి కొనడం మానేశారు. వారి భూముల్లో రైతులెవ్వరూ సాగు చేయరాదని తేల్చి చెప్పారు. గ్రామ సేవకులైన బుల్లోతెదార్లు, చాకలివారు, మద్దంగులు, కమ్మరివారు, చెప్పులు కుట్టేవారు, ఇతర వృత్తుల వారు వడ్డీవ్యాపారులకిచ్చే సేవలూ ఆపివేశారు. ఆఖరుకి వారి గృహాల్లో సైతం ఎవరూ పనిచేయరాదనీ అంగీకరించారు. ఇలా ఒంటరులైన వడ్డీవ్యాపారులు కాలాణ్ణా ప్రధాన కార్యాలయం దగ్గరకు వెళ్లడానికి బండిలాగేవాడు దొరకలేదు. ఎవరైనా ఆ మార్వాడీలకు సహాయం చేస్తే వారిని కూడా సాంఘిక బహిష్కరణకు గురిచేశారు.

అతి త్వరితంగా ఈ సంఘ బహిష్కరణ ఉద్యమం పూనా జిల్లా ఇతర గ్రామాలకు, అహ్మదనగరు, షోలాపూర్, సతారా జిల్లాలకు వ్యాపించింది. అయితే సంఘ బహిష్కరణ అంత ప్రభావవంతంగా కనిపించక పోవడం లేదా త్వరలోనే అది రైతుల తిరుగుబాటుగా మారింది. 1875 మే 12న భీమతీరం తాలూకాలోని సుప గ్రామంలో సంత జరిగే నాడు రైతులు ఒక పద్ధతి ప్రకారం వడ్డీవ్యాపారుల ఇళ్ల మీదా దుకాణాల

పోరాడా దాడులు జరిపారు. వారు వడ్డీవ్యాపారుల వద్ద నుంచి తమ చేత బలవంతంగా ఒత్తిడి మీద రాయించిన, తమ ఆస్తుల్ని ఆధారంగా చేసుకొని మోసగించి రాయించిన (ప్రతి పత్రాన్ని తమని అప్పులపాలు చేసే (ప్రతి కాగితాన్ని బహిరంగంగా తగులబెట్టారు. కొద్ది కాలంలోనే) ఈ ఉద్యమం తెలంగాణ లోని ఇతర గ్రామాలకూ, ప్రత్యేకించి కరీంనగర్ జిల్లాకు పాకింది.

అయితే వ్యవహారాల్ని చక్కబెట్టే ఈ విషయంలో రెండు అంశాల ప్రత్యేకంగా చెప్పాలి. ఒకసారి దోపిడీ సాధనాలైన పత్రాలు వడ్డీవ్యాపారులు రైతుల చేతుల్లోంచి జారిపోగానే వారికి అప్పుల్ని వసూలు అవకాశమే లేకుండా పోయింది. రెండవది ప్రధానంగా తిరుగుబాట్లు ప్రజల భూముల్ని, రైతుల ఆస్తిగా సంపాదించిన ... - శక్తికి ప్రాతిపదికగా ఉండేవి. ఏవో గ్రామంలో వడ్డీవ్యాపారుల ఇళ్లు దుకాణాలు లూటీ చేయడం, తగుల బెట్టడం చేసినప్పటికీ ఆ ఉద్యమాలు ఎక్కువ ఇతర ప్రాంతాలకి వ్యాపించలేదు. కేవలం పత్రాల్ని తగులబెట్టటమనేది) ఇతర ప్రాంతాలకు విరివిగా వ్యాపించిన తీరు.

(ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విద్యార్థుల్ని / ఉద్యమాన్ని

ఓడించి వేయడంలో విజయం సాధించింది. ఉద్యమం
ఒక్క జిల్లాల దక్క దాదాపు 3 వారాలు ఉందని
చెప్పవచ్చు. ఆ తర్వాత చెదురు ముదురు సంఘటనలు
నెలా రెండు నెల్ల పాటు సాగాయి. పాబ్నా ఉద్యమం
లాగానే దక్కను ఉద్యమ ఆశయాలు కూడా
చాలా పరిమితమైనవి గా ~~[illegible]~~ చెప్పవచ్చు.
ఈ ఉద్యమంలో కూడా ఇతర రైతు ఉద్యమాలలో
లాగే సామ్రాజ్యవాద పాలన పట్ల వ్యతిరేక భావాలు
ప్రతిబింబించలేదు. అందువల్లనే ప్రభుత్వం వీరి పై
తీవ్ర చర్యలు తీసుకోలేదు.
ప్రభుత్వం ఈ ఉద్యమం చేస్తున్న
రైతులకు వ్యతిరేకంగా ఎలాంటి నమ్మకమైన సాక్ష్యాధారాలు
సేకరించలేక పోవటం లో సామాన్య ప్రజలందరూ ఈ ఉద్యమం
పట్ల సానుభూతి కలిగి ఉన్నారు. అందువలన ప్రభుత్వం
కూడా కొంత ఉదార వైఖరి కనబరిచింది. "దక్కను
అల్లర్ల కమిషన్" ను ఈ ఉద్యమ కారణాలు
అన్వేషించటానికి గా నియమించింది. ప్రభుత్వం
నివారణా చర్యగా 1879 లో "దక్కన్
అగ్రికల్చరిస్ట్స్ రిలీఫ్ యాక్ట్ 1879" ను
చేసింది. దక్కను వ్యవసాయదారుల ఉపశమన
చట్టాన్ని 1879 లో చేసింది. ఈ చట్టం

రైతుల భూములను వడ్డీ వ్యాపారులు మొ॥ వారు ఆక్రమించుకోకుండా కొన్ని నిబంధనలు విధించింది. అలాగే సివిల్ ప్రొసీజరు కోడ్ నందు కొన్ని మార్పులు చేసి అప్పులు తిరిగి చెల్లించలేకపోయినప్పుడు రైతులను అరెస్టు చేసి సివిల్ డెబ్టర్ ల జైళ్లలో నిర్బంధించడాన్ని నిలిపి వేసింది.

ఇతర ప్రాంతాల్లో వచ్చినే ఈ ఉద్యమం/

ఈ రైతు ఉద్యమాన్ని కూడా మహారాష్ట్ర కు చెందిన విద్యావంతులు సమర్థించారు. 1867 లో భూమిశిస్తు నిర్ణయ పద్ధతి కి వ్యతిరేకంగా అంతకు ముందే కూడా 1873-74 లలోనే జస్టిస్ రెనడే ఆధ్వర్యాన పూనా సార్వజనిక సభ రైతుల లో విజయవంతం గా ఒక ఉద్యమాన్ని నిర్వహించింది. దాని ప్రభావం గా పెద్ద సంఖ్య లో రైతులు పెరిగిన భూమి శిస్తులు చెల్లించడానికి నిరాకరించారు. ఈ లోని ఉద్యమం రైతులలో నిరసన వ్యక్తం చేసే ఒక మానసిక స్థైర్యాన్ని / మానసిక స్థితి ని రైతులకు అలవాటు చేసింది. దాని ఫలితం 1875 లో దక్కను రైతు ఉద్యమంగా వెలిగక్కింది. ఈ పూనా సార్వజనిక సభ లో పాటుగా పలు జాతీయ దిన పత్రికలు కూడా

ద. రై. ఉ. కి ఆధునిక జాతీయ మేధావులు
మద్దతు ను అందించారు.

Gist

- దక్కను లో రైత్వారీ విధానం - ని ప్రభుత్వాధికారులు - వడ్డీ వ్యాపారుల దుష్కృత్యం

కరువు కాలం లో శిస్తు పెంచడం

- 1867

అంతర్జాతీయ మార్కెట్ లో ప్రత్తి ధరల పతనం

1867 ప్రభుత్వం భూమిశిస్తు 50% పెంచడం .. అదే పంట
ప్రత్తి దిగుబడులు పడిపోవడం
రైతులు భూములు కోల్పోవడం

- 1874 కర్డే గ్రామం లో (పూనా) ఉద్యమం మొదలైంది
పెల్లుబికింది. వడ్డీ. వ్యా. లతో రైతు లు ఏమి కొనొద్దని
నిర్ణయించడం .. వ. వ్యా. ని సాంఘిక బహిష్కరణ చేయడం

- సంఘ. బహి. ప్రభావవంతం గా లేకపోవడం తో రైతులు
తిరుగుబాటు మొదలు పెట్టారు.. పూనాలోని సుప గ్రామం లో
మొదలు 1875 మే లో ... వడ్డీ. వ్యా. ఇళ్ళు, దుకాణాల
లూటీ... పత్రాలని బహిరంగం గా తగల బెట్టడం ...
సుప నుండి ఇతర గ్రామాలకి లూటీలు వ్యాపించ లేదు
కేవలం పత్రాలని తగల బెట్టడమే వ్యాపించింది.

- ప్రభుత్వం అణిచివేసింది but క్రూరంగా ప్రవర్తించలేదు
- 1879 Deccan Agri Relief Act.

Gist

① ఇంటూరి → మిగిలిన రైతు ఉద్యమ గాదిలే పరిమిత ఆకారం

② దక్కను రైతాంగ విధానం... అధిక శిస్తు -- ప్రభుత్వనీతి + వడ్డీవ్యాపారుల దుర్నీతి → కష్టాలలోకి రావాలని అధిక శిస్తు విధించడం

③ 1860 USA అంతర్యుద్ధం పత్తి ధరలు పెరిగాయి
1864 " ముగిసి " తగ్గాయి
కాని 1867 లో భూమిశిస్తు 50% పెంచారు!
మరోవైపు 1867 నుంచి ప్రత్తి దిగుబడులు తగ్గాయి

④ వడ్డీవ్యాపారులకు తిరిగి అప్పుడు... వారి మోసం -- భూముల్ని కబళించడం

⑤ 1874 కర్దా గ్రామం, పూనా లోని రైతు ఇళ్లు ఉద్యమాన్ని బలవంతంగా వినకపోతే -- వడ్డీవ్యాపారిపై సంఘబహిష్కరణ పూనా జిల్లా + షోలాపూర్, సూరత్, అహ్మద్‌నగర్

లో ⑥ సాంఘిక బహిష్కరణ ప్రభావవంతంగా లేదు -- 1875 మే 12 న
౨ సుపా గ్రామంలో సంత రోజున పద్ధతి ప్రకారం గా వడ్డీవ్యాపారుల దుకాణాలు ఇళ్లు లూటీలు + తగలబెట్టడం --- పత్రాల దహనం ఇతర గ్రామాలకు కేవలం పత్రాల దహనమే వ్యాపించింది..

⑦ ప్రాణహానుల సర్వనాశం... హింస అంతగా లేదు - పత్రాల దహనం తర్వాత హింస లేదు..

^ లేదు

⑧ ప్రభుత్వ తీవ్రమైన ఉద్యమ అణచివేత --- 3 వారాలు activeగా లేదు నెలలు చెదురు మదురుగా -- సామ్రాజ్యవాద వ్యతిరేక లేదు

⑨ దక్కను తిరుగుబాట్లు కమిషన్ ని
దక్కను వ్యవసాయదారుల ఉపశమన చట్టం, 1879

1) రైతుల భూముల్ని వడ్డీ వ్యాపారం షావుకారులుండగా రుణాలు కల్పించి

2). పన్ను చెల్లించని రైతుల్ని అరెస్టు చేసి సివిల్ డెబ్ట్స్ జైల్లో నిర్బంధించటాన్ని ఎత్తివేసింది

(10) విప్లవాలకు మద్దతు దక్కను రైతు ఉద్యమం ఉంది
1867 శిస్తు పెంపకానికి విరుద్ధంగా ప్రారంభం
M.G. రనడే ద్వారా పూనా సార్వజనిక సభ వారు
1873-74 లలో రైతులలో చైతన్యవంతమైన ఉద్య
చేపట్టారు -- ఇది ప్రధానంగా 1875 లో --

* మోప్లా రైతు ఉద్యమం *

ఆంగ్లేయుల సామ్రాజ్యవాద వలస ఆర్థిక విధానాలను ప్రధానంగా బలైనది తెలంగాణమే కాబట్టి అదేవిధంగా రైతుల తిరుగుబాటు జరగడం లో ఆశ్చర్యం లేదు. అయితే మన దేశంలో వైవిధ్యమైన పరిస్థితుల వలన ఈ ఉద్యమాలు కూడా వివిధ రకాలు పొందాయి. అట్టి వాటిలో మలబారు తీరం లో జరిగిన మోప్లా రైతుల ఉద్యమం పేర్కొనదగినది. ముస్లిం రైతులు హిందూ భూస్వాముల మీద చేసిన తిరుగుబాటు క్రమంగా మతం రంగు పులుముకుంది.

దక్షిణ మలబారు తీరం (కేరళ) లోని ముస్లిం కౌలుదార్లు (కనందార్లు), రైతులు (వెరుంపట్టమదార్లు) "మోప్లా" లు గా పిలువబడుతున్నారు. వారంతా సాధారణంగా 'తియ్య' అనే తక్కువ కులం నుండి ముస్లిం మతాన్ని స్వీకరించినవారు. అయితే వారిలో అందరు 8, 9 శతాబ్దాలలో మలబారుతీరంలో స్థిరపడిన అరబ్బుల సంతతిగా కూడా ఉండేవారు.

మోప్లాలు 15 వ శతాబ్దంలో పోర్చుగీసు వారు వచ్చిననాటి నుండి తెల్లవారి పై వ్యతిరేక భావం ఏర్పరచుకున్నారు. వారు బలవంతంగా క్రైస్తవ మత వ్యాప్తికి పూనుకొనడమే అందుకు కారణం. ఇక బ్రిటిషు వారి పాలన పరిస్థితి

అన్ని కరువులు దారుణంగా మారింది. [ఆకలిచావులు
భూస్వాముల పంటలకు కాస్త కరువుదం లో
ఉన్నత కులాల కు చెందిన నంబూద్రి, నాయర్
"జెన్మిలు" (భూస్వాములు) లేదా బలం పుంజుకోవడం,
వారి పోరాటం బాగా పెరిగిపోవడం జరిగింది.
అదే సమయంలో మోప్లా రైతుల స్థితి
దయనీయంగా మారింది.] ఫలితంగా మోప్లాలలో
మతావేశాలు బలపడింది. 1831 లో 637
మసీదులుండగా 1851 లో 1058 కి వాటి
సంఖ్య పెరగడం ఇందుకు సాక్ష్యం.

మోప్లా ఉద్యమ ఆరంభం వెనుక
గల కారణాల మీద పలు అభిప్రాయాలున్నాయి -
అవి మతపరమైనవని కొందరు, వ్యవసాయాధారిత
మైనవని ఇంకొందరు భావిస్తున్నారు.

మలబారు కలెక్టరు మెక్‌గ్రెగర్
మాటల్లో " ఈ ఉద్యమాలు వ్యవసాయాధారిత
మైనవని నేను పూర్తి గా విశ్వసిస్తున్నాను. మతవాదం
అన్నది భూస్వాముల అన్యాయాన్ని ఎదిరించేందుకు
కేవలం ఒక మార్గం / సాధనం మాత్రమే".

బ్రిటిష్ పాలన ప్రారంభ కాలంలో జనములు భూమి లోని పంటలో 1/3 వ వంతు మాత్రమే స్వీకరించేవారు. అయితే బ్రిటిష్ ప్రభుత్వం వారి వాదన తప్పుగా అర్థం చేసుకుని భూమి మీద సర్వహక్కులూ వారికి కట్టబెట్టింది. ఇది జనములకు రైతుల్ని తొలగించేందుకు, శిస్తును విపరీతంగా పెంచేందుకు అధికారం కల్పించింది. 1887 లో ఈ విషయమై ప్రభుత్వం ఒక చట్టం చేసినప్పటికీ అది రైతుల్ని కాపాడలేకపోయింది. జనములు రైతుల్ని తొలగించేటప్పుడు వారికి భరణం ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి అటువంటి తొలగింపులు జరగవనుకున్నారు. అయితే జనములు భరణం ఇవ్వడమే మానుకున్నారు. తొలగింపులు తగ్గక పోగా విపరీతంగా పెరిగాయి. దాంతో తమ బాధల్ని తొలగించుకునేందుకు రైతులకు తిరుగుబాటు చేయడం, రక్తపాతం సృష్టించడం తప్ప గత్యంతరం లేకపోయింది.

మోప్లాలలో ముస్లిం పేద రైతుల్లో ఓ విశ్వాసం బలంగా వేరింది. తమని భూమి నించి తొలగించిన భూస్వామి మరణశిక్షకు తగినవాడని నమ్మారు. అతన్ని చంపడం మతపరంగా తప్పుకాదు. అంతే. ఈ భూస్వాముల్ని పోషిస్తున్న ప్రభుత్వం చేతిలో పోరాడి చనిపోవడం ద్వారా వీరమరణం పొంది వచ్చేది దాని ద్వారా స్వర్గ ప్రాప్తి కలుగు

ఉంటుందని నమ్మేవారు. అయితే ముస్లింలలా
వీరమరణం పొంది స్వర్గ సుఖాల్ని అనుభవించేందుకు
కేవలం ఆ మతాన్ని నమ్మనివారిని, "కాఫిర్లను"
చంపటం ద్వారా సాధించాలన్న కాంక్ష లేదు.
ఆ మతం తీవ్రంగా ఆచరిస్తున్న భూస్వాముల్ని
మాత్రమే వారు చంపదలుచుకుంది. అయితే
వారు ముస్లింమతేతరులు, కాఫిర్లు కావడం
కాకతాళీయంగా జరిగిన అంశం. అతడు
వీరమరణం పొందాలనుకోవడానికి కారణం
మతానికి సేవ చెయ్యడానికి కాదు, అతని భౌతిక
దయనీయ స్థితి అందుకు కారణం. మతం అతనికి
తప్పించుకునే మార్గం చూపింది. భూస్వామ్యాన్ని
సమూలంగా నాశనం చెయ్యడానికి ప్రోత్సహించింది.
పరలోకంలో స్వర్గ సౌఖ్యాన్ని అందించింది. మతం
అతని హింసాత్మక చర్యలకు న్యాయబద్ధతను
అందించిందే కాని అది అతని చర్యలకు ఏంత మాత్రం
ప్రేరణ కాదు.

ఉద్యమం ఏర్నాడు, వల్లువనాడు
తాలూకాల్లో తీవ్రంగా ఉండేది. 1836-
1854 మధ్యకాలంలో దాదాపు 22

తిరుగుబాట్లు తలెత్తాయి. 1882-85 లలో
ఆ తర్వాత 1896 లో మళ్ళీ నిరసనలు-
తిరుగుబాట్లు చెలరేగాయి.

మోప్లాలు లోలోపల చిన్న చిన్న గుంపులుగా జనమీద ఇళ్ళ మీద,
ఆస్తుల మీద; దేవాలయాల మీద దాడులు జరిపేవారు.
ఆ తర్వాత పోలీసుల తూటాలకు ఆత్మార్పణం
చేసుకునేవారు. ఆనాటి దక్షిణ మలబారు తీరంలో
సముద్రతీర ప్రాంతాలు అడవుల కారణంగా మోప్లాల
ఇళ్ళు దూరదూరంగా ఉండడం చేత కలిసి తిరుగు
-బాట్లు చేయడం కూడా సులువుగా సాధ్యపడేది
కాదు. 1836-1919 మధ్యకాలంలో 28 తి.బా./
ఉద్యమాలు జరిగాయి.

వీరమరణం పొందిన మోప్లాలలో చాలా
మంది భూముల్లేని వ్యవసాయ కూలీలు, పేద రైతులే
ఉన్నప్పటికీ వారికి కొంత ఉన్నతస్థాయిలో ఉన్న
కనందాన్ని సానుభూతి కూడా పూర్తిగా లభించేది.
మోప్లాల తిరుగుబాట్లకు మూలకారణం వ్యవసాయ
పరమైనదే - దక్షిణ మలబారు తాలూకాల్లో
1862 - 1880 మధ్యకాలంలో శిస్తుకు సంబంధించిన
కేసుల్లో 244 % పెరుగుదల, భూమి నుంచి
తొలగింపు వివాదాల్లో వెలువడిన తీర్పుల్లో 441 %
పెరుగుదల ఉండటం దీన్ని సమర్థిస్తుంది.

సమకాలీన మోప్లాల లాగే హిందూ రైతులు కూడా
తమ వ్యతిరేకతను వెల్లడించేవారు. అయితే వాళ్ళ
మోప్లాలకు వలెనే మతపరమైన ప్రేరణ లేక
పోరాట స్ఫూర్తి కొరవడడం చేత వారి
వ్యతిరేకత సాంఘిక బందిపోటుతనంగా మిగిలిపోయింది
గాని మోప్లాల వలె ఉద్యమ స్థాయిని మాత్రం
పొందలేదు. అందువల్ల మోప్లాల ఉద్యమం
వ్యవసాయాధారితమైనదని చెప్పవచ్చు.

19 వ శతాబ్దంలో మోప్లాలలో
భూస్వాముల ఆధిపత్యాన్ని ఎదిరించడం ఒక జబాద
వీరత్వ చర్యగా సాగుతూపోయింది. రైతుల్ని ఈ చైతన్యమే
మోప్లాల తిరుగుబాటుల్లో అతి పెద్దది ఆఖరుది అయిన
1921 మోప్లా తిరుగుబాటుకు పునాది వేసింది.

1921 మోప్లా ఉద్యమం అటు
భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఇటు ఆంగ్లేయుల
ఖిలాఫత్ వ్యతిరేక విధానాలకు సమాధానంగా పెల్లుబికింది.
ఇదే సమయంలో కాంగ్రెస్ కూడా ఖిలాఫత్ ఉద్యమంతో
సహాయనిరాకరణోద్యమం కలిపింది. అందువల్ల
1920 ఏప్రిల్ లో మలబారు జిల్లా కాంగ్రెస్ సభ
మంజేరి నందు జరిగింది. ఇందులో కౌలు మార్పు కోసం
తీర్మానాలు చేసి రైతుల పక్షం వహించింది కాంగ్రెస్.

తిరురంగడి లో ఆరంభమైన 1921 మోప్లా తిరుగుబాటు ఖిలాఫత్ ఉద్యమం లో ఒక భాగంగానే ఉన్నది. అయితే ఖిలాఫత్ ప్రభావం పట్టణ నగర ప్రాంతాలకే పరిమితమైందని చెప్పవచ్చు. కాని ఖిలాఫత్ ఉద్యమం మాత్రం సభలు, pamphlets ద్వారా గ్రామాలకు కూడా చేరింది. తమ మతానికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీవ్రం ప్రాముఖ్యతనిచ్చి కూడా మోప్లాలు సిద్ధమయ్యారు. వారిని ఇది ప్రోత్సహించింది ఖిలాఫత్ లోని మతపరమైన అంశమే అయినా ధర్మానుసరించి జరిగిన ఉద్యమం లో వారు తప్పనిసరిగా తీవ్ర ఆంగ్ల వ్యతిరేక భావనల్ని కనబరిచారు.

దక్షిణ మలబారు తీరంలో మోప్లా తెగలకు ఖిలాఫత్ ఉద్యమం ఒక సామాన్య వేదిక సంపాదించింది. ఇక్కడ మోప్లాలు గౌరవ మతాధికారి అయిన "అలి ముసలియార్" ను తమ స్థానిక ఖిలాఫత్ నాయకునిగా ప్రకటించుకున్నారు, ప్రభుత్వ భవనాల మీద ఎర్నాడు తాలూకా లో ఖిలాఫత్ పతాకాల్ని (జెండాలు) ఎగరేశారు.

~~ఈ~~ దశలో మోప్లాల ఆంగ్ల వ్యతిరేకత ప్రత్యక్షమైంది, అనుమానరహితమైంది. ఆంగ్ల వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక భావాలు పూర్తిగా కలిసిపోయి మోప్లా ఉద్యమ అసలు పునాది వ్యవసాయ కారణాలే అని బాగా చెప్పాడు. ఎస్. సుబ్రహ్మణ్య అయ్యర్

మాటల్లో చెప్పాలంటే

"మొత్తం సమస్య వ్యవసాయ సమస్యల ఆధ్బుతమైన ఉన్నది. మొప్లాలలో చాలామంది జనముల వద్ద కౌలుదార్లు. వారి సంబంధాలు ఏ మాత్రం తృప్తికరంగా లేవు. జనమికి రైతు విశ్వాసపాత్రుడు - సమస్యలు సృష్టించేవాడు. రైతుకి జనమి ఒక నియంత. వారి మధ్య సంబంధాలను సంతృప్తికరంగా పునరుద్ధరించాలి. లేకుంటే చివరి ఖిలాఫత్ ఉద్యమకారుల్ని అణిచివేసినా, చివరి సహాయనిరాకరణదారుల్ని దహనం చేసినా ఈ మొప్లా తిరుగుబాట్ల సమస్య మళ్ళీ మళ్ళీ తలెత్తుతూనే ఉంటుంది."

(అయితే ఆ సమయంలో) మొప్లాల ఉద్యమం ఆర్థికంగా ఉద్భవిస్తే, భూస్వామ్య వ్యవస్థ (రు) భూస్వాముల దోపిడీని రెండింటిని పారద్రోలేందుకు చేసిన గట్టి ప్రయత్నం.

అయితే మరికొందరు మాత్రం మొప్లాల ఉద్యమానికి మతమౌఢ్యం ఒక ప్రధాన కారణమని తెలిపారు. ఉదాహరణకు బంగలూరి ప్రకారం, T.V. వెంకటరావు అభ్యుదయ ల నివేదికలని

"హిందువుల పై మతమార్పిడులు బలవంతంగా ఈ మత మౌఢ్యపు మూక చే జరిగినట్లు అర్థమౌతుంది. ఈ ప్రకారం కు

— ఖిలాఫత్ మీద గాని సహాయనిరాకరణ మీద గాని విశ్వాసం లేదు. హిందువుల ఇళ్ళను సాధారణంగా లూటీలు చేయడం, కొందరు హిందువుల్ని బలవంతంగా ముస్లిం మతంలోకి మార్పిడి చేయడం లాంటి ఘటనలు మోప్లాల తిరుగుబాటు ఖిలాఫత్, సహాయనిరాకరణోద్యమాల ఫలితంగా జరిగింది కాదని నిరూపిస్తాయి."

అయితే ఈ నివేదికను స్పష్టంగా పరిశీలిస్తే (లే) ఈ వ్యాసాల్ని స్పష్టంగా పరిశీలిస్తే వారెక్కడా కూడా వ్యవసాయ కారణాల గురించి ప్రస్తావించడం కనిపించదు. కాబట్టి వ్యవసాయ కారణాలలో వారు విభేదించడం లేదని చెప్పవచ్చు.

మొత్తం మీద మోప్లా ఉద్యమంలో (1) ఆగ్రహావేశాలకు గురైన రైతులు, (2) ఖిలాఫత్ కోసమే అప్పు సహాయనిరాకరణ + అహింస పట్ల అవగాహన లేనివారు, (3) లూటీల కోసం అవకాశానికై ఎదురుచూసేవారు, (4) మతమౌఢ్యం ఉన్నవారు మొ॥ వారందరూ పాల్గొన్నా అసలు ఉద్యమం అంటూ తలెత్తడానికి గల

వారు-

కారణం నిస్సంకోచంగా రైతులు ఎదుర్కొన్న అతి తీవ్రమైన భూస్వామ్య ఆగ్రహావేశాలే. అందుకే మోప్లా ఉద్యమ మూలాలు వ్యవసాయపరమైనవని / భూమికి చెందినవని స్పష్టంగా చెప్పవచ్చు.

[1921 ఉద్యమ సమయంలో మోప్లాలు వారు కత్తులు, తుపాకులు, బల్లెములు, మొ॥ ఆయుధాలు చేపట్టి ఎలాంటి ప్రతిఘటనైనా ఎదుర్కోడానికి సిద్ధపడ్డారు. ఉద్యమకారులు రోడ్లు, టెలిగ్రాఫ్ తీగలు, రైల్వేలను ధ్వంసం చేశారు. తిరూరంగాడి అతి తీవ్రంగా ప్రభావం చెందిన ప్రాంతం.]

ఉద్యమానికి తక్షణ కారణంగా చెప్పబడిన అంశం ఇలా జరిగింది. ఇ.ఎఫ్. థామస్ 1921 ఆగస్టులో తిరూరంగాడి లోని ఓ మసీదు మీద అలీ ముసలియార్‌ను పట్టుకోవడం కోసం దాడి చేశాడు. వారికి వ్యతిరేకంగా మొదలైన ఉద్యమం వెంటనే వల్లువనాడు, పొన్నాని తాలూకాలకు వ్యాపించింది. ఉద్యమకారులు కొంతమంది పోలీసు అధికారుల్ని చంపటం, రోడ్లు - టెలిగ్రాఫ్ తీగలు, రైల్వే ట్రాకు ధ్వంసం చేయడం, ప్రభుత్వ కార్యాలయాల్ని - భవనాల్ని ధ్వంసం చేయడం చేశారు. ఆగస్టు, సెప్టెంబరులలో ఈ ప్రాంతాల్లో ప్రభుత్వం పట్టు కోల్పోయింది.

1921, అక్టోబరులో ప్రభుత్వం ఉద్యమ అణిచివేతకు పెద్ద బలగాన్ని పంపింది. అప్పుడు వేసవిలో మొట్టమొదటి సారిగా నిరసనలో ఉన్న మోప్లాలు హిందువులు - ప్రభుత్వం సమర్థకులయ్యారని ఒకరు వారి భయానకమైన హిందువుల్ని - స్త్రీలని పిల్లల్ని కూడా చంపారు.

1921 చివరినాటికి ప్రభుత్వం ఉద్యమాన్ని

అణచివేయబడింది. అధికారికంగా, 337 మంది
మోప్లాలు మరణించగా 1652 మంది గాయపడ్డారు.
అనధికారిక వార్తలు మాత్రం మృతుల సంఖ్య 10,000 లకు
పైగానే చెబుతున్నాయి. 3000 మంది మోప్లాలను
అండమాన్ జైలుకు తరలించబడ్డారు.

నవంబరు 20, 1921 న 66 మంది
మోప్లాల శవాలు ఒక రైలు పెట్టెలో ఊపిరాడకుండా
చనిపోయి కనిపించాయి. ఇది సిరాజుద్దౌలా "బ్లాక్ హోల్"
ఘటన ను మరిపిస్తుంది.

మోప్లాల తిరుగుబాటు ను విశ్లేషిస్తే
ఎంత క్రూరంగా అణచివేసారంటే ఆ తర్వాత కాలంలో
[illegible] అణచివేయడం ద్వారా వారు రైతు
ఉద్యమాల్ని గానీ జాతీయోద్యమంలో గానీ పాలు
పంచుకోడానికి భయపడ్డారు. ఇతర రైతు ఉద్యమాలకీ
మోప్లా రైతు ఉద్యమానికి గల స్పష్టమైన తేడా
ఇది ఆంగ్ల పాలన ని వ్యతిరేకించడమే, అయితే ఆ
లక్ష్యాలే ఆ ఉద్యమాన్ని భూస్వామ్యపరం చేసింది.

Gist

మోప్లా రైతుల ఉద్యమం - మలబారు

- మోప్లాలంటే <
  - 'తియ్య' అనే తక్కువ కులం నుంచి ముస్లింలుగా మారినవారు
  - 8,9 శతాబ్దాల్లో మలబారులో స్థిరపడ్డ అరబ్బుల సంతతి

- 18 వ శతాబ్దం చివరిలో బ్రిటిష్ మలబారుని ఆక్రమించుకోవడం
  భూమి పై మోప్లాల ఉమ్మడి యాజమాన్యపు హక్కుని 'జన్మీ' లనే
  భూస్వాములకు ప్రైవేటు ఆస్తిగా బదలాయించడం +
  జన్మీలకు భూమిలోంచి పెంపుదారులను రైతుని వెళ్ళగొట్టడానికి అధికారం
  ఇవ్వడం ... వెలి కొద్ది మోప్లాలు కడివిడి అవుతున్నది...

- 1887 ప్రభుత్వ చట్టం ... వెలి సమయంలో రైతుకి భరణం ఇవ్వాలని
  కాని జన్మీలు భరణాలు ఇచ్చేవారు కాదు... వెళ్ళగొట్టడాలు బాగా పెరిగాయి
- పేదరికం, వెలి, అణచివేతలు పెరగడం మోప్లాల్లో మత పిచ్చిని పెంచింది
  1831 లో 630 (దాడులు గా) నమోదులుంటే 1851 నాటికి
  వాటి సంఖ్య దాదాపు 1050 అవడం

- మోప్లాలలో మత విశ్వాసాలు బయలు దేరడం
- ఎర్నాడు - వల్లువనాడులలో ఉద్య తీవ్రంగా 1836-54 లలో 22 తి.బా
- మోప్లాలు చిన్న చిన్న గుంపులుగా
- మోప్లా ఉద్య స్వభావంపై వారికాల వల్ల <
  - ప్రావ : మెక్‌గ్రెగర
  - మతం : T. ప్రకాశం,
- 1921 జన్మీ + ఖిలాఫత్ లపై
- తిరురంగాడి లో మొదలు [
  - జాతీయవాద భావం నగరాల్లో
  - ఖిలాఫత్ గ్రామాల్లో కూడా

- ఆస్థాన కారణం వారికోసం ఆలీ ముసలియార్ ను పట్టుకోవడానికి ప్రభుత్వ దాడి
  దానికి స్పందించి ఉద్య ... హింస
- పుకారు తిరుగుబాటు హిందువులని చంపడం
- 1921 నవంబరు మోప్లా బ్లాక్ హోల్
- క్రూరంగా అణచివేయబడింది b'se మిగిలిన రైతు ఉద్య కి
  పోలిస్తే భిన్నంగా ఇది బాగా విస్తరించలేదు

* పాబ్నా రైతు ఉద్యమం *

ఆంగ్లేయుల వలసపాలన శిస్తు విధానాలకు వ్యతిరేకంగా భారతీయ రైతాంగం అనేకసార్లు ఉద్యమాలు చేయడం అసహజం కాదు. అష్టైశ్వర్యం వలసపాలన శిస్తు విధానాలు తమ అప్పుల ఊబిలో మాత్రమే ఎదిరించగలిగారు. అట్టి ఉద్యమాల్లో పాబ్నా రైతు ఉద్యమం ప్రముఖమైనది.

బెంగాలులో వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలు దాదాపు లేవని చెప్పాలి. ఇక్కడ మహాజనులు సాధారణంగా ధనిక రైతులైన జోతేదార్లు, (Jotedars) వారిచ్చే అప్పులు ఉచ్చులోకి అప్పులబారి పడటమే అసలు కారణం. అయితే అధికంగా ఇక్కడ జమిందార్లకు ఉద్యమాల్లో ఏ భాగం లేదు. ఈ జమిందార్లు తమ పై "సహజ భూస్వామ్యపు / భూస్వామి హోదా" ని చెలాయించడం శిస్తు విపరీతంగా పెంచేయడం రైతులనుంచి తీవ్ర వ్యతిరేకత ని ఎదుర్కొని పలు ఉద్యమాలకు కారణం అయినది. 1870 లో 1880 దశాబ్దాల్లో తూర్పు బెంగాలు ప్రాంతంలో ఈ ఉద్యమాలు తీవ్రంగా జరిగాయి.

ఉద్యమాలకు ముఖ్య కేంద్రం "పాబ్నా జిల్లా" పాబ్నా ఆనాటి మంచి స్థితిలో ఉన్న జిల్లా. రెండు కాలాల పంటలతో, మంచి జౌళి ప్రాంతంలో ఉండే పాబ్నా లో 50 % పైగా రైతులు Occupancy rights

కలిగి ఉండేవారు. ఈ హక్కులు వారికి బహిష్కరణ (eviction)
నుండి రక్షణ, శిస్తు పెంపు అమలులో కొన్ని
ప్రయోజనాలు కల్పిస్తుంది, చట్టం X, 1859 ద్వారా ఇవి
ఇవ్వబడ్డాయి. కానీ 1870ల.. దశాబ్దంలో
జమీందార్లు కొంతకాలం లో శిస్తు పెంచి రైతుల పై
ఒత్తిడి తెచ్చారు.

రైతులు ఎంతమాత్రం సహకరించే స్థితిలో
లేరు. ఫలితంగా 1873 మే లో యూసుఫ్‌షాహీ
పరగణా, పాబ్నా జిల్లా లో రైతులు "వ్యవసాయ సమితి"
ని ఏర్పాటు చేసి జమీందార్ల దౌర్జన్యం ప్రతిఘటించారు.
సమితి పెద్ద రైతుసభలు జరిపింది. పెద్ద సభల్లో
రైతులు గ్రామాల్లో ఊరేగింపు జమీందార్ల ని భయం
పెట్టడం, లేదా రైతుల్ని సమీకరించడం చేసేవారు.
అప్పుడప్పుడు శిస్తు చెల్లించడానికి నిరాకరించేవారు.
ముఖ్యంగా ఈ ఉద్యమాలు రైతుల్లో వారి చట్టబద్ధ
హక్కుల మీద బలమైన చైతన్యాన్ని కలిగించి,
రైతుల ను శాంతియుతంగా పోరాడటానికి
వ్యవస్థీకృతంగా సమితిగా ఏర్పడడం బాగా
అలవాటు. ఫలితంగా రైతులు జమీందార్ల
కు ప్రతికూలంగా కోర్టుల్లో కేసులు వేసి అందుకు
ఖర్చు కోసం నిధులు వసూలు చేశారు /
పోగు చేశారు.

ప్రముఖంగా ఉద్యమం పాబ్నా జిల్లా రైతులు లేవనెత్తి బెంగాల్‌లోని ఇతర జిల్లాలకు పాకింది. ప్రధానంగా ఇందులో వ్యవసాయ సమితుల ఏర్పాటు, శిస్తు నిరాకరణ, కోర్టుల్లో జమీందార్లనెదుర్కోవటం మొదలైన రూపాలుండేవి. ఉద్యమ ముఖ్య రూపం గా కోర్టుల్లో ఎదుర్కోవడాన్ని – (legal resistance) చట్టబద్ధ నిరసనగా చెప్పవచ్చు.

జమీందార్లు బలప్రయోగం చేసినప్పుడే రైతు ఉద్యమం హింసాత్మకమైందని చెప్పాలి. జమీందార్ల ఇళ్ళపై దాడి చేయడం, కచేరీల మీద దాడి, మరీ పెద్ద గా జరగలేదు / ఎప్పుడో గాని జరగలేదు.

రైతుల నిరసన 1885 వరకు

కొనసాగినా చాలా వరకు తగాదాలు కోర్టుల్లోనే పరిష్కరించబడ్డాయి. కొంత శిక్షణ పొందిన వాళ్ళు మరికొంత బుద్ధిమైన న్యాయశాస్త్రమైన దావాల్లో రైతులు ఉమ్మడిగా ఉండి తమను కాపాడుకొన్నారు. జమీందార్ల భయం వల్ల వివాదాలు త్వరలోనే పరిష్కరించబడ్డాయి. చాలా మంది రైతులు occupancy rights ని పొందటం, పెంచిన శిస్తు నుంచి రక్షణ పొందారు.

సాంప్రదాయిక సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం జమీందార్లకు రక్షణనిచ్చేది. అలాగే ప్రతిపాదనలు, ఇతర న్యాయబద్ధమైన నిరసనల విషయంలో మాత్రం ప్రభుత్వం తటస్థంగా ఉండేది. జమీందారీల దౌర్జన్యాల నుంచి రైతుల్ని రక్షిస్తానని చెప్పిన

ప్రభుత్వం ఆదుర్దాగా 1885 లో " బెంగాల్ టెనెన్సీ యాక్టు " ను చేసింది.

జమిందార్లను గాని, ప్రభుత్వాన్ని గాని (ఉద్రేకం పర్చిన) ఉద్యమ విషయంలో సమష్టిగా ఉండేట్లు చేసింది ఉద్యమం యొక్క లక్షణాలు చాలా పరిమితంగా ఉండడమే. ఉద్యమకారులు జమిందారీ వ్యవస్థ ని వ్యతిరేకించలేదు. వారు ఆంగ్లేయుల్ని వ్యతిరేకించక పోగా 'మేము సార్వభౌమురాలైన రాణి కి రైతులము రాణి కి మాత్రమే చెందిన రైతులం' అని చెప్పుకునేవారు. అందువల్లనే ప్రభుత్వాధికారులు ఇండియన్ పీనల్ కోడ్ ను అమలు చేయడానికి పరిమితమయ్యారు గాని సంతాలు, మొండా తిరుగుబాట్లు లో లాగా తీవ్ర అణిచివేత చర్యలు ఏవీ లేవు.

బెంగాలు లో చాలా అధిక సంఖ్యలో రైతులు ముస్లింలు, జమిందార్లు హిందువులు. అయితే ఏ దశలో కూడా ఉద్యమం మత ప్రభావానికి లోను కాలేదు. పైగా రైతుల్లో హిందూ - ముస్లిం ఐక్యత ఈ ఉద్యమ విశేషం.

బెంగాలులోని విద్యావంతులు చాలా మంది జమిందార్లు గా ఉండే వారు. [ఉదా: ద్విజేంద్రనాథ్ ఠాగూర్ మొ॥] జమిందార్ల ఆధీనంలో గల బ్రిటిష్ ఇండియా అసోసియేషన్ దానికి చెందిన

'హిందూ పేట్రియాట్' పత్రిక పాబ్నా ఉద్యమాన్ని
వాస్తవ వ్యతిరేకంగా మత పోరాటంగా చిత్రించ
ప్రయత్నించింది. ~~అయితే~~ బ్రాహ్మణులుగా ఉండి
పెద్ద జమిందార్లతో సంబంధం లేని వారు ఉద్యమాన్ని
సమర్థించారు. ఆర్.సి. దత్ "పీసంట్రీ ఆఫ్ బెంగాల్"
(1874) గ్రంథమందుకు ఆధారం. 1885 లో
"టెనెన్సీ యాక్టు" సందర్భంగా ఇండియన్ అసోసియేషన్
రైతుల occupancy rights కోసం పోరాడింది.
ఆ బిల్లు ప్రకారం occupancy rights స్వయంగా
సాగు చేయని రైతులకు కూడా సంక్రమించే వీలు
ఉండడం లో అది మధ్యవర్తులు పెరగడానికి దోహదం
చేస్తుందని హెచ్చరించారు. అందువల్ల occupancy
rights ని సాగు చేసేవారికే ఇవ్వాలని కోరారు.
~~అయితే~~ ప్రభుత్వం ఈ సవరణను చట్టంలో చేర్చక
పోవడం వలన ఆ తర్వాత కాలంలో మధ్యవర్తులు/
Jotedars పెరిగి పేద రైతులు వారి జమిందార్ల
వలెనే దోపిడీదారులుగా దాపురించారు.

అయితే పాబ్నా ఉద్యమంలో గానీ,
ఇండియన్ అసోసియేషన్ కృషిలో గానీ, ప్రభుత్వ శాసనంలో గానీ
occupancy rights ని కోరిన రైతులను, షేర్ క్రాపర్లని
(పంటపాలుదారులను), వ్యవసాయ కూలీలను పూర్తిగా
విస్మరించారు, అన్న సుమిత్ సర్కార్ అభిప్రాయం
గమనించ దగినది.

[illegible]

ఇది రాయనవసరం లేదు

* పంజాబు రైతుల నిరసన *

19 వ శతాబ్దపు చివరి పాతికేళ్ళలో గ్రామాలు అప్పులపాలవడం; భూములు, సాగుచేయని వారి చేతుల్లోకి మారిపోవడం అన్నవి గ్రామీణభారతం అంతటా ఉన్నవే. బెంగాలు, మహా

బెంగాలు, మహారాష్ట్రలలో అప్పులోని రైతుల తిరుగుబాట్లను ఎదుర్కొన్న ప్రభుత్వం పంజాబులో తిరుగుబాటు కూడా ఎదురవుతుందని ముందుగానే చర్య తీసుకోవాలనుకుంది. పంజాబులోని మత వైవిధ్యాలు, పంజాబు ప్రజల సాహస వీర గుణాలు ప్రభుత్వాన్ని ముందు జాగ్రత్త చర్యకు పురికొల్పాయి.

1895 లోనే భారత ప్రభుత్వం అన్ని ప్రావిన్సుల్లోని ప్రభుత్వాలకు భూములని మార్పిడి చేయడం పై కొన్ని నిబంధనలు విధించడం మంచిదని సలహా ఇచ్చింది / సలహా ఇస్తూ ఒక సర్క్యులర్ ని పంపింది. 1896-97, 1899-1900 లలో సంభవించిన కరువుల వల్ల ఈ విషయం మీద దృష్టి మరింత కేంద్రీకృతమయ్యింది. దాంతో "పంజాబ్ లాండ్ ఎలియనేషన్ యాక్ట్, 1900" బిల్లుని ప్రభుత్వం ప్రయోగాత్మకం గా ప్రవేశపెట్టింది.

ఈ చట్టం వల్ల పంజాబు లో లాభదాయక పరిస్థితులు ఏర్పడితేనే ఈ చట్టాన్ని ఇతర ప్రాంతాలకు విస్తరించాలి అనుకున్నారు. చట్టం పంజాబు ప్రజలని 3 రకాలుగా విభజించింది. దాని ప్రకారం

(1) వ్యవసాయ తరగతులు

(2) చట్టబద్ధ వ్యవసాయ తరగతి — వీరు వ్యవసాయ తరగతులకు చెందకున్నా వీరికి భూముల మీద ఎప్పటి నుంచో నిలిచిపోయిన/ఉన్న ఆసక్తులు ఉంటాయి.
(long settled interests in land)

(3) మిగిలిన జనాభా (వడ్డీవ్యాపారులతో సహా)

ఈ మూడు తరగతులుగా పంజాబు జనాభా విభజించబడింది. పై చట్టం ద్వారా భూమిని అమ్మడం - తాకట్టు పెట్టడం విషయంలో (మొదటి వర్గం వారి నుంచి మిగతా వర్గాల వారికి) కొన్ని నిబంధనలు విధించబడ్డాయి. అయితే రెండు, మూడు వర్గాల వారు మాత్రం తమకు ఇష్టం వచ్చిన విధంగా భూమిని అమ్ముకోవచ్చు, తాకట్టు పెట్టుకోవచ్చు.

పంజాబు రైతులకు ప్రభుత్వపు విపరీత భూమిశిస్తు నుంచి కూడా కొంత ఉపశమనం ఇచ్చింది. [illegible] నిబంధనల్లో మొత్తం పంజాబు రైతుల

విస్తరింప చేయటం ద్వారా దీన్ని సాధించాలి. దీని ప్రకారం ప్రభుత్వ భూమిశిస్తు భూమి యొక్క వార్షిక (rental value) లో 50% కి మించరాదు.

ఇతర రైతు ఉద్యమాలు

అస్సాంలో

అస్సాంలో అధిక భూ శిస్తు వల్లన రైతులు నానా బాధలు పడేవారు. 1861 లో ఫులాగురి ప్రాంత రైతులు పోపీ (poppy) సాగుపై నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేశారు. ప్రభుత్వం పోలీసుల్ని పంపగా ప్రజలు వారిని వెంటాడారు. దాంతో ప్రభుత్వం సైనిక చర్య తీసుకొని ఉద్యమ నాయకుల్ని అరెస్టు చేసి ఉరితీసి, ద్వీపాంతర వాసశిక్ష వేసి ఉద్యమాన్ని అణిచివేసింది.

అంతకన్నా తీవ్రమైన ఉద్యమం జయంతియా కొండల్లో జరిగింది. 1860 లో ఇంటి-పన్ను ను వ్యతిరేకిస్తూ జరిగిన తిరుగుబాటు అణిచివేయబడింది. తర్వాత ప్రభుత్వం తమ భూముల్ని స్వాధీనం చేసుకొని తమ చేత బెంగాలులో వలెనే వార్షిక భూమిశిస్తు ను చెల్లించమంటుందన్న పుకారు బయలుదేరడం తో తీవ్రమైన తిరుగుబాటు జరిగింది. విప్లవకారులు గెరిల్లా యుద్ధ విధానాలలో పోరాడారు. అయితే 1863 చివరికల్లా వారు బలవంతంగా లొంగదీయబడ్డారు.

భూమిశిస్తు ని అధికంగా పెంచడం వల్ల అస్సాం లోని ప్రాంతంలో 1893-94 లో మరోసారి విప్లవం చెలరేగింది. కామరూప, దర్రాంగ్ ప్రాంతాలలో ప్రజలు శిస్తు చెల్లించమని ఉద్యమం చేశారు. దాన్ని అణిచివేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది.

ఉద్యమాలు, ప్రభుత్వ కొనసాగింపు వర్గాలు అన్ని రంగాల
ఇతర ప్రాంతాల్లోనూ ఉద్రిక్త పరిస్థితిని నెలకొల్పాయి. దాంతో
ప్రభుత్వం భూమిశిస్తు ను తగ్గించటం ద్వారా సమస్యని
పరిష్కరించింది.

— ౦ —

పంజాబులో

అవసరం లేదు

ఇక్కడ బాబా రామసింగ్ నేతృత్వంలో
కూక ఉద్యమం తిరుగుబాటుశక్తి గల నాయకుని
నమ్మేది గా సాగింది. ప్రభుత్వం 1872 లో ఉద్యమకారుల్లో
49 మందిని చంపివేయటం ద్వారా ఉద్యమాన్ని
అణచి వేసారు.

మహారాష్ట్ర లో

అవసరం లేదు

ఇక్కడ బలవంత ఫడ్కే అనే
ప్రభుత్వ గుమాస్తా కొద్దిపాటి విద్య జ్ఞానం తో,
రెనడే సంపద తరలింపు సిద్ధాంతం పై చెప్పిన ఉపన్యాసాలు
విని ప్రేరితుడయ్యాడు. ఇతడు శివాజీ పాలన
హైందవ రాజ్యాన్ని స్థాపించాలని కలలు కనేవాడు. అందుకుగాను
ఇతడు తయారు చేసిన దళంలో కొందరు బ్రాహ్మణ
యువకులు పలువురు రామోషీలు, ధంగార్లు అనే తక్కువ కులాల
యువకులు ఉండేవారు. వీరు సంపన్నుల బందిపోటుతనం
చేసేవారు. వీరికి రైతులు ఆశ్రయం ఇచ్చేవారు. దొంగల రామోషి
ఫడ్కే ని పట్టుకుని మరణశిక్ష విధించారు

సంఘసంస్కరణల ఉద్యమం 1883 వరకు సాగింది.

ఆదే విధంగా ఎన్నో ఇతర ఉద్యమాలు

వేరే కథలు...

* తొలి జాతీయవాద యుగం లో గిరిజన ఉద్యమాలు *

1857 తర్వాత

" భారత దేశం లో గిరిజనులు చేసినంత తరచుగా అంత హింసాత్మకంగా రైతాంగం తో సహా మరే ఇతర వర్గమూ తిరుగుబాటు చేయలేదు"

— కె. సురేష్ సింగ్

'గిరిజన' అనే పదం (ఆంగ్లం లో tribe) సాధారణంగా ఆది దగ్గరగా వ్యవస్థీకృతమై 'కులం' అంటే అధికంగా సాంఘిక వ్యవస్థగా - ఇక్కడ చూపే వ్యక్తుల సమూహాన్ని సూచిస్తుంది. భౌగోళికంగా వీరు సాధారణంగా అడవి ప్రాంతాలకి చెందిన వారు. అయితే విస్తృత భారత జీవనాన్నుంచి వీరిని పూర్తిగా వేరు పడిన వారి గా చూడరాదు.

నిజంగానే ఏకాంతంగా వేట కూడలితో ఆహార సేకరణ చేస్తూ గడిపే వారిని మినహాయించి మిగిలిన గిరిజనులందరూ భారత జీవనం లో భాగస్వాములే. వీరిలో చాలామంది అప్పటికే రైతాంగం గా పోడు వ్యవసాయం మీద ఆధారపడేవారు, వ్యవసాయ కూలీలు, తోటల్లో పనివారు, గనులు - ఫ్యాక్టరీల్లో పనివారు ఉన్నారు.

ఆంగ్లేయుల వలస కాలం లో

అంతకు ముందు ఉన్న పద్ధతి మరింత విస్తృతమై

బయటివారు గిరిజనుల ప్రాంతాల్లోకి చొరబడటం

Reasons

① అధికమయ్యింది. వీరిలో వడ్డీ వ్యాపారులు, వ్యాపారులు, భూమిఆక్రమణదారులు, కాంట్రాక్టర్లు మొ॥ వారు ఉండేవారు. ఉత్తర భారతంలో సంథాలులు ఇట్లాంటి బయటివారిని "దికులు" అనే వారు.

ఆదివాసుల భూమి ప్రైవేటు ఆస్తి అని

R ② చట్టబద్ధ భావన వల్ల సామూహిక యాజమాన్యం అనే గిరిజనుల తెగల సంప్రదాయానికి అవరోధం కలిగింది.

ఉదాహరణకు ఛోటానాగపూరు లోని Khuntkatti ఖుంటకట్టి సంప్రదాయం పోయింది. ఇది గిరిజనులలో అంతర్గత ఘర్షణలకు దారి తీసింది.

బీహారు, అస్సాం కొండ ప్రాంతాల్లో ముఖ్యంగానూ ఇతర గిరిజన ప్రాంతాల్లోనూ క్రైస్తవ మిషనరీలు కార్యకలాపాలు చేపట్టాయి. విద్య అందించటం, గిరిజనుల కు సాంఘిక ఉన్నతి కల్పిస్తామని ఆశ కల్పించడం వంటివి చేశాయి మిషనరీలు.

1870 ల్లో 1880ల్లో ... ప్రత్యేక
ముఖ్యమైన మార్పు జరుగుతుంది. గిరిజన ప్రాంతాలైన
అడవి ప్రాంతాలపై రెవెన్యూ లాభాలు అనమని ప్రభుత్వం
Reasons (3) లేని పద్ధతిని తొలగించి చేసింది. గిరిజనుల &
జీవనాధారమైన పోడు వ్యవసాయాన్ని ప్రభుత్వం
నిషేధించింది అడవుల్లో 1867 నుంచి బహిష్కరించింది/
నిషేధించింది. అంతేకాక ఆగకుండా కలప నరకడం,
పశువుల్ని మేపడం మొ॥ అడవుల్లో నిర్బంధాల్ని
విధించాల్ని విధించి ప్రభుత్వం అడవుల సంపద మీద
గుత్తాధిపత్యాన్ని వహించింది.

దీనికి గిరిజనుల స్పందన విప్లవాలకి
Nature (1) తరచుగా అప్పుడప్పుడు స్థానిక స్థాయిలో తిరుగుబాట్లు చేయడం
గా ఉండేది. దానితో పాటు గిరిజనుల్లో మత,
సాంఘిక - సాంస్కృతిక సంస్కరణలకై ఉద్యమాలు జరిగేవి.
ఇటువంటి గిరిజన పునరుజ్జీవనోద్యమాలలో పొందన,
ప్రత్యేక మతాల్ని (a) అనుసరించి తీసుకునేవారు. పైగా
Nature ఈ ఉద్యమాల్లో ఉన్నట్టుండి అద్భుతం జరిగే ధోరణి
(2) (b) స్వర్ణయుగం లాంటి ఆకాంక్షలను కలిగి
కలిగి ఉండడం 1860 - 1920 మధ్య జరిగిన గిరిజన
ఉద్యమాలన్నింటిలో ముఖ్య లక్షణంగా కనిపిస్తుంది.
పైగా ఈ పునరుజ్జీవనోద్యమాలు సాధారణంగా

సంప్రదాయ గిరిజన తెగ నాయకత్వ నేతృత్వంలో జరిగిన
పోరాటాలు అణచివేయబడిన తర్వాత మొదలయ్యేవి. (c)
ii) విభిన్నాలైన సంథాలుల ఉద్యమం (1855)
తర్వాత ఖేర్వార్ లేదా సఫాహార్ ఉద్యమాలు
1870 లో జరిగాయి. ఈ ఉద్యమాలు విగ్రహారాధన (d)
ఏకేశ్వరోపాసన, అంతర్గత సాంఘిక సంస్కరణల
మొ॥ మొదట్లో చెప్పాయి. అయితే తర్వాత
కాలంలో వీటి శిస్తు నిర్ణయపు వ్యతిరేక ఉద్యమాలు (e)
గా (anti-revenue settlement) మారి
అణచివేయబడ్డాయి.

మిల్లెనేరియనిజం [Millenarianism]

గా పిలవబడే ఈ స్వర్ణయుగపు రాక పై నమ్మకం
Nature కొన్నిచోట్ల తిరుగుబాటు రూపం తీసుకుంది. గుజరాత్ (f)
లోని నాయకదా అటవీ తెగ / నాయకుల గిరిజనులు (1)
1868 లో ధర్మ రాజ్యాన్ని స్థాపించబోతున్నాం
పోలీసు స్టేషన్ల మీద దాడులు జరిపారు. ఇలాంటిదే
కచార్ / కచర్ Cachar ప్రాంతంలోని కచ నాగాలు (2)
1882 లో జరిపిన దాడులు. వీరు 'శంభుదాన్'
అనే మంత్రాలు చేయగలనని చెప్పుకునే, తన
మహిమ వల్ల తన అనుచరుల శరీరాల
నెదురొడ్డే శక్తి వస్తుందని చెప్పుకున్న వ్యక్తి

Natu

నాయకత్వం లో తెల్లవారి పై దాడులు జరిపారు. (71)

దక్షిణ భారతంలో కూడా ఇలాంటి గిరిజనుల ఉద్యమాలు జరిగాయి. వైజాగ్ ఏజన్సీ ప్రాంతంలో (3) 1900 A.D. ప్రాంతంలో కొత్త మల్లయ్య అనే కొండదొర తాను పాండవుల్లో ఒకణ్ణని తన మహిమ వల్ల తన శిష్యుల వెదురు కర్రలు తుపాకులుగాను శత్రువుల

Nature (3) ఆయుధాలు నీళ్ళుగాను చెప్పాడు. మనకు తెలిసినట్లు గాని పోలీసులు 11 మందిని చంపారు (ఇద్దర్ని ఉరితీసి మరణించిన వాళ్ళు దాదాపు 60 మంది ని) 60 మందిని పాటుగా జరిపి ఇద్దర్ని ఉరితీశారు.

[Thurston and Rangachari, Castes and Tribes of Southern India]

గోదావరి ఏజన్సీ ప్రాంతంలోని కొండల్లో తీవ్రమైన ఉద్యమం 1879-80 ప్రాంతాల్లో జరిగింది. ఇప్పుడు రంపచోడవరం లో కోయ, (4) కొండ దొరలు తమ గిరిజనుల నాయకులు (ముఠాదార్లు) వారి పై అధికారంగా చెలాయించే శిస్తు మునసబదారుల మీద తిరగబడ్డారు. ఈ మునసబదార్లు 1813 లో ఆక్రమించుకొని కుటుంబం వారు / కుటుంబాలకు చెందిన వారు.

~~ఈ విధంగా~~ ముఠాదార్లు మునసబదార్లు ల

వ్యతిరేకంగా 1840, 1845, 1858, 1861 1862
1840-60 మధ్య 5 సార్లు
లో తిరుగుబాట్లు చేశారు.

రంప తిరుగుబాట్లో తీవ్రమైన తిరుగుబాటు
1879 లో జరిగింది. మునసబదార్లు కలప, పుల్లల
మేత/ మేకపోతుల పై పన్ను విధించడం;
పోలీసుల దౌర్జన్యం; కల్లు తయారు చేయడంపై
Reasons (4) ఆంక్షలు; పోలీసులు - వడ్డీ (ఇక్కట్లు) వ్యాపారుల దోపిడి
పోడు వ్యవసాయం పై ఆంక్షలు ఇలా ఇవన్నీ
మునసబదార్ల దోపిడీకి లోనయ్యారు. తీవ్రస్థాయి
లో / పెద్ద స్థాయిలో ఉద్యమం దాదాపు 5000
చ. మైళ్ళ ప్రాంతాన్ని ప్రభావితం చేసింది.
మద్రాసు నుంచి ప్రభుత్వం కాల్బలాన్ని రప్పించి
గాని అణచివేయలేకపోయింది. 1880 లో ఈ
ఉద్యమం అణచివేయబడింది.

1886 లో ఇదే ప్రాంతంలో మరో
ఉద్యమం చెలరేగింది. తిరుగుబాటుదార్లు దీనిని
(5) 'రామదండు' గా చెప్పుకున్నారు. ఈ సందర్భంగా
వారి నాయకుడు రాజు అనంతయ్య Jeypore
మహారాజు లో విన్నవిస్తూ పత్రికా ద్వారా

జాతీయతను ప్రదర్శించడం వెనుక. (proto-nationalistic)

~~ఉలుగులాన్~~ గిరిజన ఉద్యమంగానే

~~అందరికీ~~ ~~గుర్తుచ్చేది~~ [Ulgulan (Great Tumult) of Birsa Munda] ~~...~~ ... రాంచీకి దక్షిణాన (6) 1899-1900 ప్రాంతంలో జరిగిన బిర్సా ముండా గిరిజనుల ఉద్యమం.

19 వ శతాబ్దం లో ముండాలు తరతరాలుగా తమ సంప్రదాయం గా ఉన్న ఖుంట్‌కట్టి భూమి విధానాన్ని (ఖుంట్స్ లేదా గిరిజన తెగలకు సంబంధించినవారు ఉమ్మడిగా భూమి పై హక్కు కలిగి ఉండడం) క్రమక్రమంగా జాగీరుదార్లు, ఠికదార్లు ఉత్తర మైదానాల నుంచి వ్యాపారులుగా వడ్డీవ్యాపారులుగా వచ్చి నాశనం చేయడాన్ని తట్టుకోలేకపోయారు. పైగా వారి ప్రాంతాలు కాంట్రాక్టర్లకు మంచి వేట ప్రాంతాలుగా మారాయి. కాంట్రాక్టర్లు నిర్బంధ కూలీ (indentured labour) ద్వారా పనులు చేయించుకున్నారు. ఈ పరిస్థితుల్లో కొంత సహాయం చేస్తామని వచ్చిన లూథరన్, ఆంగ్లికన్, మరియు కాథలిక్ మిషనరీలు కొంత ఉపశమనం కల్పించినాయేగాని మౌలికమైన భూసమస్య పరిష్కారం లో మాత్రం ఏమీ చేయలేకపోయాయి.

1890 ల్లో .. గిరిజన నాయకులు (సర్దారులు) బయట

భూస్వాముల్ని, వెట్టిచాకిరి (బేగార్ బెగారి)
విధించడాన్ని వ్యతిరేక పోరాటం చేయడంతోపాటు
ఆంగ్లేయ అధికారులకు, బెంగాలీ ఈస్ట్ ఇండియన్
క్రైస్తవ మిషనరీ వాళ్ళ మోసం చేశారు. ఈ విధంగా
సొంతం గాని, తమలో గాని ప్రభుత్వం లో
గిరిజనులు వారి పోరాటం వారి చేయడంలో ప్రముఖులయ్యారు.

ముండాల రక్షకుడు "బిర్సా" రూపంలో
వచ్చాడు (1874-1900). ఇతడు లూథర్ క్రైస్తవుడు
నేర్చుకున్నాడు. ఈ తరువాత వైష్ణవ మత ప్రభావానికి లోనయ్యాడు.
ఇతడు 1893-94 లో గ్రామాలలోని నిరుపయోగ భూముల్ని
అటవీశాఖ ఆక్రమించుకోవడానికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం
లో పాల్గొన్నాడు. 1895 లో బిర్సా తనకు దైవదర్శనం
కలిగిందని చెప్పాడు. నాటి నుంచి ఇతడు మంత్రశక్తులు గల
ప్రవక్త అయ్యాడు. వేలమంది ఇతని మాట వినడం
కోసం త్వరలో విప్లవం వస్తుందని విజయం మాది శక్తి అనే
ఉన్నాడు. ఈ విధంగా బిర్సా మత ఉద్యమంగా ఉన్న
దానిలో సర్దార్ల వ్యవసాయక, రాజకీయ అంశాల్ని చొప్పించారు.
1895 లో బ్రిటీషువారు బిర్సాను రెండు సంవత్సరాల పాటు
జైల్లో ఉంచారు.

ఆంగ్లేయ విముక్తి ఉద్యమం బిర్సాలో
ఉత్సాహం ఉద్రేక స్థితి ని చేరుకుంది. 1898-99
లో క్రైస్తవ రహస్య సభలు ఏర్పాటుకు జరిగాయి.

ఈ సభల్లో బిర్సా ఠికాదార్లని, జాగీరుదార్లని, రాజుల్ని, (75)
వాళ్ళ రూల్ని, క్రైస్తవులని బంధాల్ని దిగా వెలుపలకి నెట్టేవాడు.
కల్లకు ఫలం లేవాలు, లేరాలు నేర్పి గా మారిపోవాలని
ఆజ్ఞాపించేవాడు. ఉద్యమకారుల్ని కలకత్తాలపై
Nature ద్వేషాన్ని రగుల్చేశాడు గీతాలు బాగా ఉత్తేజపర్చేవి.

అనేక మంది క్రైస్తవ ముండాలని ఇతర
మతమైనా హిందీ దేవుళ్ళ నూతన మతంలోకి మార్చేశారు.
వారి దేవుడు 'బిర్సా భగవాన్'. 1899 లో
క్రిస్టమస్ రోజున ముండా ఉద్యమకారులు రాంచీ,
7 సింగ్భూం జిల్లాలో చర్చిలపై దాడి చేసి వాటిని
10 తగులబెట్టే యత్నం చేశారు. ఆరు పోలీసు స్టేషన్ల
అదుపులోకి వచ్చే ప్రాంతంలో ఈ ఉద్యమం జరిగింది.
1900 లో పోలీసులు ఉద్యమకారులను 'గరి'
అన్నారు. 1900 జనవరి 9 న సెయిల్ రాకబ 3 వారాల
కొండ వద్ద ఉద్యమకారులు ఓటమి పాలయ్యారు. తర్వాత
బిర్సా అరెస్టయ్యాడు, జైల్లోనే మరణించాడు.

దాదాపు 350 మంది ముండాలని విచారణ
చేసి ముగ్గుర్ని ఉరితీశారు. 44 మందికి ద్వీపాంతరవాస
శిక్ష వేశారు.

1902-10 లలో చేసిన సర్వే - సెటిల్మెంట్ (శిస్తు)
కార్యక్రమాలు ; అలాగే ఛోటానాగపూర్ టెనెన్సీ చట్టాలు
1908

ఖుంట్‌కట్టి హక్కులకు గుర్తింపు నివ్వడం, వెట్టిచాకిరి
(బేగా) వెట్ బెగారిని రద్దు చేయడం లాంటి
సమస్యలన్నింటి ఆలస్యంగానైనా బ్రిటి. పాలకులు
కల్పించారు. ఛోటానాగపూర్ గిరిజనులు భూమిపై
వారి హక్కులకు చట్టబద్ధ రక్షణ పొందారు.
దాంతో వారు చాలా మంది చివరి రోజుల కంటే
ఓ తరం ముందున్నట్లయింది. [అందుకే హింసాత్మక
(ఆ) హింసాత్మక ఉద్యమాలు ఎప్పుడూ విఫలం కావని
చెప్పవచ్చు.] హింసాత్మక ఉద్యమాలు ప్రతిసారి
విఫలమౌతాయని చెప్పలేం. హింసాత్మక ఉద్యమాలు
ప్రతిసారి విఫలం కావు.

బిర్సా ముండాని కొత్త చరిత్ర మత నిర్మాతగా,
ప్రత్యేక జార్ఖండ్ ఉద్యమకారునిగా, గొప్ప దేశభక్తునిగా
పలు విధాలుగా తలుస్తున్నారు. అయితే యావద్దేశ
జాతీయతా భావం ఉండే అవకాశం లేదు. తన గిరిజన
Nature (5) ప్రాంతాన్ని బాహ్యశక్తుల నుంచి విదేశీయుల నుంచి రక్షించాలన్నది
అతని తపన. అయినప్పటికీ చాలా ప్రాథమికమైనదే అయినా
మౌలికమైన సామ్రాజ్యవాద వ్యతిరేక భావాన్ని ఈ ఉద్యమానికి
లేదని చెప్పలేం.
(certain primitive but basic anti-imperialist
content)

Nature

1) తరచుగా, హింసాపూరితంగా
2) మిల్లెనేరియనిజం
3) గీతాలు
4) మహిమలున్నాయని చెప్పుకునే నాయకులు
5) యువర్ధక జాతీయతా భావం ఉండే అవకాశం లేదు.
6) పునరుజ్జీవనోద్యమాలు చివరికి క్రమంగా స్వాతంత్ర్య ఉద్యమాలుగా మారడం

Reasons

1) బయటివారు రావడం (దికులు)
2) ఖుంట్‌కట్టి కి భంగం కలగడం
3) అడవులపై ప్రభుత్వం గుత్తాధికారాన్ని స్థాపించడం
4) వారి సంప్రదాయాల్ని కాదనడం (ఉదా. నరబలి)
5) సాంప్రదాయిక పనుల్ని నిషేధించడం (ఉదా. కల్లు తయారీ)
6) బయటి వారి వలన చూసి గిరిజన నాయకులు తమ తెగల్లో తమ ప్రాబల్యం తగ్గిపోతుందని భయపడడం (ఉదా: ఈశాన్య రాష్ట్రాల తెగల ఉద్యమాలు)
7) గిరిజనుల చే వెట్టి బేగార్ చేయించుకోవడం.

ఉద్యమాలు

1) గుజరాత్	నాయక్డాలు	1868	
2) బస్తర్	కచనాగాలు	1882	శంభుదాన్
3) వైజాగ్	కొండ దొర	1900	కొర్ర మల్లయ్య
4) గోదావరి	కోయ,కొం.దొ.	1879-80	
5) గోదావరి	రంపదండు	1886	రాజన అనంతయ్య
6) రాంచీ & దక్షిణాన	ముండాలు	1899-1900	బిర్సాముండా

Q.) "రక్షక కవాటం" సిద్ధాంతాన్ని చర్చించండి. భారత జాతీయ కాంగ్రెసు స్థాపనను ఈ సిద్ధాంతం సంతృప్తికరంగా వివరిస్తుందా?

Ans: ఆధునిక భారత జాతీయత కు వ్యవస్థీకృత రూపం గా ఆవిర్భవించినది భారత జాతీయ కాంగ్రెస్. 1885 డిసెంబరు లో బొంబాయి లో 72 మంది రాజకీయ కార్యకర్తలతో భా. జా. కాం. తొలి సమావేశం జరిగింది. ఎ.ఒ.హ్యూమ్ అనే మాజీ ఆంగ్ల ఐ.సి.ఎస్. అధికారి ఈ కాంగ్రెసు స్థాపన లో కీలక పాత్ర పోషించాడు, 'భారత జాతీయ కాంగ్రెసు పిత' గా పేరొందాడు.

అయితే హ్యూమ్ భా. జా. కాం. ను స్థాపించడం వెనుక రాజకీయం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. "రక్షక కవాటం సిద్ధాంతం" అట్టివారు ప్రతిపాదించినదియే. ఈ సిద్ధాంతం ప్రకారం కాంగ్రెసు స్థాపన కు హ్యూమ్ అధికార వర్గాలచే అందునా నాటి రాజప్రతినిధి డఫ్రిన్ చేయూత అధికారిక దర్శకత్వం, మార్గదర్శకత్వం, లోపాయి, సలహా పొందాడు. ఈ అధికారిక ప్రోద్బలం తో రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక హింసాత్మక ప్రజా ఉద్యమం గా వెల్లువెత్తకుండా ఉండేందుకు గాను రక్షణాయుత (mild) మైన (safe)

శాంతియుతమైన (Peaceful) మరియు రాజ్యాంగబద్ధమైన (Constitutional) వెలుపలికి పంపే మార్గాన్ని వేరం ఒక "రక్షక కవాటాన్ని" ఏర్పరచాలని హ్యూమ్ తలచాడు. దాని ఫలితంగా హ్యూమ్ కాంగ్రెస్ స్థాపన చేసి విప్లవాత్మక శక్తుల్ని / శక్తిని మొగ్గగానే తుంచేశాడు, అని ఈ సిద్ధాంతాన్ని సమర్థించే వారంటారు. కాని ఈ సిద్ధాంతం ప్రకారం హ్యూమ్ అసంతృప్తితో రగులుతున్న శైలాలని, జాతీయ విప్లవశక్తుల్ని ఏకం చేస్తుండగా ఈ ఏకం కాకుండా నిరోధించాడు.

కొందరు మాత్రం హ్యూమ్ ఆలోచనలు రక్షక కవాటం సిద్ధాంతం కన్నా ఉన్నతమైనవి (లేదా) ఉజ్వలమైనవని భావించారు. అతనికి భారతదేశం మీద నిజమైన ప్రేమ, భారత పేద రైతాంగం పట్ల అభిమానం ఉన్నాయని చెబుతారు.

కాని ఇటీవలి కాలంలోని అధ్యయనాల వలన హ్యూమ్ చైతన్యవంతుడైన సామ్రాజ్యవాది అని తెలుస్తుంది. అతడు పాలకులకు పాలితులకి మధ్య పెరుగుతున్న అగాధాన్ని చూసి భయపడిపోయాడు. దానికి తోడు

1883 లో సురేంద్రనాథ్ బెనర్జీ, (బి డి బ్రాస్ చేయబడ్డ ప్రభుత్వోద్యోగి, ఆధునిక రాజకీయ భావాలు గలవాడు, ఇటలీ జాతీయోద్యమ వాదులైన మాజినీ, గారిబాల్డీల బోధనలు ప్రచారం చేస్తున్నవాడు) "ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్సు" ను ఏర్పరచటం ద్వారా ని వెలువరచ్చింది. దానిలో ద్వారా ఈ "ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్సు" ను మరుగు పర్చేందుకు, ఈ విధేయపూరిత, నిరపాయకరమైన (loyal and innocuous) రాజకీయ వ్యవస్థ ను ఏర్పరచాలని నిర్ణయించుకున్నాడు. 1885 లో జాతీయ కాంగ్రెసు ను స్థాపించి కేవలం మొదట్లోనయినా కొంతవరకైనా దాన్ని (బ్రిటిష రమణుల, రష్యా వ్యతిరేక భావాలు గలదాని గా నడుపగలిగాడు లేక నిలుపగలిగాడు. ఆర్. సి. ప్రవర్తన వంటి చరిత్రకారులు వెల్లడించారు. కానీ బిపిన్ చంద్ర వంటి చరిత్రకారులు మాత్రం రష్యన్ కేసాలు సిద్ధాంతాన్ని కేవలం గాలి భావించారు. 1885 మే నెలాఖరు నాటికే ఇంగ్లండ్ & రష్యా ల సంబంధాలు ఘనీభవించి లేదా బెడిసికొట్టి ఉద్రిక్త వాతావరణ ఆమడ దూరం లో ఉంచి వాదించి బిపిన్ చంద్ర అన్నారు. 1885 నాటికి దేశంలో పలు కర్తల వల్ల జాతీయోద్యమం వృద్ధి లో ఉంది.

రాజకీయంగా చెల్లాచెదురైన భారతీయులు అఖిల భారత
రాజకీయ వ్యవస్థ కోసం కృషి చేశారు. వారు భారతను
దోపిడీ చేస్తే ఆంగ్ల కర్తలకు వ్యతిరేకమైన సాంఘిక కర్తలను
ప్రతిష్ఠాపించాలన్నారు. భారత రాజకీయ, ఆర్థిక
ప్రగతి కోసం వారికి ఒక వ్యవస్థ అవసరమయ్యింది.
వారు ఆంగ్లేయుల తొత్తులు కాదు, దేశాభిమానులు.
అయితే ఉద్యమం లేదనలేం. ప్రభుత్వం ఒత్తిడి కావాలి
సమావేశాలకు గురైతే ఆంగ్లేయులు [illegible] తెలిసి
వారిని ప్రభుత్వ ద్వారా అంత తమ ఇంటి ప్రభుత్వ
అనుమానం దూరమవుతుందని భావించి స్వయంగా లా
సహకరించారు. బిపిన్ చంద్ర మాటల్లోనే చెప్పాలంటే,
వ్యాఖ్యాత కాంగ్రెస్ ను "రక్షక కవాటం" గా వాడదలిస్తే
కాంగ్రెస్ లోని నాయకులు అతన్ని "లైటెనింగ్ కండక్టర్"
గా వాడదలిచారు.

ఇదే అభిప్రాయం గోఖలే మాటల్లో
వ్యక్తమౌతుంది.

"భా. జా. కాం. ను
భారతీయుడు ఆరంభించి ఉండలేదు. ఒకవేళ
ఎవరైనా భారతీయుడు అలాంటి ఉద్యమాన్ని
ఆరంభించదల్చుకుంటే ఉద్యమం ఆరంభ
దశలోనే అధికారులు దాన్ని అసలు లేకి

౨౪౦ తెలియచేసేవారే కాదు. భా. జా. రాం. నిశ్చయవాదులు 83
ఒక విశ్లేషకుడు కేవలం మాజీ ప్రముఖ విజ్ఞానుల
రాజకీయాలో ఏ రాష్ట్ర రాజకీయ ఉద్యమం మీద
ఉన్న విమర్శకులం నాయకులుగా ప్రకారంగా ఏదో ఒక
విధంగా ఉద్యమాన్ని బలపరిచే ఉంటారు."

Q11) 1885 లో జరిగిన కాంగ్రెసు వికాసం 1870ల్లో ప్రారంభమయిన రాజకీయ చైతన్య పర్యవసానమేనని ఎంత వరకు చెప్పగలరు ?

Ans: ఆధునిక భారత కాలంలోని ఆ యూరపద్భారత స్థాయిలో ఏర్పడిన (లేదా) ఆవిర్భవించిన ప్రావస్థల రూపమే భారత జాతీయ కాంగ్రెస్.

X 1885 లో 72 మంది రాజకీయ కార్యకర్తలు దేశం నలుమూలల నుంచి బొంబాయి నందు చేరి కాంగ్రెసు తొలి సమావేశం డిసెంబరు 28 న జరిపారు. కాంగ్రెసు స్థాపన లో ఎ.ఓ. హ్యూమ్ అను ప్రముఖ రిటైర్డ్ ఆఫీసర్ ప్రముఖ పాత్ర వహించాడు.

అయితే 1885 లో కాంగ్రెసు ఆవిర్భావం అన్నది ఒక హఠాత్ పరిణామమో, యాదృచ్ఛిక ఆకస్మిక ఘటనో కాదు. 1860 ల్లోనూ 1870ల్లోనూ ఆరంభమై 1870 ల చివరి భాగంలో 1880ల తొలిదశల్లో వేగం పుంజుకుని ముందుకు సాగిన రాజకీయ చైతన్య అంతిమ పర్యవసానమే భారత జాతీయ కాంగ్రెసు స్థాపన. రాజకీయాల్లో ఆసక్తి గల ఆధునిక విద్యావంతులు, రాజకీయచైతన్యం గల భారతీయులు ఇది వరకు ఏర్పాటైన ప్రాంతీయసంస్థలను గాక

యువవర్గ కోరికలకు విదేశపాలన ఎందుకు ప్రతినిధులు

గా నిలవ దలిచింది. ఇక జాతీయవాదుల

ద్వారా మాత్రమే వారి ఆశలు ఫలిస్తాయి. ఆ విధంగా

వారు తెచ్చే ~~[illegible]~~ యువ విద్యావంతుల జాతీయ

సంస్థ నూతన జాతీయవాదం చైతన్యానికి, రాజకీయాలకు

వేదిక, వ్యవస్థాకర్త, ప్రధాన కేంద్రం గా భావిస్తే

జాతీయవాద ఉద్యమం గా నిలవాలని కోరుకున్నారు.

అట్టి వారి కోర్కెల వాస్తవ రూపం గా 1885 లో

జాతీయ కాంగ్రెసు ఆవిర్భవించింది.

<u>1875 - 1885 ల మధ్య కాలం</u>

<u>రాజకీయాలకు కొత్త ఊపు వచ్చింది. యువతరమైన</u>

<u>రాడికల్ జాతీయవాద భావాలు గల విద్యావంతులు వీరి</u>

<u>రాజకీయాల్లో ప్రవేశించటంవల్ల కొత్త తరం.</u>

అప్పటివరకు ఉన్న సంస్థలు, సమితులు లేదా

[illegible]ల్లోనూ, రాజకీయ వ్యవహారాల్లోను చాలా

పరిమితత్వాలు / పరిమితంగా పరిమితమై ఉండటం చేత

వీరు నూతన సంస్థలను ఏర్పరిచారు. ~~ఉదాహరణకు~~

బెంగాలు నందలి "బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్"

రాను రాను జమీందారుల కోరికల పట్ల ఆసక్తి వహించి అన

బ్రిటిష్-వ్యతిరేక భావనని నిలుపుకుంది.

రాజకీయ సంస్థలను స్థాపించి రాజకీయ విద్య ప్రచారం చేయడం, రాజకీయ కార్యక్రమాలు చేపట్టడం మొ॥ చేశారు. ఈ కార్యక్రమాలు కొత్త రాజకీయ భావాలు, ఆధునిక వాస్తవిక దృక్పథం, నూతన రాజకీయ-ఆర్థిక-సాంఘిక లక్ష్యాలు, కొత్త నిరోధక-పోరాట పద్ధతులు, రాజకీయ వ్యవస్థీకరణకు నూతన పద్ధతులు మొ॥ వాటి మీద ఆధారపడినవి. ఏ మాత్రం రాజకీయ చైతన్యం లేని ప్రజల్ని రాజకీయాల వైపు మళ్లించడానికి ప్రాంతీయ సంస్థలు ఈ నూతన (వ్యవస్థలు) రాజకీయ సంస్థలు చేసిన కృషి ఎనలేనిది. నిజానికి ఈ ప్రాంతీయ రాజకీయ సంస్థలు ఏర్పడకుండా ఉండి ~~ఉంటే~~ జాతీయ కాంగ్రెసు స్థాపన సాధ్యమవడం సందేహాస్పదంగానే సందేహాస్పదమే.

ఆ విధంగా ఏర్పడిన వాటిలో మొదటిది (1) 1870 లో ఆరంభమైన "పూనా సార్వజనిక సభ". జస్టిస్ రనడే, గణేశ్ వాసుదేవ జోషి (G.V. జోషి), S.H. చిప్లుంకర్ మొ॥ వారు దీన్ని ఏర్పాటు చేశారు. దీని ముఖ్య ఆశయం ప్రజాభిప్రాయాన్ని చైతన్యపరచడమే. అంతేకాక దాని సమయంలో దక్షిణభాగం భారతీయుల ఆర్థిక సమస్యల్ని అధ్యయనం చేసి ఆర్థిక విధానాల్ని ప్రభుత్వం ముందుంచి ఉద్యమం చేసింది. (బ్రిటిష్ పాలకుల్ని

సదుపాయాలు భారతీయులకు కల్పించాలని కామన్స్ సభలకు అర్జీలు పంపవలసి వచ్చింది. 1876 లో సభ తన పత్రికను స్థాపించి భూసంస్కరణలు, గ్రామ పంచాయతీల స్థాపన, విద్యావ్యాప్తి, పన్నుల తగ్గింపు, ప్రభుత్వోద్యోగులలో తగ్గింపు, స్వయంపాలనాభివృద్ధి మొ॥ వాటి కోసం కృషి చేసింది.

1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ, ఆనందమోహన్ బోసులు (2) "ఇండియన్ అసోసియేషన్" ను స్థాపించారు. వీరు సివిల్ సర్వీసుల్లో సంస్కరణలు, జమీందార్ల బారి నుండి కౌలుదార్లకు రక్షణ, తోటపనివారికి నిర్బంధ చాకిరీ నుంచి రక్షణ మొ॥ వాటి కోసం కృషి చేశారు.

యువకులైన ఎమ్. వీరరాఘవాచారియర్, జి. సుబ్రహ్మణ్య అయ్యర్, పి. ఆనందాచార్యులు మొ॥ (3) వారు 1884 లో "మద్రాసు మహాజనసభ" ని స్థాపించారు.

బొంబాయి లో ఆధునిక విద్యావంతులు కె.టి. తెలంగ్, ఫిరోజ్ షా మెహతా మొ॥ వారు (4) 1885 లో "బొంబాయి ప్రెసిడెన్సీ అసోసియేషన్" ను స్థాపించారు.

ఇదే కాలంలో దేశంలో నూతన రాజకీయ చైతన్యానికి నాంది పలుకుతూ పలు ప్రముఖ జాతీయతా దినపత్రికలు వెలువడ్డం ఆరంభమయ్యింది. ఇవి 1918 వరకూ తమ ప్రాబల్యాన్ని చాటుకునేవి. ఇందులో ద హిందూ, ట్రిబ్యూన్, బెంగాలీ, మరాఠా, కేసరి మొ॥ ముఖ్యమైనవి. 'అమృత బజారు' పత్రిక అప్పటికీ ఆధునిక యువకుల చే నిర్వహింపబడుతోంది.

1885 నాటికి ఒక యావద్భారత రాజకీయ వ్యవస్థని ఏర్పరచడం అవసరమనే ఆశయం ఏర్పడింది. పైగా ఈ ఆశయాన్ని దేశవ్యాప్తంగా జాతీయతా వాదులంతా గుర్తించడం కూడా జరిగింది. 1877 నుంచి ఈ దిశగా జరిగిన విస్తృతమైన ప్రయత్నాలు ఇటువంటి పరిస్థితులు పలుకరు బయటపెట్టారు. 1883 నుంచి ~~ఈ~~ దిశగా జరిగిన ప్రయత్నాలు ముమ్మరం కాజొచ్చినాయి. కలకత్తా కు చెందిన "ఇండియన్ మిర్రర్" ఇదే విషయం మీద విస్తృతంగా ప్రచారం చేయసాగింది. ఇండియన్ అసోసియేషన్ 1883 డిసెంబరు లో అఖిల భారత జాతీయ సమావేశాన్ని నిర్వహించింది. అప్పుడే 1885 లో మరో సమావేశానికి పిలుపు నిచ్చింది.

~~ఈ~~ మద్రాసులో దేశ ప్రజానీకం కూడా గత వేదిక గా నిర్వహించారు, పాల్గొన్న

పలు ఉద్యమాల ద్వారా మంచి అనుభవాన్ని ఆత్మవిశ్వాసాన్ని సంపాదించారు / పొందారు. 1875 నుంచి (1) పత్తి దిగుమతుల మీద సుంకాన్ని తొలగించాలని అలా చేస్తే భారత పత్తి పరిశ్రమ బలహీన పడుతుందని పలు ఉద్యమాలు చేశారు. 1877-88 ప్రాంతంలో 1877-88 లలో (2) ప్రభుత్వ సర్వీసుల భారతీయీకరణ కు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. లార్డ్ లిట్టన్ ఆఫ్ఘన్ యుద్ధ (3) వ్యయాన్ని భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించారు. రెండవ ఆఫ్ఘన్ యుద్ధ వ్యయాన్ని ఆంగ్ల ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. 'వెర్నాక్యులర్ ప్రెస్ యాక్ట్' "ప్రాంతీయ భాషా పత్రికల చట్టం" (4) ద్వారా పత్రికా స్వేచ్ఛని అరికట్టే ప్రభుత్వ చర్యని భారతీయ పత్రికలన్నీ తీవ్రంగా దుయ్యబట్టాయి. (5) 'ఆయుధ చట్టం' ద్వారా తమని నిరాయుధుల్ని చేయడాన్ని కూడా భారతీయులు వ్యతిరేకించారు. 1881-82 ప్రాంతంలో ("Plantation Labour and the Inland Emigration Act") "తోట (6) పనివారు మరియు అంతర్గత వలస చట్టం" ను తీవ్రంగా వ్యతిరేకించారు. తోటపనివారిని నిర్బంధ బానిసలుగా మార్చివేసిన ఆ చట్టం ప్రధాన

లోపము.

1883 లో ఇల్బర్ట్ బిల్లు (7) (- ఈ బిల్లు భారతీయ న్యాయమూర్తులకు తెల్లవారి విచారించే వాక్కు కల్పిస్తుంది.) కు ముఖ్యముగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. దీంతో ఈ బిల్లు ను ఆంగ్లేయులు వ్యతిరేకంగా అడ్డుకున్నారు. భారతీయులు ఈ ఘటన నుంచి రాజకీయ పాఠాన్ని నేర్చుకున్నారు. అఖిల భారత స్థాయిలో వారి కృషి సమన్వయం చేయబడలేదు, అందుకే భారతీయుల కృషి విఫలమైంది. మరోవైపు ఆంగ్లేయులు చక్కటి సమన్వయం తో సమిష్టిగా సమైక్యంగా కృషి చేశారు, ఫలితం దక్కించుకున్నారు.

